R.No. M. 3152.

20 పేజీలు అణా.

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిబక్కరు చదువు కోవాలె, ఆ నాడు—

# జమీన్ రైతు



లోకానికి అన్నంబెట్టేది నేను- తిండితేక నలనల మాడి చచ్చేది నేను- —రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లరిదిం చాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 7—5—37 | సంచిక 19

# ప్రపంచమున - పాలనాపరిణామము

గుత్తా వెంకటసుబ్రహ్మణ్యంగారు బి. ఏ, బి. యల్.

సృష్టి వికల్ప ధ్భాజనముగుటవలన లోకస్థితి నిరంతరపరివర్తనకు లోనైయున్నది. కాలమహిమ యుగధర్మము మొదలగు మాటలు సంగ్రహముగా నీపరివర్తనను సూచించుచున్నవి. మతవ్యవహారములందు వస్త్రాన్నపానవిధానమందు, సంఘనిర్మాణమునందు మార్పులు జరుగుచుండునట్లే రాజ్యపాలనమందుగూడ క్రమక్రమముగ పరిణామము కల్గుచుండినది. పాలనాపరిణామము తదితర పరిణామములకు పురోగామియైన గావచ్చును. లేదా ఫలప్రాయమైనను గావచ్చును. కాని సంఘస్థితియందుగాని ఆర్థికవ్యవహారములందుగాని యేమార్పైనను నిలుకడగాండుటకు పాలనావిధానమున తదనుకూలమైన పరిణామములేనిచో ఆస్పదము కలుగదు. స్థైర్యగుణము ఇతరగుణముల సంగమమునకు పూటయైనట్లే పాలనవిధానము ఇతర విధానము లన్నింటికిని పూటయగుచున్నది. అందువలన ప్రపంచమున అనేక కారణములవలన కలుగుచు వచ్చిన రాజ్యాంగపరిణామము అన్నిటికన్నను ముఖ్యముగా గమనింపవలసియున్నది.

మానవజాతి అటవీనివాసమును మాని వ్యవసాయ మవలంబించి జనపదములుగా నేర్పడి, బృందజీవన మారంభించినదాదిగా ఏదోయొక విధానమైన పాలనము ప్రతిచోటను అమలులోనికి వచ్చినది. అన్యాక్రమణవారణము అంతఃకలహనివారణమును మొదటపాలనకు అవసరమును కల్గించి, పాలకులకు విశిష్టత్వము నేర్పఱచెను. జీవనాధారము సేద్యమగుటవలనను ఆస్తి కేవలము భూమిరూపమున నుండుటవలన, ద్రవ్యము ప్రకృతరూపమున అజ్ఞాతమగుట వలనను అప్పటి ఆర్థికజీవనములో పాలకులకు ప్రసక్తి అల్పాల్పముగా నుండెను. అంతేగాక ఆ యాదికాలమున ఇప్పటివలె అత్యంత దారిద్ర్యమునకును అత్యంత భోగభాగ్యములకును అవకాశము లేదు. మతవిషయమైన ఆచార్యత్వమును పాలనపరమైన రాజత్వమును, న్యాయనిర్వాహకమును మొదట ఏకస్థమైయుండెను. అట్లు నాయకులుగా నేర్పడినవారి యధికారము క్రమక్రమముగా నిరతిశయమగుట వలన అట్టివారికి అతిమానుషత్వము దైవాంశసంభూతి ఆరోపితము కాజొచ్చెను.

ప్రాచీన రాజ్యవ్యవస్థ గ్రీకుజాతియందు నిరూపితమైనవిధము చరిత్ర విశదముచేయుచున్నది. గ్రీసుదేశ నతిక్రమించి, పాలకత్వనందినవారి రాజ్యవిధానమును రెండు మూడు శతాబ్దులందు దాని పరిణామమును లెస్సగా గమనించి పరిశోధించి అరిస్టాటిలు మహాశయుండు ఒకవిధమైన సిద్ధాంతముచేసియున్నాడు. రాజ్యాంగ పరిణామమునకు ఆతని మతమున మూడుదశలు. వానికి భిన్నరూపములైన మూడు ప్రతిదశలును కలవు. ఒక్కొక్క దశ క్షీణించి ప్రతిదశకు చోటిచ్చి, తుండవ దశలోనికి పరివర్తనమగునని అతని తలంపు. రాజపాలనము, సర్దార్లపాలనము, ప్రజాపాలనము అనునవి మూడుదశలు. వీనికొక్కొక్క దానికిని ప్రతిదశలు రాజనిరంకుశత్వము, సర్దార్ల నిరంకుశత్వము, ప్రజానిరంకుశత్వము. రాజు స్వార్థపరుడై జనక్షేమమును గమనింపక నిరంకుశుడైన పుడును సర్దార్లు తిరుగబడి తమ పరిపాలనమును స్థాపించి, క్రమముగ తాము స్వార్థపరులై నిరంకుశులైపదచ్యుతిగాంచి, ప్రజాధికారమునకు చోటిచ్చెదరు. ప్రజాపాలనము ధర్మమార్గమును తప్పి చాంచల్యమునకు జిక్కి అసమర్థుల నిర్వాహములోనికి వచ్చినపుడు మరల రాజత్వమో తిరస్కార్యవిధానమో సంప్రాప్తమగును.

అరిస్టాటిలు తత్వము కేవలము యవనుల పౌరరాజ్యముల నాధారము చేసుకొనినదైనను, అంతరిసారము ఇతరదేశీయ జాతీయ రాజ్యాంగములకు నైతము చాలవరకు వర్తించును. ప్రస్తుతము యిరోపాఖండములో జర్మని, ఇటలీ మున్నగుదేశము లందు ప్రజాప్రభుత్వము ఏకారణముచేతనైన నేమి, శక్తిహీనమై అరాజకమునకు దారితీయుండెడి. పటిష్ఠమైన నియంతృపాలన మేర్పడినవిధము చూడగా ప్రతిదశయు ఏవిధముగా భిన్నరూపము బొందుచు పరిణామముగాంచునో తేటపడగలదు.

అన్ని దేశములందును రాజ్యాంగము గ్రీసునందు వలె త్రిదశాపరిణామము నందియుండలేదు. ముఖ్యముగా ప్రాచ్యఖండమున ప్రజాబాహుళ్యము దేశవిస్తృతి,జాతిసాంకర్యము మున్నగు కారణము వలన ఏకచ్ఛత్రాధిపతులైన చక్రవర్తులు సామ్రాజ్యముల నేలజొచ్చిరి. గ్రీసు రాజ్యాంగమునకు జాత్యైకత పునాది. జాత్యైక్యత లేని తానిసలకు వారి రాజ్యాంగములో నిజమునకు తావులేకపోయెను. మన హిందూదేశమున అట్టి జాత్యైక్యత మొదటినుండియును లోపముగానుండెను. వివిధజాతుల కిది మాదిరియైయుండెను. హిందువులందిప్పటికిని నిలిచియున్న వర్ణవ్యవస్థ, యీ నానాజాతి సమస్యకు ప్రాచీనులొనర్చిన పరిష్కారమని టూగూరువంటివిజ్ఞానులు వచించియున్నారు. హిందూదేశప్రజలకు ఏకత్వము కుదురుటకు మతపరమైన ఆస్పదము కావలసివచ్చెను. అందువలన మతాధికారమును, పాలనాధికారమును విడివడెను. జాతి కంతకు ఏకసూత్రము మతమగుటవలన మతప్రవర్తకులగు బ్రాహ్మణులకు గౌరవాధిక్యతలు ఈ దేశమున కలిగెను. పాలనకర్తల వర్గము మొదటినుండియును ఈ మతాధిక్యతను గమనించి తాము ధర్మనిరూపకులుగాక కేవలము ధర్మనిర్వాహకులుగానే వ్యవహరించిరి.

మతకర్తృత్వమును, రాజ్యకర్తృత్వమును ఏకస్థమై రెంటిని పరిణమించినవిధము ఇస్లాముచరిత్ర విశదము చేయుచున్నది. నాటిమతప్రవర్తకుడగు మహమ్మదుగాని తదనుయాయులు ఖలీఫాలుగాని ద్వివిధాధికారము కలిగియుండిరి. అందువలన నిరంకుశపాలనకు మతీంత ఆలంబన మేర్పడెను. నిరంకుశపాలనము సంపూర్ణముగా ఇస్లాముమత మవలంబించిన దేశములందు కొంతకు కొంత సహ్యమైనను, ఇతరమతస్థులు బహుళముగాగల హిందూదేశమువంటి దేశములు మహమ్మదీయుల యేలుబడిలోనికి వచ్చినపుడు మతాశ్రయమైన పాలనానిరంకుశత్వము దుర్భరమగుటలో వాశ్చర్యములేదు.

జాతిబంధమును, మతబంధమును ఆశ్రయించుకొనక, స్థానబంధమువలననే ప్రకృతము యిరోపాలోని రాజ్యము లేర్పడియున్నవి. యూదులవంటివారికై అపుడపుడు ద్వేషానల మ్రుదబడినను సామాన్యముగా యిరోపా రాజ్యతత్వమునకు స్థానైక్యతయే ఆశ్రయమైయున్నది. ఇదిరోమక సామ్రాజ్యము యొక్క చరమ పరిణామము. మొదట రోమక సామ్రాజ్యమునకు పాలకులు కేవలము రోమునగర వాస్తవ్యులలోని కులీనులు మాత్రమే. సామ్రాజ్యములో పౌరసత్వపుహక్కు క్రమక్రమముగా రోమునగరము నతిక్రమించి ఇటలీదేశమంతటికిని చివరకు సామ్రాజ్యమునంతటికిని వ్యాపించెను. రోమక సామ్రాజ్యపతనము వలన వివిధభాగములందును స్థానైక్యత నాశ్రిరాజ్యస్థాపనకు ఆస్పదమయ్యెను. ఫ్రాంసు, ఇంగ్లాండు, స్పెయిను మున్నగు దేశములు వేర్వేఱు రాజ్యములుగా నిష్పన్నమయ్యెను.

ఇట్లు ఏర్పడిన దేశీయరాజ్యములలో పూర్వపరిణామావశేషములుగా కొన్ని కొన్ని విధానము లేర్పడెను. అప్పటికిని ప్రజలకు భూమి ప్రధానమైన సంపదగా నుండెను. వ్యవసాయమునకు తోడు ఇతరపరిశ్రమ లనేకము అభివృద్ధిలోనికి వచ్చినను అవి అన్నియు స్థానికములుగా మాత్రమే యుండినవి. యంత్రముగాక మనిషియే వస్తూత్పాదకుడుగా నుండెను. వ్యాపారము మాత్రము ప్రాచీన యుగమందుకన్న ఈమధ్యయుగములో హెచ్చుయయ్యెను. భాగ్యవంతులు పట్టణములందు ఏర్పడిరి. వారు లక్షలకొలది

(పదినారవ 7 వ పేజీలో చూడుము.)

# జమీన్ రైతులారా! హుంషార్!! హుంషార్!!!



రుద్రాక్షపిల్లి—

పాలుబోసి బువ్వబెట్టి - బాగుగ సాలిస్తా
చెడ్డ పిల్లుల రానీకుండా - చెలువుగ రక్షిస్తా.

బొక్కా, బొజ్జిలో, మారకుండా - బోనులు దెప్పిస్తా
ఆకలి గొన్నప్పుడు మిమ్మందర-ఆహుతి జేసేస్తా.




# కథాతరంగం

## భగ్న జీవితము.

—కె. సుబ్బరామిరెడ్డిగారు.

బహుశా ఆ వారు యింట్లో వాళ్లిద్దరే వుంటున్నారు. అయినా వాళ్లిద్దరు యెక్కువకాలమిట్లే యేకాంతంగా వుండడానికి వీల్లేదు. వారి తండ్రిగారైనా ఎవరో ఒకరు వొస్తుండడమువల్ల వారికి సమాధానం చెప్పాల్సొస్తోంది. యేకాంతానికి భంగం కలుగుతుంది. ఉదయం తొమ్మిది ఘంటలకు నేను ఫోంచేసి అయ్యింటుంది వారింటికెళ్లాను. ఆమె ముంగిటిలోకి యెదురుగా వచ్చింది. చిరునవ్వు ముఖంతో "ఫోంచేసేవా"? అంది.

"మీ బావ యెక్కడ"? అన్నాను.

"పనిమీద యెక్కడికో వెళ్లాడు"

"మీ అక్క."

"వంటింట్లో వుంది. అక్కతో యేంపని నాతో చెప్పకూడదా అదేదో", అన్నది. ఆలోచిస్తున్న చూపులతో "చెప్పకూడదు" అన్నాను.

ఆ మాటతోనే ఆమె ముఖం అదోవిధంగా అయింది. ఆ వెడల్పాటి కన్నుల్లో విచారపు చూపులావరించుకొన్నాయి.

ఆమె ముఖంలో విచారం కన్పిస్తే నేనోర్చుకోలేను. నా హృదయంలో యేదో ఆవేదన పుడుతోంది. దేహం కంపమెత్తుతోంది. ప్రకృతి చిన్నబోయింది. "యెందుకొచ్చింది యింతా అనుకుంటూ "చెప్తాను మీ అక్కను పిలువ"మన్నాను నాలో లేని ఉత్సాహము సద్దుకునే కంఠస్వరంతో.

ఇంతలో కన్నీటి జిడ్డుతో చెంగుతో కన్నీరు తుడుచుకుంటూ "ఎందుకు"అంటూ వచ్చిందామె అక్క అప్పుడే. ఆమెకు పదహారేళ్లుంటాయి. వివాహమైంది. పెళ్లైతేనేం? పెండ్లికాలేదు, పదహారేళ్లు. నిన్న నేడు స్త్రీల జీవితపు ధ్యేయం కలవాళ్లలోకి అడుగుపెడుతోంది అవివేకముగ్ధ. ఇక ఆమెకు యేకాంతంలో పరపురుషుడితో ఏ విధమైన అప్ప జెప్పే వరకు ప్రపంచం కన్నులన్నీ ఆ లేత ముగ్ధమైనే. సూర్యుడు చంద్రుడు, ఎండ, వాన మనసులో కూడా తలపరాని ఘోషా. నూతన కాంతులతో కలకలలాడే బాలికలమొగాలు ఆ మార్యరక్ష గాలికోరని బైటలాంటి ఆగదుల్లో పడి పాలిపోయి పండబారి అందవికారమై పోతాయి యెవరో ఒకయ్య కట్టబెండించేనాటికి. అయినే ఈమె వాటిని ఎదుర్కొని తిరస్కరింపవలచేది. అది సామాన్యమా?

యుగయుగాలనుండి తన పూర్వులరక్తంలో జీర్ణించిపోయి సాంప్రదాయంగా తనలో నాటుకున్న ఈ ఆచారపు ఉలవాట్ల నీమాదు ఈ చిన్న బాలిక యెదుర్కొనలదా? ఆలోచించలేక ఆనందపు తెరలేకపోయింది.

"మా చెల్లెలితో చెప్పేదేమో చెప్పాలంటి" అన్నాను.

"నేను వస్తున్నా" అన్నదామె నవ్వుతో

"యేకాంతానికి అవకాశం కల్పిస్తావా?"

అన్నాను చెల్లెలితో.

"అలాగే మిద్దెమీదికి పోయివుండుము."

మీదికెళ్లేసాను ఆమెను సరిగా చూడలేక తలవంచుకొని.

మిద్దె అంటే పెద్దదిగాదు. ఒక అంకణం. అదీ మెట్లమైన మాత్రమే. అక్కడ ఒకరుగుంది. దాని మీద రాత్రుళ్లు ఎవరో యింటివాళ్లు పండుకొంటున్నారు. ఒక పరుపుంది. అది చెదమాసిపోయింది. అగోచరమైన మాగుడువాసనకూడా వేస్తోంది. ఇంకొకప్పుడైతే కష్టంగా వుండునేమోగాని అక్కడకూచోడానికి అప్పుడు నాకుమాత్రం ఆనందంగానే వుంది. నిజంగా అయిదునిమిషాలయి వుండును. నేనుమాత్రం అరగంట అయ్యింటుందనుకున్నాను. మెల్లగా మెట్లెక్కి వస్తోందామె బెదురు చూపులతో. ఆమెను చూడగానే నాకు వణుకుపుడుతోంది గుండె వేగంగా కొట్టుకుంటోంది. నా ప్రక్కన కూర్చోమన్నట్టుగా కొంచెం జరిగాను. కూర్చుంటుందనుకున్నాను. నా కెదురుగా నిలబడింది. సిగ్గుతో పరమేశ్వరుడి యెదుట పార్వతిలాగ "కూర్చో అన్నాను" "మళ్లీవస్తాను కొంచెము వ్యవధికలుగనీయుకొని" అంటూ దిగిపోయింది.

నాకు కొంచెము భయం తగ్గింది కాని ఆలోచనలు రేగాయి. నేంచేస్తున్న పనేంటి అనిపించింది కటాలున. తప్పేమున్నది. యిందులో చేయరానిదేమున్నది. ఆమెతో మాట్లాడమురేప్పా? ఆమె అభిప్రాయాలు ఎరిగించుటకు ఆమెకు; వినుటకు నాకు అధికారము లేదా? అయితే సంఘమో గుడ్డిసంఘం నిరంకుశసంఘం. యేమనుకున్న నేమి. యెవర్ని దిడిచింపీసంఘం. ఇంతపెద్ద ప్రపంచంలో సంఘమంచిమర్యించనివా రెందరున్నారు. అసలున్నారా? అనుమానము. మనసాక్షి లేదా? సంఘముతో యేమిపని. మనసాక్షి చెప్పుచున్నది చెడుతిరగవద్దని. అంతే నాకు కావలసింది. యిలాగా ఎంతసేపాలోచించానోగాని ఆమె యెదురుగా నిలబడివుంది. ఆలోచనమండి తెప్పరిల్లి చూచేప్పటికే "కూర్చో" అన్నాను. యెంతకూ కూర్చోదు. "నామీదవిశ్వాసముందా" అన్నాను. "వుంది" అన్నది మెల్లగా. "అయితే కూర్చో" అన్నాను. కూర్చున్నది కొంచెం దూరంగా. నాకు కావలసింది అంతే. "ఎవరురాలేదా" అన్నాను. "రారు వచ్చేట్టయితే నేనింత ఆజాగ్రత్తగా యిప్పటికి వస్తానా" అన్నది.

"నీవుయిలా రావడం తప్పుగదూ?" అమాయికంగా నావైపు నిదానించిచూచింది. నేను ముఖం క్రిందికివాల్చాను. "నే నేం తెస్పేది." అన్నది.

"నీయిష్టం" అన్నాను.

"నే నంత తెలివితక్కువదాననుగాను"

"యేమో"

గ్రహించింది నామాటలను. "నావైపుచూడు" అన్నది ధైర్యంగా. తలపైకెత్తింది. అతినిర్మలంగా వున్నది ఆమె ముఖం. అతిపవిత్రంగావున్నయి ఆమె చూపులు.

"ఇది యిప్పటి ఆలోచనగాదు. అదియెప్పటి నుంచివుందో అంతా చెప్పడానికి యిప్పుడవకాశం లేదు. నాకునీమైనసంపూర్ణవిశ్వాసముంది—నీహృదయం నాకు బాగా తెలియును. లోతుగా ఆలోచించే నిన్నుగురించి ఒక అభిప్రాయానికివచ్చాను. సంపూర్ణహృదయంతో నిన్ను ప్రేమిస్తున్నాను. నీ ప్రేమచేపినను నీమైనావిశ్వాసము తగ్గదని హృదయంమీద చేయివెట్టి చెప్పగలను."

"అంతవిశ్వాస మెలాగేర్పడ్డది నామీద"

"చెప్పజాలను. చెప్పకూడదనిగాదు, నాకే అగోచరము"

నాలోనాకు తెలియకుండానే సంతోషవాహిని లుబికిపోతున్నాయి. అలలు రేగుతున్నాయి

"అయితే దగ్గరకురా" అన్నాను.

యెంతకూ రాదు.

"యింతేనా విశ్వాసం"?

"అమ్మో,' అన్నది జంకు తెలిపేస్వరంతో."

"తెలివితక్కువవాడనుగాను. ఆలోచనగలవాడను. విశ్వాసపాత్రుడనని నీవేగదా అంటివి. చెయ్యిఅందిస్తే నీమాటలు నిజమయితే". చెయ్యి యిచ్చింది.

"నీముఖంకూడా నాక్కావాలి"

వద్దు. అతిమంచిదికాదు. నీకిది అవసరము. ప్రేమపవిత్రమైంది. దానికి స్పర్శంతో అవసరముండి తీరాలనిలేదు. హృదయాలు ముఖ్యమైనవి. యిలావుంటే నీకు సంతోషంగాలేదూ? నిన్ను తలచుకొన్నప్పుడల్లా నేనొకనిండైన సుఖమనుభవిస్తాను. నేనుమాత్రం నీకలా యెందుకుగాదో అర్థంగాలేదు. తాకినంతమాత్రాన్నే యేమొస్తుంది. యెల్లకాలం శరీరము లంటిపెట్టుకొనేవుంటామా? పరస్పర ప్రేమగలవారెందరో తలపులచేతనే సదా ఆనందము అనుభవించుటలేదా? స్వర్గసుఖము సులభము. అందులోమిళితమించిన పవిత్రము అంతకన్న అధ్యాత్మము. అనిర్వచ్యంగా యెంతో అనుభవంకలదానిలాగ తెల్పరిచ్చింది.

నేను కంగారుపడలేదుగాని పదునాలుగేళ్ల బాలిక అంత నెమ్మదిగా మనసుని నిర్మలంగా నిలుపుకొని అమోల్యాభిప్రాయాల వెల్లడిస్తావుంటే యెవరయినా ఆశ్చర్యపడరుగదా. ఈమె అసక్తనీయమైంది. వున్నతభావాలుగలది. వినయవిధేయతలుగలది. నిరాడంబరమైనది. యుక్తికలది అని యెప్పుడూ అనుకునేవాణ్ణేగాని ఇంతనిగ్రహశక్తిగలది, ఒప్పించగలిగినది, శాంతింపజేయునది, కాంతిమయమయినదని యిప్పటివరకు నాకు తెలియదు. నిజమే. ఇన్ని సద్వస్తువులుండే ఆముఖంలో అనుగమైన కళ యెలా ప్రకాశిస్తుంది. వ్యక్తిత్వంగలవారెవరు ఆమెను ప్రోత్సహిస్తారు? మొదటి దర్శనంలోనే చూడదగిన పువ్వువనిపిస్తోంది. ఆకర్షిస్తోంది. అలాంటప్పుడు యెక్కువగా యెరిగున్న నేను, సున్నితభావాలను గ్రహించగలిగిన నేను, ఆమె నేలా తోసేస్తాను. నాహృదయంలో ఆమె కెప్పుడో చోటిచ్చాను. ఆమెనాన్ని ప్రేమ కౌగాగపరుచుకుంటుందో లేదో తెలియనప్పుడే ఇంక ఇప్పుడో బలమైన స్థానాన్నాక్రమించుకుంది. బదులు ఆమెహృదయంలో నాకు చోటిచ్చిందో లేదో నాకిప్పటికి తెలియదు. నాహృదయమామె యెంతవఱకు ఆక్రమించిందంటే నాలోనేను లేను. ఆమెనాలో వుండేదంతా నేనేమయ్యానో నాకు తెలియదు. నన్ను నాలోకి తెచ్చుకొందామని గట్టిగా ప్రయత్నించాను. దానిఫలితంగా కలగలుపు మనిషినయ్యాను. చాలామందికి తెలియదు నాలో ఈ వాదుండేమార్పు. నాహృదయంలో అమృతసంద్రాలు పొంగిపోతున్నాయో, అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నాయో, యెవరికెక్కావాలి.

భౌతికరూపాన్నిబట్టి మనిషిని నిర్ణయిస్తారేగాని అంతరంగిక రూపాన్ని తెలుసుకోలేరు ప్రజలు. అసలు ప్రయత్నించరు. నాకథ ఈవిధంగా పరిణమిస్తుందని తెలిసేవుంటే ఆమెకు నాలో మారిమొనమోనే అవకాశంకూడా కల్పించియుండను నాకుసాధ్యమయివుంటే. నాకేగాదు హృదయంగల్ల ఎవరికీకూడా ఆపరిస్థితుల్లో సాధ్యంకాదని గట్టిగాచెప్పగలను ఆనాడుశక్తి నిరాకరించడానికి. ఆమె యెదుట అలాగేకూచోనున్నది. నావరాల్లోవిద్యుచ్ఛక్తిలేవోపుదుగుతూన్నాయి. "అన్నిజంకులువీడి ఒక్కముద్దు" అన్నాను కఠినంచిపోయేస్వరంతో. ఆమె ముందుమాటాడడానికి నాకుశక్తి చాలలేదు. ఆమెఅతోరకంగాచూస్తోంది. దగ్గరకుచేర్చుకో ప్రయత్నించాను. అటంకము కలిగించింది. బలమున్నది గాని ఉపయోగపడలేదు. అందమైన ఆహాముగాటి ప్రేమగల చేతిదగ్గరకు లాక్కున్నాను. పిల్లపులకరించింది. నాకిడి అరచేతిలో ఆమె కుడిఅరచేయియేదే పట్టుకుంటున్నట్లు జ్ఞాపకము. నాయెడమ అరచేతిలో ఆరెండు అరచేతులను నొక్కి ముద్దుపెట్టుకున్నట్లు

కొనసాగవ 19 పేజీలో 4 వ కాలంలో చూడుడు.


నకలు మందుల చూచి మోసపోకుము
40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలము బాధసాధని.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారదోలును, పోట్ల పోగొట్టును, జలుబుల ఛేదించును, వాపుల చూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.



మొదటి పేజీ తరువాయి

కూలీలను ప్రోత్సహించను, ప్రోత్సహించను కాలిన ప్రకృతివు మిల్లు యజమానులవంటివారు అప్పటికి నివ్వన్నము కాలేదు.

దేశీయ రాజ్యము ఏర్పడిన తరువాత దాని పరిణామము ఇంగ్లాండులో జరిగినంత క్రమముగా ఇతర దేశములందు జరుగలేదు. ఇతర రాజ్యముల క్రమాభివృద్ధికి కల్గిన ఆవాంతరములు సామాన్యముగా ఇంగ్లాండును సోకలేదు. ఆంగ్ల రాజులకును జమీందార్లకును కల్గిన సంఘర్షణ ఫలితముగా బ్రిటిషుపార్లమెంటు ఏర్పడి భూస్వామ్యుద్దారులతో ఇప్పటికిని అవిచ్ఛిన్నముగా సాగుచున్నది. మాగ్నాకార్టాయని ప్రసిద్ధిగాంచిన ప్రమాణ పత్రమువలన రాజుల అధికారహీనతకును భూస్వాముల ప్రాబల్యమునకును అంకురార్పణ మేర్పడెను. పారిశ్రామిక యుగముతో భూస్వామ్య ఫ్యూడల్ జమీందారీపద్ధతి మూలకముగా పాలనాధికారము భూస్వాముల కరగతమైయుండెను. కాని వస్తూత్పత్తికి యంత్రసాహాయ్యము కలుగుటతో సంఘస్థితియు పాలనస్థితియు మారపోయెను. భూమి కన్నను ద్రవ్యము భాగ్యాంకమయ్యెను. యంత్రములవలన ద్రవ్యము పరివర్ధమానమయినట్టుల భూమి కాలాలకపోయెను. యంత్రనిర్వహణము నకు సాహుకార్ల సమ్మేళన మవసరమయ్యెను. యంత్రాగారములందు పనిచేయుటకై పట్టణములకు వచ్చి చేరిన లక్షలాది కూలిజనమునకు, యితరవిధమయిన ఆస్తి సంపూర్ణముగా లేనట్టివారికి జీవనవృత్తి అవిచ్ఛిన్నముగా సాగగలందులకు అవసరమయినపుడు సాహుకార్లను ప్రతిఘటించుటకును కూలీల సమ్మేళనమును అవసరమయ్యెను. ఇట్లు పట్టణవాసము సామాచర్యము పెరుగుటవలనను వస్తూత్పత్తి అపరిమితమై వ్యాపారము ప్రపంచవ్యాప్తమయి, లాభము మూలమగుటవలనను, పాలనముతో ప్రజాసంబంధము యెక్కువ కావలసి వచ్చెను. పరిశ్రమాభివృద్ధికి విద్యాభివృద్ధి తోడయ్యెను. బ్రిటిషు పార్లమెంటు, తద్వారా పాలనాధికారము భూస్వాములనుండి కొంతకు కొంత జారి వ్యాపారులు, సాహుకార్లు, బ్యాంకర్లు మున్నగు వారిచేతికి వచ్చెను. ఇదే కాపిటలిస్టు డెమాక్రసీ ప్రారంభము. పారిసువంటి దేశములలో భూస్వాముల బాధ్యమువలన ఈ పరిణామము రక్తపాతముచే సాధితమయ్యెను. ఇంగ్లాండులో సకాలమున శాంతముగా నీ పరివర్తన జరుగుటచే విప్లవమును రక్తపాతమును తప్పెను. ఓటు చేయు అధికారము క్రమముగా యుక్తవయస్కుడగు ప్రతి పురుషునకును లభించెను. ఒక శతాబ్దముక్రింద ఈహక్కు ఇంగ్లాండులో స్త్రీలకును సంక్రమించినది. నామకః ప్రజాసామాన్యమునకు ఓటుహక్కు (పాలనాధికారము) చేకూరినను దేశసంపద సమముగా విభక్తము గాకపోవుటచేతను, నిత్యము కూలిచే జీవింపవలసిన లక్షలాది జనము[illegible] కోట్లకొలది ద్రవ్యసంపత్తికలిగి వస్తూత్పత్తి[illegible] పిడికిటబట్టియున్న సాహుకార్లకును సమత[illegible] పోవుటవ్యతను, బహుముఖమైన ద్రవ్యా[illegible] వ్యాపనముచేతను నిజమయిన ప్రజాపాలనము ఇప్పటికిని ఏర్పడియుండలేదు. ఐరోపా సంగ్రామానంతరము చాలమైకి వచ్చిన కార్మికోద్యమము, సోషలిస్టు తత్వమును ఆర్థికసమత్వ[illegible] యథార్థ [illegible] రాజ్యము [illegible]చుచున్నవి. కావుననే ఇప్పటి పరిణామము అవాంతరములచే విఘాతపొందనిచో భవిష్యత్తు క్రమముగా సోషలిస్టు డెమాక్రసీ యగునని బహుముఖముల గుర్తింపబడుచున్నది.

బ్రిటిషు దేశమున అంతఃపరిణామము [illegible] ము జరిగినది. గడచిన మూడు శతాబ్దములలో వ్యాప్తిగాంచిన బ్రిటిషు సామ్రాజ్యబద్ధమైన సమీ[illegible]

# హనుమారెడ్డిమీద డిసిప్లినరీ చర్య.

హనుమారెడ్డిగారు నెల్లూరుజిల్లా ప్రధానకార్యదర్శిగా [illegible]చేయుచున్నారు. వీరిపనికంటే ప్రకటనాసక్తి హెచ్చు-

వీరి చేష్టలెల్లయూరు గాథోలు! సింహపురి ఎడిటోరియల్ నోటువ్రాసింది. "హనుమన్న తెరపోతే 6 పిట్లూ దక్కుండవు" అని. దానికి ప్రతీకారం సింహపురి ఎడిటరు పాటూరు సుబ్బరామయ్యగారిమీద డిసిప్లినరీ యాక్షను తీసుకోవాలసిందని కాంగ్రెసు కమిటీలో తీర్మానంవస్తే పాపం తన్నుగూర్చి సాగట్టి వ్రాసినందుకు గాథోలు! సుబ్బరామయ్యపక్క ఓటుచేశాడు తాను తన శిష్యుడు కొరుటూరుసాహెబు. హెచ్చుమంది అభిప్రాయప్రకారం 5 సం॥లు కాంగ్రెసు సభ్యుడుగా ఉండకూడదని తీర్మానించింది కమిటీ- ఈ తీర్మానాన్ని వెంటనే రాష్ట్రీయ సంఘానికి పంపి ఉండాలి ఈ సెక్రెటరీ. ఇంతవరకును పంపలేదు. పైగా మొన్నటివరములో ప్రెసిడెంటు ఓరుగంటి గారికి, ఇంద్రగంటివారికి, ఎలెక్షనులో పోటీ జరిగి ఓట్లుతీసుకుంటుంటే పాటూరుసుబ్బరామయ్యగారివిషయం వివాదానికొస్తే సుబ్బరామయ్య కాంగ్రెసుసభ్యుడే కావున ఓటుచేయవచ్చునని ప్రధానకార్యదర్శి హనుమారెడ్డిగారు పోలింగు ఆఫీసరుకు [illegible] వ్రాసిపంపాడట- ఎక్కడిదనికీ అధికారం?

జిల్లాసంఘతీర్మానాన్ని అములుజరుపకపోవడం చాలా చిత్రంగా ఉంది; ఆ నమ్మా నాస్పదంగా గూడా ఉంది. ఒకవిధిఘః ఖారంగూడా అనిపిస్తుంది.

వెంటనే జిల్లాసంఘంవారు రెడ్డిగారిమీద డిసిప్లినరీ చర్యలుపుచ్చుకోవడం అవసరమని కాంగ్రెసు పెద్దలనార్ల కోరుతున్నాను.

—ఒక కాంగ్రెసు సభ్యుడు.

---

అలహాబాదు ప్రాంతంలో భార్యాభర్తలిద్దరు రాత్రిప్రయాణం చేస్తుండే, భార్య భర్తమీద రాయివిసరగా భర్త మరణించాడని భార్యను అరెస్టు చేశారని వార్త.

---

హిందూస్థానమిపుడు అపరిణామ చక్రమునందు అంతర్భూతమైయున్నది. కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మున్నగు దేశములందు వాసమేర్పరచుకొనిన ఆంగ్లేయులు స్వాతంత్ర్యమాత్రము వాస్తయించి వేర్వేరు రాజ్యములై ఆంగ్లదేశముతో నామావశేషమయిన పాలనాసంబంధము కలిగియున్నారు. జాతిసంపర్కము లేనందున నే ఐర్లాండు సామ్రాజ్యమును వదలబోవు దశకు వచ్చియున్నది. హిందూస్థానము వైతము సామ్రాజ్య విమోచనమునే లక్ష్యముగా నవలంబించి పరిశ్రమించుచున్నది. ఒక్కొక్కదేశమున పాలితప్రజకు క్రమముగా పాలనాధికారము ప్రాప్తించినట్లే, క్షణక్షణము క్షీణించుచున్న సామ్రాజ్యము [illegible] దేశములకు పాలనాధికారము పూర్ణముగా లభ్యపడగలకాలము సమీపించుచున్నది. రాజ్యనిర్మూలనమువలన సర్వమానవ సమత్వమేర్పడునది. సామ్రాజ్య నిర్మూలనమువలన సర్వదేశ సమత్వమును సర్వజాతి సమత్వమును ఏర్పడగలదు. ఈసమత్వ ధ్యేయమునకు ప్రజాధికారనిర్మాణమే మూలబలము కాగలదని కాలజ్ఞుల విశ్వాసము.

# ఎలమర్రు ఎస్టేటు రైతు మహాసభ.

27—4—37 వ తారీఖున కనుమూరు గ్రామములో 12 ఘంటలకు ప్రారంభింపబడి వైమహాసభ జయప్రదముగా జరిగినది. వివిధగ్రామములనుండి 3,4 వేలమంది రైతులు సభ కరుదెంచిరి. రైతుశ్రేయోభిలాషులును, రైతునాయకులును అగు శ్రీ కల్లూరిచంద్రమౌళి మాగంటి బాపినీడు, గొట్టిపాటి బ్రహ్మయ్య, పిడికిటి రామకోటయ్య, వేముల కూర్మయ్య, బయ్యా సూర్యనారాయణమూర్తి, కాట్రగడ్డ నారాయణరావు, నుగ్గిరాల రాఘవచంద్రయ్య, కాశీనాథుని పూర్ణమల్లిఖార్జునుడు, గొత్తిపాటి వెంకటసుబ్బయ్య, చలసాని వాసుదేవరావు మొదలుగాగల వారలు చాలమంది విచ్చేసిరి. శ్రీరామానాయుడు గారు కారణాంతరములచే సభకురానందున శ్రీ చంద్రమౌళిగారిని సభాధ్యక్షత వహించి, జయప్రదముగా సభను కొనసాగించవలసినదిగా శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు కోరిరి. అనంతరము యలమంచిలి తిరుమలరావుగారు తమ ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసాన్ని చదివిరి. తదుపరి శ్రీయుత నారాయణరావు గారు సభను ప్రారంభించుచు "జమీందారు—రైతు" పరస్పరము వీరికున్న లావాదేవీలు, జమీందారుచే రైతు ఎట్లు బాధింపబడుచున్నది వివరించి రైతులంతా ఆకష్టాలను పోగొట్టుకొనుటకు సర్వవిధముల ప్రయత్నము చేయవలెననిరి. తదుపరి అధ్యక్షులు ఉపన్యసించుచు రైతుస్వాభివృద్ధికై ఎల్లపుడు సర్వశక్తులను వినియోగించవలయుననియు, విదేశములందలి స్వదేశమునందలి రైతులకు చాల వ్యత్యాసమున్నదనియు, మనముకూడ మనశక్తిని గుర్తెరింగినచో చాల అభివృద్ధిని పొందగలమనియు, అప్పుడే దేశదాస్యముకూడ పటాపంచలైపోవుననియు, చెప్పుచు ప్రస్తుతరాజ్యాంగపరిస్థితులను వివరించి చెప్పిరి. తదుపరి మిగిలినవారందరును ఎస్టేటులోగల కష్టములు, దానికి భిన్నముగా ప్రస్తుతము జమీందారులు ఏవిధముగా ప్రవర్తించుచున్నది, అందులకు రైతు కర్తవ్యమేమిటో విపులీకరించిరి. ప్రస్తుత రాజ్యాంగపరిస్థితులలో రైతు ఎట్లు ప్రవర్తించుకో[illegible] విన్నవించిరి. తదుపరి జమీందారులచే ప్రస్తుతము విధింపబడుచున్న శిస్తుపద్ధతి మారవలెననియు, చెరువులు మొదలగువానిని జమీందారు స్వాధీనపరచుకొనరాదనుట అన్యాయమనియు, గ్రామములకు సౌకర్యములను జమీందారు కలిగించవలెననియు, బకాయిపడ్డ శిస్తును వసూలుచేయరాదనియు, నిభానుపూడి గ్రామములో బీదరైతులకు ఎక్కువశిస్తును, ధనికరైతులకు తక్కువశిస్తును విధించుట చాల ఘోరమనియు, యాకమూరు గ్రామములో యు 1 కి రు 150-0-0 వ॥ కూడా కొన్ని భూములపై శిస్తు వసూలు చేయుట అక్రమపద్ధతనియు, జమిగోల్వేపల్లి గ్రామములో బకాయిపడ్డ శిస్తు వసూలుచేసికొని వడ్డీకై తిరిగి దావాలు వేయుట అన్యాయమనియు పట్టాదారు[illegible] ఎప్పటికప్పుడు చేయబడవలెననియు మొదలుగాగల తీర్మానములు తీర్మానించబడెను. తీర్మానములపై వడ్డె శోభనాద్రి, కాట్రగడ్డ రాజగోపాలరావు, గుళ్లపల్లి రామబ్రహ్మం, [illegible] వరపు రాగయ్య, బసును విశ్వేశ్వరరావు మొదలగువారలు మాట్లాడిరి. తదుపరి సభాధ్యక్షుల అంత్యోపన్యాసమొసంగి సభను సమాప్తి చేసిరి. ఎస్టేటు రైతుసంఘము అనుపేరుతో నలుబదిమందిగల స్థాయిసంఘమొకటి తాత్కాలికముగా ఏర్పరుపబడెను.

---

దక్షిణాఫ్రికాలో రేయింతర మొక్కయిమొకని ప్రదేశమున ఒకటే చెట్టు యున్నది. చెట్టుకు రంధ్రము చేసినయెడల దానినుండి పాలు వచ్చుచుండును. ఇది అన్ని విషయములలోను ఆవుపాలతో సమానముగా నున్నవి.

---

స్టౌ బీడీ




ఒకసారి కాల్చి పొగాకుయొక్కదలి సువాసన గమనింపుడు.




(చిత్రగుప్తుడు)

జస్టిసు, ఓపిలున్నూ, ప్రోగాస్సివ్‌లో యీ జమీన్ రైతు ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోవడంలో కొంత అర్థముందిగాని యీ పదిమంత్రిపుంగవుల అర్థాయుష్షు ప్రణాళికలోగూడ వీళ్లుగూర్చి ఒక ముక్క లేకపోవటం యీనిర్భాగ్యరైతుల నిష్ఫలత్వాన్ని సూచించటం లేదూ?

*   *   *

తానొకటితలిస్తే దైవం తానొకటి తలంచిందన్నట్లు ఏలూరు జిల్లాబోర్డులో జస్టిసువారు బడ్జెటును తోసిరాజంటే, కాంగ్రెసు ప్రెసిడెంటు యికీ ఒకందుకు మేలేనని బోర్డును రద్దుచేయమని హైకివార్నింగటు. ఈమాత్రంతో జస్టిసుగుణం రుజువైనట్లుమాట. పదిమంది సాని సెలెక్ట్ మెంబర్లతోగూడ పార్టీ పరువుపరిరక్షించి కొత్తరెన్నికల్లో అంతా తిరిగా సాంబమూర్తిగారి కాంగ్రెసు నడుకే విరుమతి అవుతుంది. బలా! బలారే!! బళీవత్తు!!!

*   *   *

జపానుమంత్రులు పార్లమెంటును రద్దుచేసి తిరుగా ఎన్నికలుపెడితే 466 స్థానాలకుగా మంత్రులపార్టీవారు 40 మందే వచ్చారట. అమంత్రులకు 40 మందైనా ఉన్నారు తమవారనుకొనేవారు, మన మద్రాసుమంత్రులకో? వెనకప్రక్క "మా" అనుకొనేవారు ఒక్కరుగూడా లేరే మీ దర్శ్యాప్తిన్నేమంటారు?

*   *   *

కొత్తమంత్రుల అర్ధాయుష్షు ప్రణాళికలో లేని భూమిశిస్తువిధానాన్ని మార్పువివరము నాలోచించుట కొక కమిటీ నియమించారు. ఆకమిటీలో అధికారసభ్యులు ముగ్గురు, అనధికారసభ్యులు ముగ్గురు ఉంటారు. అనధికార్లలో వెనకటి లామెంబరు కృష్ణమాచార్లొకరు వెనకటి ప్రెసిడెంటు రామచంద్రారెడ్డిగారొకరు, వెనుక జిల్లా జడ్జి సుబ్బయ్య మొదలియారుగారొకరు. కృష్ణమాచార్యులగారు వారొక్కని తిరస్కరించారు. సుబ్బయ్య మొదలియార్ గారి అనుమతి ఇంకా ఆకాశంలో నేఉంది—ఇక రామచంద్రారెడ్డిగారా? ఇదే మహాభాగ్యమన్నారు. అందుగ్గా పొద్దస్తం కృషి చేసేవారికి అగంతుకాల్ని కాలగన్నకుంటారా కాంగ్రెసువాదస్థుల మాటకి?—రెడ్డిగారొడింది ప్రజల్లోనేగాని, ప్రభుత్వంలో కాదుగా?

*   *   *

ఆంధ్రవాణిజ్య సంఘాధ్యక్షులు గుజరాతీ సేటు నారాయణదాసు గిర్ధరదాసుగారట—ఇదేలా ఉండటంటే? వెనక ఆంధ్రభాషాభిమాన సమాజం వారు సాధారణవోటీసుగూడ ఇంగ్లీషులో వేసేవారు—అలాఉంది యీతిప్పలు. వీరికి తెలుగువారెవ్వరు దొరక్కపోతే మామాంధ్ర వాణిజ్య విశాలహృదు వారాటి పంతులొట్టిగార్ని పెట్టుకోపోయివారా?

*   *   *

మద్రాసు శాసనసభ్యులు 197 మంది అసెంబ్లీకి రాజీనామా చేసి మద్రాసు మంత్రులగూర్చి నిరసిస్తూ చేవ్రాల్లుకేవి రాజాజి పార్టీనాయకుడు రాజగోపా

లాచారిద్వారా గవర్నరుకంపారటు. దానిలో "ఈ పెద్దలు మంత్రులుగనుండుటకు మాకిరపునగాని, మాప్రజల తిరపునగాని, సలహాచేయుట, కార్యములు నిర్వహించుట, మాట్లాడుటకు హక్కు అర్హత విశ్వాసం లేదన్నారు. మెడబట్టి నెట్టితే వడిబట్టి కాగలించుకొన్నట్టున్న మామంత్రులేది లెక్క? దేక్క?

## తునికిపాడు రైతుల యిబ్బందులు

ఈగ్రామం తిరువూరు కాపురస్తుడు వెల్లంకి శ్రీనివాస జగన్నాధరావుగారి ఏలుబడిలోవున్నది. ఈగ్రామమునకు పడమరభాగమున యిండ్లకానుకొని "వైరా"నది ప్రవహించుచున్నది. అనది 1927 లో పొంగి గ్రామమంతయు మునిగి పడమరదరి గ్రామమంతయు నేలమట్టముకాగా వారందరు తూర్పుభాగమునవున్న వారి జరాయితీ పట్టాభూములలో యిండ్లుకొని నివసించుచున్నారు. జరాయితీ భూములలో యిండ్లు కట్టుటకు వీలులేదని గ్రామస్వంతదారుడు దావా తెచ్చాడు. నజరానా తీసుకొని దావా మానవలయునని రైతులుచేసిన విన్నపములు నిష్ఫలమాయెను రైతుకు హానిచేయ తనకు ఉద్దేశంలేదనియు, హక్కు కొరకు మాత్రమే దావాచేశానని సాహెబుటను రైతులకుచెప్పి డిక్రీపొందెను. తదనంతరం సెంటుకు రు 2-8-0 వంతున యిండ్లుకట్టిన ఆవరణమునకు వసూలు చేసెను. అంతటితో రైతులను వదలక యిండ్లుకట్టగా మిగిలియున్న చోటునకుకూడా నైబిధంగా వసూలుచేయుటకు ప్రయత్నించుచున్నారు. కోర్టుద్వారా స్వాధీనపరచుకొనదలచుచున్నారు. పదిఏండ్లనుండి కాపురమున్న యిండ్లను యిప్పుడు కప్పాడవేయుటకు పూనుకొనుటవలన రైతులకు తీరనికష్టము కలుగగలదు.

ఒ. వి.

# కోటపోలూరు కేసులు.

## బందెలదొడ్డి కేసు.

సూలూరుపేట సబ్ మేజిస్ట్రేటు కోర్టులో 4 మాసాల క్రిందటనే దాఖలుపడి సీ సు కు నడుస్తున్న పంత్రంగం నాగయ్య యీకేసు దాఖలు చేశారు.

రాజాగారి వాచ్మెన్ల 8 గ్గురు అతనికి సాక్షులు.

ఫిర్యాది నాగూర్మలములో తన పశువులు కోటపోలూరు చెర్వుకట్టపైన మేస్తుంటే ముద్దాయిలు అక్రమంగా దొడ్డికి కొట్టినారని, తాను రాజగారి నౌకరిలో చేరేటప్పుడు (అనగా ఎన్నికలకు ముందు) గాజాగారి నౌకరిలో ఫిర్యాదిని చేరవద్దన్నను వినక తాను చేరినందువల్ల విరోధంచేత యీ విధంగా చేశారనీ, ఫిర్యాది కేసు సారాంశం. క్రాసు పరీక్షలో అక్రమంగా పశువులను దొడ్డికి తోలేటప్పుడు కట్టమీద ఎవరు లేరనిన్నీ తాను విడిపించుకొని వచ్చినపుడుకూడా ఎవరికి తెలియదనిన్నీ ఆదినమంతా శిస్తు వసూలుచేస్తుండి సాయంత్రం తనపిల్లలిద్దరు మామూలుగా తన పశువులను మేపుకొనివచ్చే వాడుక అయినాకూడ శిస్తువసూలు వదిలిపెట్టి పశువులు వెదకపోయినాననిన్నీ, రాజాగారి చెర్వుకట్టమీద మేస్తుండినవనిన్నీ, గ్రామమునసబును పశువులను వదలిపెట్టమని అడిగితే అతను కావలెనని అర్ధరాత్రివరకు వదలిపెట్టకున్నను ఈసంగతి తన పై అధికారిఅయిన గుడ్డటి మునుస్వామిరెడ్డికి మరసటి ఉదయం 8 గం॥ వరకు చెప్పలేదనిన్నీ, 9 తేదీన జరిగిన నేరాన్ని 12 తేదివరకు దాఖలుచేయకుండా పోవడానికి కారణం వకీలుగారి ఆలస్యమనిన్నీ, పోలీసువారు తనఫిర్యాదును పట్టలేదనిన్నీ, తనకు వేరే జీవనాధారము లేదనిన్నీ, అయినా ప్లీడరువగైరా ఖర్చులు తానే పెట్టుకుంటాననిన్నీ ఈనేరం సంగతి సంస్థానంవారికికూడా తెలుపలేదనన్నీ ఒప్పుకున్నాడు.

మూడవసాక్షి 4 మాసముల క్రిందట క్రొత్తగా రాజాగారి నౌకరిలో చేరినాననిన్నీ, చెర్వుకట్టమీద గడ్డి అసలే పట్టదనిన్నీ, ఎక్కడ మేసింది తాను చూడలేదనిన్నీ, తన పై అధికారి పేరు తనకు తెలియదనిన్నీ, ఫారెస్టు వాచరైనాకూడా యీ సంవత్సర మెవ్వరు పశువులమేతకు ఫారెస్టును తీసుకున్నది చెప్పలేననిన్నీ ఒప్పుకున్నాడు.

4 వ సాక్షి కుమ్మరాజులుగాడు తన కొడుకు 3 మాసముల క్రిందటనే రాజాగారి నౌకరిలో క్రొత్తగా చేరాడని ఒప్పుకున్నాడు.

కవసాక్షి ఫిర్యాదిన్నీ, సాక్షులుచెంగడు అసాదిగాడు, పోచూరు వీరాస్వామిగాడు, తనదగ్గిర బంధువులనిన్నీ ఒప్పుకున్నాడు. అంతేకాకుండా కట్టమీద అప్పుడు గడ్డిలేదనిన్నీ, ఇవితప్ప యితర ఏ పశువులు కట్టమీద తనకు అగుపడలేదనిన్నీ, మిగత సాక్షులు నేరము జరిగేటప్పటికి ఎక్కడనుండి వచ్చింది తనకు తెలియదనిన్నీ, పశువులను మళ్లగొట్టింది, కట్టమీద కాదనిన్నీ, తాను ముందురోజు మూడవసాక్షికి రు 1 వడ్లగింజలు కొనుక్కొనుటకు అప్పిచ్చి, నేరంరోజు వసూలుకోసరం 8వ సాక్షిని వెతుక్కుంటూ నేరస్థలం దగ్గరకు సా॥ 5 గం॥ పోగా అక్కడ 7 గం॥ దాకా వుండి అతనియింటికిపోయి, వాడు రు 1 హాలో కొన్న వడ్లను తాను వసూలుచేసుకొని వచ్చాననిన్నీ, తాను కూలివల్ల జీవనం చేస్తాడనిన్నీ, పశువులు ఎక్కడ మేసింది తనకు తెలియదనిన్నీ చెప్పాడు.

డిఫెన్సు వకీలు సాక్షి ఆసాదిగాడు కోటపోలూరులో నేరంజరిగినట్టు చెప్పబడే సమయంలో సూలూరుపేటబందిలిదొడ్డిలో అతనుపశువులనుతోలి రసీదు తీసుకున్నట్టు మునసబుదగ్గర దాఖలాయున్నదనియు అట్లు చేసింది నిజమేనా అని అడుగగా తాను నేరస్థలములోనే వుండినాడనియు, సూలూరుపేటకు పోలేదనియు చెప్పెను.

వాయిదా తా॥ 12 తేదికి వేయబడివున్నది.

## ఫారెస్టు గార్డు కేసు

పోలూరు తాలూకా మినమనమూడి ఖండం ఫారెస్టుగార్డు వేమూరు రంగారెడ్డి అనునతను కోటపోలూరు వాస్తవ్యులు 15 మంది మీద సూలూరుపేట సబ్ మేజిస్ట్రేటు కోర్టులో క్రిమినల్ కేసును 16-2-37 దాఖలుచేసెను. 6-3-37 తేదిన యివ్వబడిన అతని ప్రమాణ వైఖరియతువల్ల కేసు సారాంశము వివరము కాగలదు.

### ప్రమాణ వైఖరియతు.

"16-2-37 తేది ఉదయం 10 గంటలకు నేను మన్నారుపోలూరు తాలూకా ఆఫీసునుంచి కోటపోలూరు పోతూవుండినాను. కాపువీధిగుండా పోతూవుండగా ఈకేసులో ముద్దాయిలున్నూ, యింకా కొంతమంది గుంపుగా నాయెదురుగుండా వచ్చినారు. వాండ్లు నన్నుచూచి లంజాకొడకా, లమ్మిడికొడకా నిన్ను చెప్పతో కొట్టుతాము, మమ్ములను నీవు అడవిలోనికి రానియ్యకుండా పెట్టేవాడివా అనిచెప్పి నామైబడి, 1, 2 ముద్దాయిలు దూకి కొట్టినారు. అవతల నేను అరచినాను. నా సల్గురు సాక్ష్యులు పరుగెత్తుకొని వచ్చినారు. ముద్దాయీలను ఎడంగా నెట్టివేసినారు. సాక్షులతో మీరు చూచి వుండండి అని చక్కా పోయినారు."

పదమూడు ముద్దయీలను క్రోసువైచి యిద్దరిమీదనే మేజిస్ట్రేటుగారు కేసును మోపిరి.

ముద్దయీల తరపున శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్యగారు బి.ఎ.,బి.యల్. పై రెండుకేసులను నడుపుచున్నారు.

—స్వకీయ విలేఖరి.

## కాంగ్రేసు హరికథలు

ఈ కథలు చెప్పించుకొనగోరువారు యీ క్రింది అడ్రసునకు వ్రాయవలెను.

రావిపాటి కామేశ్వరరావు
జమీన్ రైతు ప్రెస్,
నెల్లూరు.

# మద్రాసు మంత్రివర్గముపై విశ్వాసరాహిత్యము.

## 197 మంది కాంగ్రెసు సభ్యులు చేవ్రాలుచేయుట.

అసెంబ్లీసభ్యుల మొత్తం 215 లో 167 మందిన్నీ, కౌన్సిలు సభ్యులలో 30 మంది సంతకములుచేసి గవర్నరుగారు తాత్కాలిక మంత్రివర్గమును నియమించినందులకు నిరసనను తెల్పుటకును మంత్రులపట్ల విశ్వాసములేదని తెలుపుటకును మహాజరు గవర్నరుకు పంపిరి. అసెంబ్లీసభ్యులు 215 లో చేవ్రాలుచేసిన 167 మందిపోను మిగత 48 మందిలో 6 గురు మంత్రులు, 9 యూరోపియనులు, 1 ఆంగ్లోయిండియను; 8 మస్లిములీగు వారు, 30 మంది యితరులు స్వతంత్రులు. ఒక కాంగ్రెసుసభ్యుడు ఊరలేనందున సంతకము చేయలేదు. ఈమహాజరు గవర్నరు కార్యదర్శిగారికి కాంగ్రెసు నాయకుడు సి. రాజగోపాలాచారిగారిచే పంపబడెను.

గవర్నరుగారు శాసనసభలను సమావేశపరచనందున శాసనసభ్యులు యీమహాజరు మూలకంగా తమ విశ్వాసరాహిత్యమును ప్రకటించవలసివచ్చెనని రాజగోపాలాచారిగారు ఆజాబులో తెలిపిరి.




[ విమర్శకుడు ]

"మఖ్యలో మాకే ఒకటే, మాకెగమళ్లవాడే వేరు" అన్నట్టుంది మన బెజవాడవారి వ్యవహారం. గోపాలరెడ్డిగారికి రామచంద్రారెడ్డిగారికీ లోపల తెలియని అభిమానముంది; పైకిమాత్రం నటన - లేకపోతే గోపాలరెడ్డి నిజంగా హెచ్చుగా ఎలక్షన్లలో కొల్లబెట్టింది సంతోషించదానికితోడు ఆవేశ్యమిటి ప్రతినిత్యం? ఆ స్వతంత్ర చిత్తగింపండి నాయకునియమో? అబద్ధమో? మీకేఅర్థమౌతుంది.

* * *

గోయిందన్న బోర్డువారు సెక్రటరీగా యన్. మంగపతి నాయుడు బి.ఎ., బి.యల్. గార్ని అపాయింటు చేశారట. తన అనుమతి పొందలేదని బుచ్చిరెడ్డిగారేం కక్ష్య్ల కేస్తుంటారో? గోవిందన్న చేసిన మంచిపనుల లిస్టైనా ఉంటే దానిలో దీన్ని యిరికించవచ్చునని నిష్కాపట్యము.

* * *

హరిశ్చంద్రపురం పల్లెలు ఓడించడంకు కాంగ్రెసువారి ఉదాసీనంవల్లనే సంటాదు చరణాచార్యులు. ఎందుకైనా మంచిది కొంచెం స్ట్రిక్ సైక్ యిండక్షన్ చేయించడం అవసరమేమో?

* * *

కౌన్సెల్ ఎలెక్షను ఆగింది గోపాలరెడ్డిగారి అప్పీలువల్లనే దానికంటే -మా రెకొండారెడ్డిగారు పోటీచేయడానికేమోనని ఎందుకనుమానపడకూడదు?

* * *

హనుమారెడ్డిగారి అవక తవక జాబితాలు ప్రకటించడానికి కోయటూరులో కొప్పోలు సుబ్బరామిరెడ్డిగారిసంపాదకత్వాన ఒక "డాబు డంబం" అనే వారపత్రిక వెలువరించబోతున్నారని ప్రఖ్యాతిచేరే భాంకారంవల్ల తెలుసోంది.

* * *

మొన్న 1 తేది ఉత్తరబోర్డు సమావేశంలో కాంగ్రెసు పార్టీవారి నడక ఏమీ తృప్తికరంగా లేదు. ముందు పార్టీమీటింగుపెట్టి కోరిన్లు జరిపి తర్వాత స్టేటీఎక్కి చాలనుండే యూనటుకలే! క్రమశిక్షణ లేనందువల్లనూ లేదరపల్లివారు పప్పులో కాలేసింది. తర్వాతైనా పార్టీవారు పిలిచి మందలించారా రెడ్డిగార్ని? వైస్ ప్రెసిడెంటుగారి ఆటిట్యూడ్ కూడా ఏమీ బాగాలేదు. ఇంకెంకైటే హెచ్చుమాట్లాడితే పదవి యివ్వరేమోనని భయపడ్డట్టుందేగాని ఏమీ రసవంతంగా కనపడటంలేదు. ఇకమీదట యీ యవక తవకలు లేకుండా చూసుకోవడం గోపాలరెడ్డిగారి విధి.

* * *

జిల్లాబోర్డుమీటింగు అనంతరం గొట్టిముక్కల లక్ష్మయ్యగారు అభివాదించింది భారీకాను దెయ్యం. చాలాదూరం నలిపి చూచిందిగాని ఏమీ మెత్తబడ్డటు లేదు యీ నిమ్మకాయ.

* * *

వెంకటగిరివారికి రైతులకు యిక్కడ హెచ్చు కీనులాట ఉంటుందో అక్కడంతా ప్రభుత్వ

పోతుంగాడు కిష్టస్వామిగారు. కైతులఖర్మగాక పోతే ఎంతోమంది నిష్పాక్షికులుండగా యీరాయి చేటను వీరిపాద మే ఎందుకు అవసరమైంది?

* * *

ఉత్తరబోర్డుగారు అయ్యపనులకు అన్నప్రెసిడెన్లకు పెండరనోటీసులు పంపి జమీన్ రైతులకు మాత్రం పంపలేదట - మెంబర్లు కనుక్కొని అడిగితే తీరుగా చేరుదా అంటూ పంపకాన్నారట. గోయిందన్నా! యీవిన్న విమయాల్లో గూడా గలుగుల్లో వెల్తిపడాలా?

* * *

పెల్లేటి బోర్డుగారూ! మీబంధువు అసిస్టాంటు పంచాయతీ ఆపీసర్ను ఆశాంకెంటుగా వేస్తారు మనకొన్నారంటునే! ఆట్లాన్నా వేస్తురు వేం నుఖపడతాం. 2 సంగలనుండి అర్జీలు వారి దస్త్రంలో నిలవుంటే, "ఏమిటి వాటి సంగతి" అని అడిగితే దిక్కులేకుండేదే? రాము! రాము!!

* * *

గోవిందన్న గారూ! తమరితోకూడా దక్షిణ బోర్డు గుమాస్తా శ్రీనివాసరావుగారు క్యాంపుకు వచ్చివుండగా టి. ఏ. బిల్లు ఉత్తరబోర్డు గుమాస్తా యుండి సుబ్బారావుపేర వ్రాసేరటనే ఏ పెక్షను క్రిందండి! దీనికి పెల్లేటి రెడ్డిగారుకూడా వత్తిపడ్డారేమా?

* * *

నెల్లూరుజిల్లాబోర్డు విభజనై ఆరుమాసాలైనా గుమాస్తాల పంపకంకాలా యింకా. ఇద్దరు ప్రెసిడెంట్లను తృప్తిపరచలేక నలుగుతున్నారు.

* * *

నెల్లూరు వుత్తరబోర్డులో 290 ఎలిమెంటరీ స్కూల్లు 8 గుమాస్తాలకు, దక్షిణబోర్డులో 210 స్కూల్లు యిద్దరు గుమాస్తాలకు చెరి ఒక డి.యి.ఓ. అవసరం. టూరింగు లేనప్పుడు వుత్తరబోర్డుకు 175 లు చేతనంబీడి డి.యి.ఓ. ను నియమించుకునేదాని కంటే ఇతనికి ఒదులు యింకిద్దరు గుమాస్తాలను రు 30 మీద నియమిస్తే చక్కగా పని జరుగుతుంది. డి.యి.ఓ. లేనప్పుడు చక్కగా పని జరుగుచుండింది. ఈపోస్టును రద్దుచేయాలని తీర్మానంపెట్టారని అంటున్నారు. ఈమాటైనా పప్పులో కాలెయ్యకుండా సభ్యులందరు ఏకగ్రీవంగా వుండాలి.

ఓజిలివద్ద

# శవాన్ని వేలాడగట్టారు.

మద్రాసు నెల్లూరు ట్రంకురోడ్డు ఓజిలివద్ద రోడ్డుకు ప్రక్కమైలులో నెల 3 తేది ఒక చెట్టుకు శవము నొకదానిని వ్రేలాడ కట్టబడియున్నది. వయస్సు 30 సంగలు ఉండును. బ్రాహ్మడుగా ఉండవచ్చును. ఈ ప్రాంతీయుడు కాడు. నాగరికుడుగానే యున్నాడు. పోలిది తెలియదు.

—నాయుడుపేట విలేఖరి.

# జమీన్ రైతు మహా సభలు

గిరి, పట్టాభి, చెలికివాడ రాక.

మహాసభకు రైతుదండు ఏర్పాట్లు.

మే నెలాఖరులో నెల్లూరుజిల్లా జమీన్ రైతు మహాసభయున్నా, వెంటువెంటనే వెంకటగిరి, నాయుడుపేట, వల్లూరు, మనుబోలు తాలూకా సభలున్నా జరిగే ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా కాన్ఫరెన్సుకు గిరి గార్ని అధ్యక్షులుగా పట్టాభిగార్ని ప్రారంభోత్సవం జరుపటానికి, చెలికివాడగార్ని వుపన్యాసానికి ఆహ్వానిస్తున్నారు. రంగాగారు తదితరనాయకులు నెల్లూరుజిల్లా శాసనసభ్యులు 6 గురు సభకు వస్తారు.

## రైతు దండు.

జిల్లాసభకు ప్రతితాలూకానుండి ఒకరైతు దండు కాలినడకను ఢిజనలతో రావడానికి ఏర్పాట్లు జరుగుచున్నవి. ఒక్కొక్క తాలూకాకు ఒక్కొక్క నాయకుడు యీ దండుకు నాయకత్వం వహిస్తారు. ఈవిధరాలన్నీ మే నెల 11 తేది జరిగే ఆహ్వానసంఘ సమావేశంనాడు ఏర్పాటు చేస్తారట. 10 వేల మంది మహాసభకు వస్తారని అంచనావేస్తున్నారు. జయంపుపల్లి మాదిరి ప్రాధాన్యం వహించేట్టుంది యీసభ.

మా విలేఖరి.

## పూనా సత్యాగ్రహం.

పూనా పార్వతీమాతతీ దేవాలయమున హరిజనుల మేణతాళముల వాయించరాదను నిషేధపు ఆజ్ఞను ఉల్లంఘించి సత్యాగ్రహము జరుపుచున్నారు. 4 తేదివరకు 122 మందిని అరెస్టు చేసినారు.

# నెల్లూరుజిల్లా ఏడ్యుకేషన్ కౌన్సిలు అధ్వాన్న పరిపాలన

మే నెలలోకూడా ఒకవారం అయిపోతున్నా మార్చి 31 తేదికి పూర్తి కావలసిన గ్రాంటు చెక్కులు అలా పోలా తేకుండావున్నవి. ఇకమీదట పూర్తి అయినా లేకనా మార్చి 31 మాత్రం వేసి డిస్పాచి అవుతవి. ఇది ఒక తప్పక్రిందచేరదు మాకౌన్సిలు రూలుప్రకారం. జిల్లాలో ఏవుక్కులుచెక్కులయినా నెల్లూరు బ్రెజరిమీదనే నెల్లూరులో అప్పటికప్పడు యిక్కడానికి వీలుండినప్పడు ఆఫీసుపని చురుక్కా జరుగుతుండింది. పాయగూరివారిని నెల్లూరులో యివ్వకూడదని ఆర్డరు అయినప్పటినుండి బండి వెనక్కు నడగడం మొదలెట్టింది. జిల్లావిద్యాశాఖాధికారి డిప్యుటీ యిన్స్పెక్టరు గారలు కూడా సభ్యులుగావుండి కవున్సిలు వ్యవహారాలు యీస్థితిలో వున్నాయంటే ఏమవాలాన్నా తెలియకుండి. ఈజిల్లాకన్నా అధ్వాన్నంగా బర్లపుండే హోట్ల చెక్కులు ఎప్పుడో బట్వాడా అయిపోయినాయి. టీచర్ల ఘనోమ. పట్టలేకుండావుండడం మూలాన నెల్లూరులోవుండేవారికి స్పెషల్గాంటుకు యిప్పడం చెక్కులుయిస్తాం, యిన్క్రిమెంటుచిన్నయం నిదానంగా యిస్తామని అంటున్నారని ఒకవార్త వినపడుచున్నది. ఈవిధంగాచేస్తే దుర్గంధం మైకి పోకుండా అణగిపోతుందను కున్నారు గామాలు. ఇదినిజమైతే ఈవిధంగా నెల్లూరువారిని తృప్తిపరచగలరు కాని పాయగూరివారి గతిఏమి?

వెంటనే డైరెక్టరుగారు యిచ్చటికివచ్చి కోర్లంతా పెకలించి పారవేసి, టీచర్లఘనోమ. శాంతపరచడం అత్యవసరం.

—ఒక విలేఖరి.

పశ్చిమ ఆఫ్రికాలో వెన్ననిచ్చుచెట్టు ఒకటి ఉన్నది. దానినుండి వెలువరు వెన్న ఆవువెన్న కన్నను రుచికరముగను బలవర్ధకముగను ఉన్నది.


సరియైనజవాబు ముందుగనే "జమీనురైతు" ఆఫీసులో సీలుచేయబడియున్నది.

**Win Rs. 2000**

| కడపటి తేది | దర్బారు ప్రత్యేక బహుమతి | ఫలితములు |
|---|---|---|
| 25—5—37 | | 1—6—37 |
| మొదటి బహుమతి | (సరిగాయుండువారికి) | రూ. 1000 |
| రెండవ బహుమతి | (ఒకతప్పు) | రూ. 500 |

తప్పులేకుండా సరియైనజవాబులు 12-5-37 లోపున పంపువారికి రూ. 250 బహుమతి
ఎక్కువ ఎంట్రీలు 12-5-37 లోపున పంపువారికి రూ. 250 బహుమతి
ప్రవేశరుసుము 0-12-0, 8 ఎంట్రీలు ఒకేమారు పంపువారికి రూ. 3

ఖాళీస్థలములు పూర్తిచేసి అన్నివైపుల 120 మొత్తమువచ్చునట్లు చేయుము. ఒకమారు ఉపయోగించిన సంఖ్యను మరల ఉపయోగింపరాదు. భిన్నములు ఉపయోగింపరాదు. బహుమతులన్నియు సమానముగా వనాళ్లనుబట్టి పంచబడును. అన్నిటికి మేనేజరు తీర్పే సరియైనది ప్రవేశరుసుము, మనీయార్డరుద్వారాగాని, తపాలబిళ్లలు ద్వారాగాని క్రింది విలాసమునకు పంపవలెను.

| | | | |
|---|---|---|---|
| | | | 15 |
| | | 25 | |
| | 35 | | |
| 45 | | | |

120 మొత్తము

మేనేజరు:— దర్బారు బహుమతి
ఏ. నాదవేలు కాంపెటిషన్,
19, బీటు, మదరాసు.

పజిలు నం. 3 సాధారణమైనకూపిక. 5 ఎంట్రీలు ఒకేమారు 12-5-37 లోపున పంపువారికి రూ 3/—వివరములకు 1 అణాబిళ్ల పంపుడు:—

## చందాదారులకు

బుచ్చిరామయ్యగారు కడపజిల్లాలో చందాదారులను చేర్చుటకు మా ఏజంటుగా నియమింపబడియున్నారు. చందాలు వారికియిచ్చి చెల్లింపు అచ్చు రసీదులు పుచ్చుకొనవలెను.

శివపత్తి వెంకటసుబ్బయ్యగారు నూజివీడు తాలూకాలో చందాలు వసూలుచేయుటకై నియమించబడియున్నారు. చందాదారులు చందాలు చెల్లించి అచ్చురసీదులు పొందవలసినది.

మేనేజరు.

జమీన్ రైతు

7—5—37

## హామీ అవసరమే.

కాంగ్రెసువారు మంత్రిపదవుల నంగీకరించుటకు గవర్నరులు తమ ప్రత్యేక అధికారముల విషయమై హామీ యివ్వవలయునని కోరుట అవసరమా అనవసరమాయను విషయముగురించి భేదాభిప్రాయములు జనించియున్నవి. పైనందిన అనుభవమువల్ల యీ హామీ కోరుట అత్యవసరమైనదని స్పష్టముకాగలదు. కలకత్తా జ్యూట్‌మిల్లుల సమ్మెవిషయమున లక్షల కొలది కుటుంబములు వారములకొలదియు బాధపడుచున్నను మంత్రులు అవసరచర్యలగైకొని శాంతి పరుపజాలకున్నారు. వంగరాష్ట్రీయ ప్రధానమంత్రియగు ఫజల్ హక్కుగారిని కార్మికుల నాయకులు కొందరు దర్శించినపుడు కార్మికుల కోర్కెలు ఉచితమైనవనియే అంగీకరించియుండెను. ఈకార్మికులు నేడు కోరుచున్న కోర్కెలను లేబరు కమీషనరులే సూచించియుండిరి. ఇందువలన కార్మికుల కోర్కెలు విపరీతమైనవనిగాని మిల్లులయజమానులు అంగీకరింపజాలనివనిగాని చెప్పుటకు వీలులేదు. అట్లుండియు మంత్రులు జోక్యము కలుగజేసికొనకుండుట వారి నిస్సహాయతను వెల్లడిపరచుచున్నది. ఇటువంటి పరిస్థితులు కలుగకుండుటకే కాంగ్రెసువారు గవర్నరులవద్ద హామీ కోరుటకు ముఖ్యకారణమని జవహర్‌లాలుగారు చెప్పుచున్నారు.

లండనులో బస్సులసమ్మె ఈనెల 1 వ తేదిన ప్రారంభముకాగా దీనిని పరిష్కరించుటకై వెంటనే ప్రభుత్వమువారు మధ్యవర్తుల నిర్ణయించిరి. వీరి విచారణ మూడవతేదిన ప్రారంభమాయెను. కాని మనదేశంలో వారముల కొలదిగ సమ్మెలు జరిగినను యింత సత్వరముగ పరిష్కారప్రయత్నములు గావింపబడకుండుటకు కారణ మేమి? మంత్రుల నిస్సహాయతే తప్ప మరొండు కారణముకాదనుట సత్యదూరము కానేరదు.

శ్రీయుత వేమవరపు రామదాసు పంతులుగారు అయిదవ ఆంధ్రరాష్ట్ర సహకార మహాసభసందర్భమున గావించిన ప్రారంభోపన్యాసమందు తెలిపిన విషయములు గమనించినచో మంత్రులకు హామీ అత్యవసరమని స్పష్టముగుచున్నది. 1919 సంవత్సరము వరకు సహకారశాఖ ప్రభుత్వ ఆర్థికసభ్యుని అధికారములో యుండి అసలు అధికారము భారతీయ రిజిస్ట్రారు ద్వారా జరుగుచుండినపుడు భారతీయుల స్థితిగతుల గమనించి ప్రజలకు లాభకరమగువిధముగ వ్యవహారములు జరుగుచుండెననియు, కాని 1919 లో ఈశాఖ ప్రజాప్రతినిధియగు భారతీయమంత్రి వశము గావింపబడగనే రిజిస్ట్రారుపదవికి ఆంగ్లేయుల నియమింప ప్రారంభించబడెననియు, గ్రామములలో ప్రజలతో సంబంధముగల ఈశాఖను పూర్తిగా భారతీయుల అధికారమందుంచిన ఏమిప్రమాదము వచ్చునోయను భయమే యిటుల చేయుటకు కారణమనియు పంతులుగారు తెల్పిరి. దేశాభిమానముగల ఒక భారతీయ రిజిస్ట్రారు తన అధికారము క్రిందనుండు సహకారసంఘములు దేశీయవస్తువులనే అమ్మవలెననియు, ఖద్దరును ప్రోత్సహింపవలెననియు ఉత్తర్వులుపంపగా, ఈకార్యవిధానము మానవలెనని పైనుండి ఎన్నియో లేఖలు వచ్చినవనియు, నీతిని ఆమోదించి తన కార్యక్రమమందు మార్పుగావించ నిచ్చగింపక పట్టుదలవహించియుండుట వలన ఆయన ప్రమోషనివ్వబడి మరొకడిపార్టుమెంటుకు మార్చబడెననియు, అప్పటి మంత్రిగనుండిన నేతురత్నం అయ్యరుగారు సహకారసంఘములు ఖద్దరుయందు వ్యాపారము చేయకూడదని నిషేధించెననియు పంతులుగారు వ్యక్తపరచిరి. ఇటువంటి పరిస్థితులు మరల సంభవించకుండ వుండగలందులకే కాంగ్రెసు హామీ కోరినది.

నేడు పన్నుభారం అధికంగా ఉండుటచే దీనిని తగ్గించినగాని రైతుకు సౌకర్యములేదు. నేడు రైతు చెమటూడ్చి సంపాదించి చెల్లించేదానిలోనుండి ఇండియా వైస్రాయిగారికి ప్రతినిమిషమునకు జీతము, బత్తాలుకలసి సగటున రు 3 లు యివ్వబడుచున్నవి. నెలకు వేలు వేలు జీతాలు తీసుకొనే అధికార్లు వేలకొలది కలరు. కాంగ్రెసుతీర్మానం ప్రకారం ఏ ఉద్యోగి జీతమైనను రు 500 లకు మించి ఉండకూడదు. జీతాలు ఇతర ఖర్చులు తగ్గించినగాని శిస్తుతగ్గించడానికి అవకాశం కలుగదు. ఇందులకు ప్రభుత్వంవారు అంగీకరించెదరా? ఇంకనూ కాంగ్రెసు కార్యవిధానమందు ఎన్నియో కలవు. కాంగ్రెసుకోరిన స్వరాజ్యమును ప్రభుత్వమువారు ప్రసాదించకపోయినను, నూతనచట్టప్రకారం మంత్రుల కివ్వబడిన అధికారములను చలాయించుటలో గవర్నరులు జోక్యము పుచ్చుకొనమని హామీనైనను యివ్వవలెనని కాంగ్రెసువారు కోరగా అంతమాత్రము కూడా అంగీకరింపజాలకపోయిరి.

చేపట్టిన కార్యవిధానమును, ప్రజలకు గావించిన వాగ్దానములను నెరవేర్చుటకు నిరాఘాటమగు అధికారము లేనిదే పదవుల స్వీకరింపకూడదని కాంగ్రెసు నాయకులు నిరాకరించిరి.

పైవిషయములను గమనించినచో కాంగ్రెసుకోరిన హామీ అవసరమైనదని స్పష్టపడకలదు.

---

## మెడపట్టి నెట్టినా చూరుపట్టుకొని వ్రేలాడుట

11 రాష్ట్రములకుగాను కాంగ్రెసుకు మెజారిటీ లభించిన 6 రాష్ట్రాలలో జనాభా మిగిలిన 5 రాష్ట్రముల జనాభాకన్న, రెండింతలుండగా ప్రజలకు సమ్మతము కాని ప్రభుత్వవిధానము నేర్పరచి, పార్లమెంటుకుగాని భారత ప్రజలకుగాని బాధ్యులుకానట్టి ఉద్యోగీయులపై ప్రభుత్వ భారమును వదలిపెట్టుట నిరంకుశ ప్రభుత్వమును, పార్లమెంటు అధికారమునకు ప్రతికూలమునునగును. మద్రాసు తాత్కాలిక మంత్రివర్గముపై విశ్వాసములేదని ప్రతిపట్టణమందును మహాసభలలో తీర్మానములు గావించబడెను. ఈ వారమున అసెంబ్లీ సభ్యులు 215 గాను 167 మందియు, కౌన్సిలు సభ్యులు 54 మందికిగాను 30 మందియు, అనగా 100 కి 80 మంది సభ్యులు మంత్రివర్గమందు విశ్వాసములేదని మహజరును గవర్నరుగారికి పంపిరి. గవర్నరుగారు శాసనసభ సమావేశము జరుపక పోవుటచేత వేరొక విధమున విశ్వాసరాహిత్యమును ప్రకటించుటకు వీలులేక ఇటుల మహజర్ ద్వారా ప్రకటించుట తటస్థించెను. విశ్వాసరాహిత్య మహజర్లో చేర్చా ప్తచేసినవారుగాక జస్టిసుపార్టీ నాయకుడు ఖాను యీ పదమంత్రపు మంత్రివర్గాన్ని బలపరచజాలరని బొబ్బిలి రాజాగారు కూడా ప్రకటించియుండిరి. ప్రజలకు బాధ్యతలేకుండా, తమ పెళ్లాం బిడ్డలకు అయాచితంగా ధనమును విస్తారంగా సమకూర్చి పెట్టుటకు పిలిచి పిలువకముందే ప్రపంచమునకీరవ పోవుచున్నదని అవంతయు ఆలోచింపక, ప్రజల వాంఛిత మేమో యిసుమంతయు పరిగణింపక, పెద్ద ఉద్యోగాలకు వలలో పడడం, తమ మీద విశ్వాసంలేదని 100 కి 80 మంది సభ్యులు ప్రకటించినను, రాజీనామా యివ్వక యిచ్చిన ఉద్యోగములను కౌగలించుకొని ఊరుట మెడపట్టి నెట్టినను చూరుపట్టుకొని వ్రేలాడినటులయున్నది. బీహారు రాష్ట్రంలో తాత్కాలిక మంత్రి పుంగవుడగు యూనస్‌గారు విశ్వాసరాహిత్యములు గావించినను, ఆత్మగౌరవమే తమకు వాంఛనీయమని మంత్రిపదవుల నిరాకరించిన హరిజన సభ్యులను చూచి యింతటనైనా ఆత్మగౌరవమే తమకు ప్రాధాన్యమైనదని రెడ్డినాయుడిగారి మంత్రివర్గము వెంటనే రాజీనామా యివ్వవలసియున్నది. రెడ్డినాయుడుగారు ఇంకనూ తప్పటడుగులు వేయ బూనెదరా? ప్రజాభిప్రాయమునకు కంటకు డనిపించుకొనెదరా? ఈ మంత్రిపదవుల భోగం, ఆరునెలలకన్న అధికంగా ఉండజాలదుకదా! ఈమూడునాళ్లముచ్చటకు మూళీమిరాసాలు కాల్చుకోనడం ఎందుకు?

---

## వ్యాఖ్యలు

నెహ్రూ - జిన్నా

కాంగ్రెసుయందు మహమ్మదీయులను ఎక్కువమందిని చేర్చుటకు మహమ్మదీయ జనసామాన్యమున కాంగ్రెసు ప్రచారము చేయవలెనని ప్రత్యేకంగ ప్రూనుకొనవలెనని శంఖారావమును కాంగ్రెసు ప్రెసిడెంటు జవహర్‌లాలుగారుపూరించగాజిన్నాగారికి కలవరము పుట్టింది. కాంగ్రెసుతో రాజీచేసుకొని తమ కట్టుబాటును పోగొట్టుకొనవలదని జిన్నాగారి హితవు. జాతీయవాదులగు ఖాను సాహెబు, ఆసఫాలీ ఖాను అబ్దుల్ గఫారుఖాను గారలు జాతిమత భేదములకు ప్రాధాన్యమివ్వక కాంగ్రెసుయందు చేరవలెనని ప్రభోధించుచున్నారు. పరాధీనతకు పాల్పడి లక్ష్యాధికారిగా నుండుటకంటే స్వతంత్రతతో కోర్కెలనుకొట్టుట, వీధులను శుభ్రముచేయుట, మొదలగుపనులు గౌరవప్రదమైనవనియు వాంఛనీయమైనవనియు ఖాను సాహెబుగారు చెప్పుచున్నారు. జిన్నాగారు ఆర్భాటముచేయుటకు ముందు భారతదేశ మహమ్మదీయులలో తనకెంత పలుకుబడి యున్నదియు, తన హితవును ఎంతమంది ఆమోదించెదరనియూ ఆలోచించుకొనవలసియున్నది. అధికసంఖ్యాకులుగనుండు పంజాబు బెంగాలు రాష్ట్ర ములలోనే జిన్నాగారికి పలుకుబడి తక్కువ. కాంగ్రెసుకు ఎక్కువ ఆధిక్యత కల్గిన బీహారు మొదలగు రాష్ట్రాల్లో జిన్నాగారి పార్టీ ఎన్నికలలో అసలు అభ్యర్థులనే నిలుపలేదు. కనుక వర్గద్వేషము (హరిజనవాయిమదనిన అనుకొనే అంతే కృషియగావలెనో) శిథిలపోయినను జిన్నాగారు తన ఆర్భాటమువలన కాంగ్రెసుపట్ల కొందరు మహమ్మదీయులకు విశ్వాసములేదని అనిపించుటకు అవకాశం కల్పించవగలరు. కాని యీస్వల్ప అవకాశం వాలుకు కొంతకాలమైనా నిలువజాలదు. అప్పుడు జిన్నాగారి స్థితి పరిహాసాస్పదంగా ఏర్పడగలదు.

* * *

### పాలటుగారి ఫ్లీటు

మద్రాసు మంత్రులలో నొకరగు పాలటు గారు మంగళూరు కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులగు ఎ. బి. శెట్టిగారిని కాంగ్రెసుపార్టీ వీడి 6 నెలల ఆయుస్సుగల మంత్రులపార్టీలో చేర మని ప్రాధేయపడిరి. 50 వంది చేరితే మంత్రి వర్గంలో మార్పులు కలుగుతాయనిరి. యూనియన్ కాంగ్రెసు వారికిబదులై తెలిపె శెట్టిగారు వర్గంపై బోగా పాలటుగారి కరస్పాండెన్సు అసెంబ్లీ ముందిన చెట్టాకు శెట్టిగారు. సైమన్కేటు కెప్టెన్లో ఫ్రెండుషిప్ పాలటుగారు. ఈ విషయంలో సైమన్ కూడా నా అని చెప్పుంతా మైలాపూరు కాంగ్రెసువారు. ఎంతకొందరికి అప్పులకీయీమంత్రులు స్వార్థ కోసం ఎన్ని వేషాలు! ఎన్ని తంటాలు.!!

*   *   *

### నెల్లూరు ఉత్తరబోర్డు సెక్రెటరి నియామకము.

బోర్డులో సెక్రెటరి పనికి యోగ్యతకలవారు గుమాస్తాలు ఉండియు ఇతరులొకరు సెక్రెటరిగ నియమింపబడుదురని తెలియుచున్నది. ఇది నిజమగుచో బోర్డునందు అనేక సంవత్సరములనుండి కష్టపడి పనిచేయుచు ప్రమోషనుపొంది ఎక్కువ జీతములను అనుభవించగలమని ఆశించుచుండు గుమాస్తాలనోట గడ్డికొట్టినట్లగును. బోర్డువిధిజనకు భూర్వము సెక్రెటరి నియామకమప్పుడుకూడ ఇతరులనే నియమించిరి. కాంగ్రెసుకోరిక పాలిమెంటు సభ్యులు యిచ్చినచో హిందూవు లధికసంఖ్యాకులుగవుండు ప్రదేశములలో మహమ్మదీయ పాఠశాలలను ఎత్తివేయుటవలన మైనారిటీ సంఘములకు హానికలుగునని వేదాంతంచెప్పిన ఇండియా మంత్రి జట్లండు ప్రభువుగారు, నెల్లూరు ఉత్తర దక్షిణబోర్డు గుమాస్తాలలో సీనియరుగాను, 24 సంగ లు సర్వీసుకలిగి, సెక్రెటరి పనినిఅక్టింగుగా దక్షిణబోర్డులో సమర్థతతో నిర్వహించుచుండే ఒక మహమ్మదీయుని కివ్వక యితరులకివ్వ తల పెట్టుట ఎట్లు సమర్థించగలరు? ఇంతవరకును ప్రభుత్వమువారిచే ఉత్తర్వులు గావించబడకపోయినచో సాధ్యమైనంతవరకును బోర్డులోనివారికే యీ వుద్యోగమునివ్వ యత్నించెదరుగాక.

---

## స్వీకారం

---

### "బారిస్టరు పార్వతీశం"

---

ప్రథమభాగం మాకందింది. రచయిత ఆంధ్రలోక చిరపరిచితుడు మొక్కపాటి నరసింహ శాస్త్రిగారు రచన:— నవ్యసాహిత్యోద్యానంలో మధురతాపుల కుమ్మరిస్తుంది. పార్వతీశం మొగల్ తుర్రులో బాలుకదిపింది మొదలు పోర్టుసైదులో ఉడికాలు వెట్టే వరకు కథా-నవ్వు-అపడానికి సాధ్యంగాదు. దీనిప్రాశస్త్యానికి ద్వితీయముద్రణమే సాక్షి-వెల రూపాయి. భవాని భాండారం మద్రాసు-పిఠాపురంలోను దొరకును-

### "నేటి భారత రాజ్యాంగము"

వందనాల్తో అందుకొన్నాం. వి మ ర్శ న తర్వాత—

వెల 0—14—0 లు పుస్తకం, గ్రంథకర్త శిబ్యాప్రగడ వంకేశ్వర శర్మగారు-కొవ్వూరు-(పశ్చిమ గోదావరిజిల్లా) న దొరకును.

---

పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు కుమార్తె సహితంగా కలకత్తానుండి 4 తేది సైలుజేరి బర్మాకు వెళ్లిరి.

## జమీన్ రైతు ఆనందావస.




అరునది, దెబ్బది - అబలణచెమంపన్ను - కత్తుత బిగియించి - వత్తుచుండ
అస్థికిమించిన - అప్పుసప్పులబాధ - నొగిలించి గొంతుక - నొక్కుచుండ
కంచలలో పసు - గణముకాలిడకుండ ఎస్టేటుకింకరుల్ రేపుచుండ
డిక్రీలు, జప్తులు-దినదినం బొకక్రొత్త 'ఇహాలోకనరక'ంబు-నీనుచుండ

ఎన్నినాళ్లీసుహో దుఃఖ - మీాదనిచ్చి
చావుబ్రతుకులనుధ్య ప్ర-శాంతిలేక
డూగులాడించ నెంచెదో?-రాగదోయి!
సామ్యవాదంబుచేనైన-చక్కదిద్ది
ఉద్ధరించంగ మనుష్యుల - నోమహాత్మా॥

—జమీన్ రైతు.

---

## ఆంధ్ర రైతాంగ విద్యాలయము.

మా ప్రత్యేక విలేఖరి.

---

3-5-37 ఉదయము విద్యాలయములో ఆరంభమున ప్రధానాచార్యులగు శ్రీ ఆచార్యరంగాగారు యీ విద్యాలయాశయోద్దేశములు శిక్షణ విధానము గూర్చియు విద్యార్థుల ప్రవర్తన కర్తవ్యమును గూర్చియు ఒకగంటకాలము చక్కగా ముచ్చటించిరి.

### శ్రీనాగళ్ల క్రిష్ణయ్యగారి సందేశము

తిరుపతి గత పదహారుసంవత్సరాల జాతీయోద్యమములలో పాల్గొని అపారధైర్యసాహసాలు, త్యాగము చూపించినవారును అచ్చమైన రైతుబిడ్డరును నగు శ్రీ నాగళ్లక్రిష్ణయ్యగారు విద్యాలయము నుద్దేశించి దాని విశాలమైన పవిత్రయుద్దేశములు త్వరలో సఫలము కాగలవనియు నేడు దేశములో యువకుల మధ్య చెలరేగుచున్న అపారమైన యుత్సాహము ఉద్రేకము ప్రజాసామాన్యములో ప్రచండముగ ప్రబలుచున్న వర్గచైతన్యము ఇంకను పెంపొంది విప్లవము జయమొందవలెంటే యిటువంటి విద్యాలయాలలో యువకులు తయారగుట అత్యంత అవసరమన్నారు. భారతదేశము మొత్తమువిాద యీ ఆశయాలపై విద్యాలయము సాగించుటలో ప్రప్రథములగు ఆచార్య రంగాగారు గతవాలుగు ఏండ్లనుండి ప్రతియేట యీ విద్యాలయము జయప్రదముగా నడుపుచున్నందులకు ఎంతెనా వందనీయులనిరి. నేటి భారతదేశ తీవ్రతర రైతుఉద్యమానికి మూలపురుషులగు రంగాగారి కీర్తి స్థిరముగా నుండుటయే గాక రైతులోకమంతయు కృతజ్ఞతతో నుండునని పలికిరి. విద్యార్థుల నుద్దేశించి యీ విద్యాలయాశయము ఫలము బడయగలదనియు, యువకులతో సరిసమానముగా రాజకీయ రంగాన నడుగిడలేకపోయిన అనుకరించుటకు మాలాంటివారమంతా సిద్ధముగ నున్నామనిరి. ఈవిద్యాలయము జయప్రదముగా సాగి విద్యార్థులకు సంపూర్ణవిజయము గలుగుగాక యని కోరుచుంటిని అనిరి.

ప్రపంచ ఆర్థిక రాజకీయ సాంఘిక పరిమార్పుపై

### ఆచార్య రంగాగారి యుపన్యాసము.

తే 2, 3, 4, 5 దీలు పూర్తిగా రంగాగారు ప్రపంచ చరిత్రనుగూర్చి ఉపన్యసించుచు మానవ సంఘము ప్రారంభమున యేవిధంగా నుండి చిన్న చిన్న మఠాలుగా నేర్పడి సంచరిస్తూ అనుభవజ్ఞులగు పంచాయితీ పెత్తనదారులచే పాలింపబడుచుండిరో తెల్పిరి. తదుపరి మఠాలలో కలిగిన ఆర్థికాభివృద్ధి పరిజ్ఞాన పెంపువలన పరస్పర ద్వేషాలకు దోపిడ్లకు కారణమైనందున బలవంతులవిధముగా అధికారానికి రాగలిగిరో సూచించిరి. రానురాను రాజులు రాజాధిరాజులు కిరీటాధిపతులు, పౌరోహితులు ప్రధానులై ప్రజాసామాన్యముపై నిరంకుశాధికార మేవిధముగా చెలాయించినది తెల్పిరి. క్రమేణా పారిశ్రామిక యుగ మేవిధముగా తయారై పెట్టుబడిదారులకు కోటీశ్వరులకు ప్రాముఖ్యతకలిగి రాజులు, పౌరోహితులు సైనికుల సహకారముపొంది ఏవిధముగా సర్వాధికారాలు చేతబట్టుకొని లోకాన్ని కొల్లగొట్టుచున్నదో విరరముగా చెప్పిరి. ఇది యేవిధముగా పరిమార్పు చెందెడి. కార్మిక కర్షకుల అధికారానికి వచ్చితీరెడి మొదలగున్ని విషయాలుగూర్చి కార్లమార్క్సుగారి సిద్ధాంతాలను విపులముగా తెల్పిరి. రష్యాలో లెనిన్ మహాశయుని నాయకత్వాన జయమొందిన విప్లవచరిత్ర సాన్పియు జర్మనీ, ఇటలీ మొదలగు దేశాలలో విప్లవము అపజయమొందాలంటే అనుసరించవలసిన విధానమును గూర్చి బోధించిరి.

## జిల్లాకాంగ్రెసు జైలుకు బోయిన నాండ్లకే కాదు.

---

జిల్లాకాంగ్రెసుకమిటీ కార్యనిర్వాహక సంఘాలకు అధ్యక్ష కార్యదర్శి పదవులకు జైళ్లకు పోయినవారే ఎప్పుడు ఎన్నికొనబడవలెనని పొరపాటు అభిప్రాయము కొంతమంది మన జిల్లా కాంగ్రెసువాదుల్లో వున్నట్లుంది. సామాన్యజనమంతాసంబంధ పెంపుచేసుకొనుటకు వారి జనులను కూలీలను ఆకర్షించడానికిగాని మహమ్మదీయులను సభ్యులుగాచేర్చి వారికిబాధ్యత అంటగట్టవలెనని కాంగ్రెసు ప్రెసిడెంటు చేసే సూచనలనుఆచరించడానికిగాని స్త్రీలకు, రైతులకు జమీన్ రైతులకు తగిన ప్రాతినిధ్యమిచ్చి కాంగ్రెసును బలపరుచుటకుగాని నైమగత్తు అడ్డంవస్తుంది. కేవలం మహాత్మగాంధీ హరిజనసోదరుని జైలుకిలేనపోనంత మాత్రానే జిల్లా కాంగ్రెసు పొగొట్టుకొనజాలదు. అనేవిధంగా బండితోలి జీవనంచేస్తూ 116 లు ప్రెసిడెంటు రాజేంద్రప్రసాదుకు సమర్పించి, దైనిక ప్రపంచ రాజకీయములను జాగరూకతతో పరించుచూ వుండే కొట్టిపల్లి కోటయ్యగారి విషయముకూడా జైలుకుపోని అసెంబ్లీ మెంబర్లు శ్రీయుతుల బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, బత్తెన పెరుమాళ్లునాయుడు, మల్యాసుంగార్లు జిల్లా కార్యనిర్వాహక సంఘంలో వుండుట సంఘానికే గౌరవం. పైగా అవసరం కూడ. వీరు పిలుపవచ్చినపుడు జైలుకుపో వెనుతీయరని నాకు తెలుసును. వీరు సభ్యులై కాంగ్రెసు భారాన్ని నిర్వహించుట లాభదాయకము. అట్టి సందర్భంలో వీరికి అవకాశమియ్యక కొందఱ కంచలందు పశువులమేత మళ్లదోలినట్టు కాంగ్రెసు సంస్థలను సంకుచితముగ నుంచుకొనుట ఇప్పటి కాంగ్రెసు దృక్పథాన్ని సూచించదు. కాళింగకూడ చెంబులో లిగించినందువల్ల మలినమగుసంగతి మామిత్రులు గ్రహించవలెను. భీరువులను చేర్చుకొమ్మని నావాదముకాదు. నిజమైన పలుకుబడి కలిగి ప్రజల ప్రేమనుపొంది, ఎన్నికలలో విజయాన్ని సమకూర్చినవారిని మనము మరువజాలము. వారిని విడువజాలము. అట్లుచేయుట ఉపద్రవము కూడాను.

ఏదోఒక కారణముచేత కొన్నిస్థానములకు 25 వ తేదీలోగా నామినేషన్లు లేక ఖాళీలు యేర్పడినవి. జిల్లా కాంగ్రెసు వెంటనే వాటికి ఎన్నికలు జరిపి అప్పుడు ఎన్నుకొనబడినవారికి కూడ 16 వ తేది జరుగనున్న ఎన్నికలలో అవకాశమియ్యవలెను. దీనికిభిన్నముగు ఆలోచన యెవ్వరుచేయరని నాకు తెలియును. కాని ఏకారణముచేతనైనా భర్తీలులేకుండా ఎన్నికలు జరుగకూడదు. అవసరమైతే రాష్ట్రీయకమిటీ ఆజ్ఞతో జిల్లాకాంగ్రెసు ఎన్నికలు వెలాఖరుకు పెట్టియుంచవలెను. తొందరపడినందువల్ల కలుగు స్పర్థలను నివారించుట ధర్మము. హరిజనుని కార్యదర్శులలో నొకరినిగా ఎన్నుకోవలసియుండును. కూలీల హక్కులను నిర్వచించుటకు, జిల్లాకాంగ్రెసులోని వివిధ అభిప్రాయాలవారిని ఒక్కకంచంలోకి తెచ్చుటకు నేనుచేయు ప్రయత్నము చాలమటుకు ఫలించినదని చెప్పుటకు సంతోషించుచున్నాను.

వెన్నెలకంటి రాఘవయ్య,

జిల్లా కాంగ్రెసు సభ్యుడు.

---

విద్యార్థులు ఆచార్యుని బోధలను వినుచు ఉత్సాహముగానున్నారు. రైతు ధనవాదోద్యమ కీర్తనలు వుదయము సాయంత్రము పాడుచు భావోద్రేకముతో మాతః వైతన్యముతో గొంతు మన్నారు. అటు గంగాం నెటు నాగుపురం జిల్లాలవఱకు గల వివిధజిల్లాలనుండి రైతాంగ విద్యాలయమును చేరినారు. మరికొందరు చేరనున్నారు.

# హాజీపురం ఎలెక్షన్.

పోలీసు ప్రచారం యథాశక్తి...

*　*　*

రాజాగారి కన్నులు ప్రచారం యథాశక్తి... ... ... ...

*　*　*

జిల్లాబోర్డు ప్రచారం యథాయుక్తి ...................

*　*　*

ధన ప్రచారం యథాశక్తి... ... ..........................

*　*　*

పంచాయతీఆఫీసరు ప్రచారం యథాశక్తి... ...

*　*　*

కొండారెడ్డి పేరువద్ద పడాలసినగుర్తు మాలకొండారెడ్డిగారి పాదాలమీద బడతాయనుకుంటే ఎవరేం చేయమంటారు? పట్టుకగలే—

*　*　*

ఇంతా 80 ఓట్లు ఇటుపడితేం టే గోయిందా... ...

*　*　*

కార్యన్యాయమాత్రం దిక్కుదివాణం లేనట్లు జరిగాయి అధికార్లకు ప్రీతికరంగా... ...

*　*　*

ఇంతా హాజీపురం గెలిచినా గోయిందన్నకు ఒకటితక్కువే!...

*　*　*

అగస్త్యమహాముని గొట్టిముక్కల లక్ష్మయ్యా! భూభారం నీ మీద కొచ్చింది!

ఏమక్క కొరిగితే ఆప్రక్క..........

*　*　*

## కొత్తహాలు దౌర్జన్యం.

కొత్తహాలు దౌర్జన్యముగురించి పత్రికలలో చదివితిని అదినిజమైతే ఆ అవమానము నాకున్నూ, ప్రజలకున్నూ, కొంత సెన్సిటివ్‌గా వున్నవారికికూడా కలిగినట్లే. హాలు ప్రొప్రైయిటరుగారు పబ్లికు ఇంట్రెస్టును గౌరవించి పైవేటుగా విషయం సర్దినట్లులేదు. ప్రతిహాలువద్ద పోలీసుబీటు వేసినచో ఇటువంటి యిక్కట్లు జరుగవని తలచెదను

యిప్పా చెంచయ్య,

6—5—37.

జవహరిలాల్ నెహ్రూలక్

కాంగ్రెసు సభ్యులు రాజాగారి కోరొనేషన్ వైభవముల కార్యక్రమాల్లో పాల్గొనకూడదని వ్యాఖ్య చేసెను.

# గొట్టిముక్కల లక్ష్మయ్యా!

ఏరీతిగ ఆనే రామదాసు కీర్తనమాదిరి.

ఏరీతిగ నీపేరు నిలిచెదో - ఎరుగము నిజముగ లక్ష్మయ్యా!
మాలిరమా నిను పట్టిసిలుననను - మాటనిలుపుమో లక్ష్మయ్యా!

బారకాను నీకే పట్టుకపోయెను - బాగుగ ప్రింగను లక్ష్మయ్యా!
కారముజాస్తై గుటకబడకను - కక్కివేసినది లక్ష్మయ్యా!

ధర్మమార్గమున తప్పకనడచిన - నిర్మలయశమగు లక్ష్మయ్యా!
ధర్మముకొద్ది కాలుజారిన - కడపలకింటే లక్ష్మయ్యా!

## జిల్లాబోర్డు అధ్యక్ష ఉపాధ్యక్షులకు బత్తారు 1

నెల్లూరు ఉత్తరజిల్లాబోర్డు సమావేశం

పై సమావేశం బోర్డు అధ్యక్షులు పొణకా గోవిందరెడ్డి గారధ్యక్షతన 1 తేది జరిగెను. మైనారిటీలో నుండే జస్టీసుపార్టీవారు గుక్కిరి బిక్కిరి అవకుండా కాంగ్రెసుపార్టీవారుబడ్జెటునకు ప్రతిపాదించిన కోతకీర్మానాలకు తలలూపిరి. ఓటుకుసహాడ పెట్టకుండనే తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

ప్రెసిడెంటు వైస్‌ప్రెసిడెంటుల బత్తాలు బడ్జట్ అలాట్‌మెంటు ప్రకారం రు 1200, 500 లు అయివుండగా చెరి ఒక రూపాయమాత్రమే తీసుకొనవలెననిరి.

పంచాయతీ ఆఫీసరు బత్తా 720 నుండి 600 లకు తగ్గించిరి. ఈచర్చ సంబంధమున దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు మాట్లాడుచు పంచాయతీ ఆఫీసరుగారు జస్టీసుపార్టీ అభ్యర్థులపక్షమున ఎన్నికలలో ప్రచారముచేయుట అక్రమమనిరి. గోపాలరెడ్డిగారు జిల్లాబోర్డు ధనమును జస్టీసుపార్టీ ప్రచారమునకై వినియోగింప సహింపజాలమనిరి. అంతట అధ్యక్షులు అధికారులపై యిటువంటి నిందారోపణల చేయునపుడు ఋజువు చేయవలసి యుండుననగా, కృష్ణారెడ్డిగారు ఋజువుచేయుటకు కావాలసినంత సాక్ష్యము కలదనియు యీ విషయం పరిష్కారమగువరకును బడ్జటు పాసు చేయుటకు వీలులేదనియు గర్జించిరి. ఇంతటితో ప్రెసిడెంటుగారు సర్దుకొనిరి.

ఇంజనీరుగారి బత్తా 1500 నుండి 1200 లకు తగ్గించబడెను. అసిస్టెంటు ఇంజనీర్లు, తదితరసిబ్బంది బత్తాలు రు 2800 నుండి 2500 లకు తగ్గించబడెను.

జిల్లా విద్యాశాఖాధికారి అనవసరమని గోపాలరెడ్డిగారనిరి. చెంచయ్య నాయుడుగారు కూడా అనవసరమనిరి. కృష్ణారెడ్డిగారు అవసరమనిరి. ఒకేపార్టీలో భేదాభిప్రాయము వచ్చుటచే యీ ప్రతిపాదన వదలుకొనబడెను. కావలిలోని మెటర్నిటీ చేరీ వెల్ ఫేరు సెంటరు ఎత్తివేసిరి.

—ఒక విలేకరి.

రాజాగారి పట్టాభిషేకోత్సవమందు చెన్నపురి కార్పొరేషనువారు ఏవిధమునైనను పాల్గొనుటకు నిరాకరించుచు తీర్మానించిరి.

## నెల్లూరుజిల్లా కాంగ్రెసు. కార్యదర్శిగారికి:—

తే 2—3—37 ది జరిగిన జిల్లాకాంగ్రెసు సామాన్యసభలో "సింహపురి" పత్రికాధిపతిగారగు శ్రీ పాటూరు సుబ్బారామయ్యగారిమీద వారు తమ పత్రికయందు కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకముగ వ్రాసినారని, వారిమీద డిసిప్లినరి చర్య తీసుకొనబడెను. వారు తిరుగ తే 29-5-37 దిన నెల్లూరుప్రాపరు జిల్లాసభ్యత్వపు ఎన్నికలలో ఓటుయిచ్చు అధికారము మీరు కలుగచేసినట్లును, వారు బహిరంగముగ పోలింగుఆఫీసరు అభ్యర్థులలో నొకరగు ఇంద్రగంటి వెంకట సుబ్రహ్మణ్యంగారి సమక్షమున సుబ్రహ్మణ్యంగారికి ఓటుయిచ్చినట్లు తెలియుచున్నది.

డిసిప్లినరిచర్య తీసుకొనుటకు జిల్లాసంఘమునకు అధికారమున్నదా? డిసిప్లినరిచర్య తీసుకొనబడెనని వారికి తెలియచేసినారా? డిసిప్లినరిచర్య తీసుకొనవలసినంతటి ద్రోహము వారుచేసినారా? చర్య తీసుకొనుటకు ముందు వారికీ విషయము తెలిపి వారి సంజాయిషీ కోరినారా? ఏసభలో చర్య తీసుకొనబడినదో ఆసభయొక్క అజెండా ను వారికి అందచేసినారా? అజెండాలో నుండిన తీర్మానమా, లేక ఆగంతుకముగ సభ్యులు తెచ్చినదా? డిసిప్లినరి చర్యతీసుకొనబడిన తర్వాత వారికి సభ్యత్వమును పునరుద్ధరింపజేసి ఓటింగు హక్కు యిచ్చుటకు మీకు అధికారముగలదా? యీవిషయమును రాష్ట్రసంఘమువారి కేప్పుడైన యెరుకపరచినారా? దయచేసి యీ విషయములన్నిటికిని తగుసమాధానములు పత్రికాముఖమున తెలుప గోరుచున్నాను.

—వె. లక్ష్మయ్య

నెల్లూరుజిల్లా కాంగ్రెసు సివికుబోర్డు కార్యదర్శిగారికి:—

దక్షిణజిల్లాబోర్డు కాంగ్రెసుసభ్యులు శ్రీ అత్తికరపు వెంకట్రామరెడ్డిగారును, శ్రీముంగమూరు విశ్వనాథరావుగారును, ఉత్తరబోర్డు వైస్‌ప్రెసిడెంటుగు చెంచయ్యనాయుడుగారును, నెల్లూరు, ఉదయగిరి తాలూకాలలో గవర్నమెంటువారిచే నేర్పరుపబడిన కాలోనేషన్ కమిటీలలో సభ్యత్వమును అంగీకరించినట్లు పత్రికలలో ప్రకటింపబడినవి. ఐని యదార్థ్యమును వెంటనే కనుగొని తగుచర్య తీసుకొనుటకై త్వరలో సివికుబోర్డును సమావేశపరుప గోరుచున్నాను.

నెల్లూరు 6-5-37 } వేమూరు లక్ష్మయ్య సివికుబోర్డు సభ్యుడు.

8-5-37 మొదలు 8-6-37 వరకు యీ...
పంపబడును. అటుపైగా డబ్బి 1కి 5-7-0 ...
పంపెదము. మాకు కొందరు గొప్పవ...
కొంగవుత్తరము వ్రాసి నమ్మి ఔషధ...
తిర్వాతను తెప్పించుకొనుచున్నారు. అం...
ముందుగా సగము పైకము పంపువారలకు మారిష్యా మధము పంపబడును. దీనిని సేవించి గుణముకాలేదని నిరూపించువారలకు పీటికరీదు ఖండితముగా తిరిగిపంపబడును.

"సర్వమేహరోగ విధ్వంసిని"

22 మేహరోగములకు దివ్యౌషధసిద్ధౌషధరాజము డబ్బి 1 కి 2-8-0. తపాలాచార్జి వగైరా 0-7-0. యిందున రసవిషాదులు కలియలేదు. విశేషమైన పథ్యములేదు. దీనిని సేవించిన కలుగు గుణముల వివరములు:— అనేక కారణములచేత శుక్లనష్టము నరములకు బలములేక లేపనశక్తి లేకపోవుట, గుల్మము, శూలలు, వాతము, కీళ్లుపట్లు నొప్పులు, వాపులు కందమాల, గ్రంధి, ముక్కు తినిపోవుట, దుర్వాసనగ్రంధి, పొక్కుపొడలు, గజ్జి, కరమేహము కాళుపొడలు, తిమ్మిర్లు, సవ్వాయి, కొరుకు, తెల్లిలు, దినములు గడచిన బట్టంటు, ఎరుపు, పసిమి, మురుకు, గుంటపుండ్లు, రణములు, లింగకురుపు, చిట్లుపిరంగి, బల్లలు, మరుగుస్థలమునందు స్త్రీలకు రణములు రాయి అడ్డగింపు, వ్రేలియందు రణములు, దేహమద్యాంతము వాపులు, రొమ్ముకాళ్లు, వీటిఅన్నిటిని పోగొట్టి యింద్రియమును గట్టిపరచి లేపనశక్తి అధికమిచ్చి చెడినరక్తమును శుద్ధిపరచి జనులు ఆశ్చర్యపడునట్లు దేహమున కొకవిధమైన కాంతినిచ్చును. పత్రములు బహిరవాస్యముగా పుంచబడును.

శ్రీ వీరబ్రహ్మం వైద్యశాల,
మత్తేరిమిట్ట, తడపోస్టు, నెల్లూరుజిల్లా.

డాక్టరు కె. రామయ్యశాస్త్రిగారి
బిడ్డల లీవర్ అండ్ స్ప్లీన్ వ్యాధినివారిణి
(బిడ్డల పాలిటి వరప్రసాదిని)

సర్టిఫికేటు:—

డాక్టరు కే. రామయ్యశాస్త్రిగారు నా రెండవ కుమారుడు 8 నెలల బిడ్డకు వచ్చిన లీవరు వ్యాధిని సంపూర్ణముగ 15 రోజులలో నివారణచేసెను. ఇప్పుడు బిడ్డ సుఖముగ నున్నాడు. ఈ వ్యాధిని నివారించుటలో కె. రామయ్యశాస్త్రిగారు నిపుణులని ధృఢముగ చెప్పగలను.

కే. రామయ్యశాస్త్రి & సన్స్
గ్రోంపరూపారివీధి, నెల్లూరు.

మొదలి లక్ష్మీనరసయ్య బి.ఎ.బి.ఎల్.
జిల్లాబోర్డు ప్లీడరు, నెల్లూరు.

# మనలో మాటలు.

నిర్మొగమాటి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘంవారు దేశంలో ప్రజలకు కొత్త ఉపుకొల్పించడానికిన్నీ, ఉన్న ఈ సంపత్తగ్గించడానికిన్నీ, తాము స్వయంగా ప్రచారకుల తయారుచేసి నాలుగుమూలలా విప్పంటించాలనుకుండగా అది తమ చేతగాకపోతే రంగాగారు నాలుగు సంవత్సరాలుగా వేసవిలో రైతాంగ విద్యాలయాన్ని పెట్టి నాలుమూలలనుండి యువకబృందాన్ని పట్టుకొచ్చి వాళ్ళని చాది, కాచి, వడ్డకట్టి ఆంధ్రదేశంమీద వదల్లుతుంటే వేలకొలది ప్రజల ధనాన్ని ఖర్చుకొచ్చి విశాఖపట్టణం మొదలు మద్రాసువరకూ ఎన్నోవిధాల సద్వినియోగంచేసే సాంబమూర్తి సంఘంవారు "ఇదిగో నాయనా! యీనాల్గుపావులు(గ్రాంటు)" అని ఎప్పుడైనా అన్నారా? అనలేదుగదా! ధనం సంగతి అలావుంచి నల్లురు కుర్రాళ్లను పంపాము వాళ్లకు కొంచెం తర్ఫీదు యిచ్చి పంపమనన్నా కోరారా? కోరలేదుగదా! పోనీ దేశంలో ఉండే యువకబృందం వెళ్లి కొంచెం చదువుకొని పల్లెటూళ్లమీద పడమని పత్రికాముఖంగానైనా రెండుముక్కలువ్రాసి యువకులను తెగ్గొట్టారా? తెగ్గొట్టలేదుగదా? పోనీ రైతాంగవిద్యాలయం చేసే కృషినైనా కొన్నైనా ఆపేశారా ?

ఒకరొకరు వ్యక్తిద్వేషాలతో కుంగిపోయే ఆంధ్రదేశంకాబట్టి సరిపోయిందిగాని యితరమైతే యీలాంటి చచ్చుతనపడలుబడి చనిపోవడానికి సిద్ధపడుండే రాష్ట్రసంఘాన్ని యింకా ప్రాణంతో పెడతారా ?

* * *

పోనీ రంగా అంటే మొట్టమొదటే ప్రకాశం పంతుల్లాంటి పెద్దల యిష్టంలేని కార్యాలైన జమీందార్లమీద దండెత్తేంతటి అవిచారకార్యాలు తలపెట్టాడు కాబట్టి ఆయన తలపెట్టే కార్యాలు ఎంత అవసరమైనవైనా, ఎంతనిర్దుష్టమైనవి అయినా, వాటివిషయంలో ఒక కంటి కన్ను వేసిఉండాలసిందే! పోనీ—హిందూదేశంలో మరెక్కడ తలపెట్టని కొత్తపట్నపు ఆర్థికరాజకీయపాఠశాల, ఆంధ్రయువకబృందపు కృషినైనా చూచి, ఆశీర్వదించి, ప్రోత్సహించారా చెప్పండి ? నైవర్—ఎమీలేదు.

* * *

నెల్లూరు కాంగ్రెసు ప్రెసిడెంటున్నూ, ఎం. యల్. ఏ. ఓరుగంటి వెంకటసుబ్బయ్యంతటి పెద్దవాడుకూడ కాంగ్రెసు సంఘ సభ్యుడుగా రావడానికి ఇంద్రగంటి సుబ్రహ్మణ్యంలాంటి సాధారణ పలుకుబడికూడాలేని ఒక వ్యక్తితో ఎలెక్షనులో చిక్కొని చచ్చిచెడి కాయంగల విన్నపములని ఒక ఓటుతో గెల్చాడంటే నెల్లూరు కాంగ్రెసుసంఘం ఎంత ఉన్నతస్థితిలో ఉందో కనుక్కోండి. నిజంగా సుబ్బన్న ఓడడంకూడా చాలా అవసరంకూడానేమో. యిది బాగుపడాలంటే సుబ్బన్నగారి స్వయంకృతాపరాధమే ఈ గతికి తెచ్చింది. రేపటి ఎన్నికల్లోనైనా మేలుకొని సంఘాన్ని నిర్దుష్టం చేయండి. కలుపు గాదాము మొగమోటం లేకుండా పెరికివేయండి. లేదా—గోతి సిద్ధంగా ఉందని తెలుసుకోండి.

* * *

కృష్ణాజిల్లా కాంగ్రెసు ఓటమి కనుక్కోకుండా [illegible] గారు ఎమైంది? [illegible] రైటుకు రాలేదే? ఈఓటమికి కారణం కాంగ్రెసువారు ఒకర్ని గానకుండా ఒకరు జమీందార్ల పొత్తు గుడవడం, వారిధనాన్ని పద్వినియోగాల క్రింద వినియోగించడం, ఒక జమీందార్ను కొట్టి దానికి మరొకజమీందారు చంకెక్కడం, యీలాటి అనాలోచిత కార్యాలే ఈగతికి తెచ్చాయి. ఇంతటనైనా కాంగ్రెసుపెద్దలు మేలుకొని, జమీన్ రైతు వర్గాన్ని ఏకంచేసి దాన్ని ముందు పెట్టుకొని దానికి అండగా కాంగ్రెసు కార్యక్రమం నడిపించడంటే అప్పుడొక దృఢమైన స్థానం దొరుకుతుంది. జమీందారొక్కరూ కూడ కాంగ్రెసుతో చేతులుకలపటానికి రానప్పుడెందుకీ వ్యామోహం కాంగ్రెసువారికి? ఇది త్రెంచాలి. జమీన్ రైతు ఉద్యమాన్ని ఫుల్ స్పీడ్‌లో నడపాలి. ఇదే దీని ముఖ్యసూత్రం. రైతుసంఘం ఒకటుండే దానిద్వారా చేయకూడదా? [illegible] రమో? రైతుసంఘం ఉండేది [illegible] కాని దాని పుట్టుకనాడే చల్లపల్లి మైలసోకింది. దాన్ని యింతమాత్రంలో ఆమైల పోగొట్టడానికి వీల్లేదు.

# కారణమేమిటన్నా చెప్పగలరా?

(కబుర్లరాయుడు.)

నక్కావారుగారు, అల్లూర్తివారు, పైడాపురం గారు, 27 తేది రైతుసభలకు తొంగైనాచూడక 30 తేది కాన్ఫెరెన్సు మీటింగుకు మాత్రం రాబ్బాయి హాజరై చేతులెట్టుకోవటానికి, రాజాసమస్యలమీద తప్ప రైతుసమస్యలమీదంత వీరికి యిష్టంలేదనే దానికంటే కారణం ఎవరన్నా చెప్పగలరా?

* * *

పాదిలి కాన్ఫరెన్సుకు రైతులకెవ్వర్ని రానీవద్దని ఎస్టేటువారు కరణాలందరికి తాకీదులు వ్రాశారనడానికి కారణం చెప్పగలరుగాని ఆ జమ్మిరి జిల్లాబోర్డుమెంబరు, రైతునాయకుడు, వెంకటసర్సపనాయుడుగారి అల్లుడు, పాదిలి చక్రవర్తి, అయ్యినాకికేని సర్సయ్యగారు తామ రైతుగాఉండి తామకూడ రైతుసభకు హాజరై యితర్లను రావద్దని యింటింటా ప్రచారంచేయడానికి కారణం ఎవరన్నా చెప్పగలరా?

హైకోర్టు తీర్పు.

## జమీందారీ ఉమ్మడి పొరంబోకులు

జమీందారువికావు.

పిఠాపురం యెస్టేటులోని కొన్ని పొరంబోకు భూములను జిల్లాకలెక్టరు డి. పి. డబ్లువారికి, నైర్మేకంచేసేవారికి ట్రాన్సుఫరు చేశాడట.

దానిపై రాజాగారు ఆపొరంబోకులుకూడ తమవేనని దావా తెచ్చారు. చివరకు హైకోర్టు సదరుభూములు ప్రజల ఉమ్మడిపొరంబోకులనియు, అందుచే ఆభూములు జమీందారీలోనే యున్నను అవి జమీందారువి కావనియు తీర్పు చెప్పిరట.

ఈలాంటి విషయాల్లో ఎన్నిటో ప్రజలు నష్టపడిపోతున్నారు. హైకోర్టు కెక్కాలంటే కూటికిలేని పేదరైతులకు సాధ్యమా?

# తూర్పుగోదావరి జిల్లా రైతుసంఘ సమావేశము.

మంత్రివర్గపు రెమిషన్ పద్ధతి నిరసింపబడుట.

30 తేది ఉదయం రాజమండ్రిలో జిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకసంఘ సభ్యులు సమావేశమై ఈదిగువ తీర్మానములు గావించిరి.

(1) సభ్యత్వరుసుము సం॥ 1 కి అణానిర్ణయించి, అందు అర్ధణా జిల్లాసంఘమునకు ఒక కాని తాలూకా ఫిర్కాసంఘములకు, ఒక కాని గ్రామసంఘమునకు చెందవలెను. రాష్ట్రసంఘమునకు అనుబంధరుసుము జిల్లాసంఘమే చెల్లింపవలెను?

(2) గ్రామఫిర్కా తాలూకాసంఘములు త్వరలో స్థాపించవలెను. ధనవస్తురూపకముగా విరాళములొసగి రైతుపుద్యమాభివృద్ధికై జిల్లా రైతుసోదరులు తోడ్పడవలెను.

(3) సంఘాభివృద్ధికై ప్రతికార్యనిర్వాహకసంఘసభ్యుడు ఆగస్టు 1 వ తేదీలోగా కనీసము వేయిమంది సభ్యులను చేర్పించవలెనని కోరిరి.

(4) వాహిని, జమీన్ రైతు, ప్రజాబంధు, ఆంధ్రపత్రిక, మొదలగు పత్రికలను గెజిట్లను తెప్పించవలెను.

(5) కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల తరపున ఢిల్లీ శాసనసభాభ్యర్థిగా నుండి రాజీనామా నివ్వనున్న శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుగారి స్థానమునకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధానకార్యదర్శియగు శ్రీయుత కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారిని నిలుపవలసినదిగా యీ సంఘమువారు కాంగ్రెసుపార్లమెంటరీ బోర్డు వారికి సూచించిరి.

(6) అకాలవర్షములచే నష్టము గలిగిన పైరు పన్నుకు రైతులనుండి అర్జీలు అవసరములేకుండగనే పూర్తిగా రిమిషన్ ప్రభుత్వమువారు యివ్వవలెను.

(7) కొత్తదంపకు ఎ 1 కి రు 25 లు 5 సం॥ నుండి సాగుచేస్తూయున్న దానికి ఎ1 కి రు 12½ లు పల్లంగా మార్చుటకు నజరానా చెల్లించవలసినపద్ధతిని ప్రభుత్వమును కోరిరి.

(8) ఎకరమునకు అధమం 20 కుంచలు పండిన చేనుకు రిమిషన్ యివ్వ నవసరములేదనియున్న గవర్నమెంటువారి జి. ఓ. రైతులకు చాల నష్టదాయకమని దానిని కనీసము 100 కుంచల వరకైనను హెచ్చించవలెను.

(9) ఇరిగేషను ఎడ్వయిజరీబోర్డు మెంబర్లను కలెక్టరుగారు నామినేటుచేయుపద్ధతి మానివేసి రైతుసంఘమువారెన్నుకొనిన రైతుసంఘసభ్యులనే నియమించవలెను.

(10) భూమిశిస్తు విధానముగూర్చి విచారించుటకు మద్రాసు ప్రభుత్వమువారిచే ఏర్పరుపబడబోవు ఉపసంఘములో రైతుసంఘముల సలహాపై రైతుసంఘసభ్యులనే ప్రభుత్వమువారు నియమించవలెనని కోరుచున్నారు.

(11) ప్రస్తుతము మంత్రివర్గము చేయుచున్న తాత్కాలికపు పన్నుతగ్గింపు ప్రయత్నములను రాజ్యాంగవిధానము యెడల విముఖులుగానున్న రైతులను తాసగించి తమవైపునకు త్రిప్పుకొనుటకు ఉన్నన పన్నుగదమాత్రమేగాని రైతులకెంతమాత్రము లాభములేదనియు, యీనాధ్య నిర్ణయించిన హెచ్చుతీర్వలున్న గవర్నమెంటు పన్నువున్నా ముందు తీసివేసి పిమ్మట 30 ం/ం కు తక్కువగాకుండా శాశ్వతంగా తగ్గించినప్పుడే రైతులకు పన్నులభారము కొంతవరకు తగ్గునని ఈసభవారు అభిప్రాయపడుచున్నారు.

తూర్పుగోదావరిజిల్లా రైతుమహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శి కోటిపల్లిలో వున్న గవర్నమెంటు బంగళా యిద్దరు యం. యల్. ఏ. లకు ఒక యం. యల్. సి కి 15 లగాయితు 17 వరకు ఉండుటకు అనుమతి యిమ్మని జిల్లాకలెక్టరుగారికి దరఖాస్తుపెట్టగా అంగీకరించినట్టుల తూర్పుగోదావరి కలెక్టరుగారు 21-4-37 న ఆర్డరుచేయుట ఇంగ్లీషు హెడ్‌గుమస్తా 23-4-37 తేదిని సంతకము చేయుట డిస్పేచ్ గుమస్తా 26-4-37 ని పంపించుటచూడ రైతులయెడల గవర్నమెంటు ఉద్యోగస్థులు చూపుచున్న నిర్లక్ష్యభావము వెల్లడిచేయుచున్నదిగావున పైగవర్నమెంటు ఉద్యోగస్థుల నిర్లక్ష్యభావమును ఈసంఘమువారు తీవ్రముగా ఖండించుచున్నారు.

(12) ఈసంఘమునకు సంబంధించిన వుత్తరప్రత్యుత్తరములు యీ దిగువ అడ్రసుకు జరుపవలెను.

కొరపాటి పట్టాభిరామయ్య
ప్రధానకార్యదర్శి
తూర్పు గోదావరిజిల్లా రైతుసంఘము
9/157 ఆర్యాపురం
రాజమండ్రి

# శివిల్‌కోర్టు మహామంత్రం.

టి. యస్. రావు.

అస్యశ్రీ సివిల్‌కోర్టు మహామంత్రస్య ప్లీడరు ఋషిః, కోర్టు చందః, మునసబు దేవత, ఋణం బీజం, వ్యాజ్యం కీలకం, సాయమం శక్తిః, సివిల్‌కోర్టు ప్రసాద సిద్ధ్యర్థే దివాలా నిమిత్తం జపే వినియోగః—ప్లైంటు అంగుష్టాభ్యాన్నమః, ప్రతివాదినోటీసు తర్జనీభ్యాన్నమః, ఆన్సర్ మధ్యమాభ్యాన్నమః, అఫిడవిట్ అనామకాభ్యాన్నమః, సారాంశం కరతలకరపృష్టాభ్యాన్నమః, తీర్పు దిగ్బంధః—ఇందు ధ్యానం:—ఫ్లాటుఫార్ల్మీ భోజనం, చెట్లక్రింద పండడం, వాయిదాలు వెయ్యడం, తిరిగి తిరిగి పోవడం, సాక్షులను పిలవడం, విచారణకావడం, డిఫెన్సుకావడం, అమీనా జప్తికిరావడం, యిండ్లు వేలంవేయడం, ప్లీడర్ గారికి మొక్కడం, యిందుకు మూలమంత్రం దుంపతెగడం—ఇతి అష్టోత్తర మంత్రజపం కృత్వా—ఋణవిమోచనమస్తు—డిక్రీహోం దినవారికి తర్పణమస్తు:—

# నెల్లూరుబోర్డు ప్రెసిడెంటుగారికి

వెంకటగిరి రివర్ సైడ్ బాలికా పాఠశాల విషయం భరింపరానంత దుస్థితిలో వుంది. యువకులను గాకుండా వయోవృద్ధులను, జ్ఞానవృద్ధులను ప్రధానోపాధ్యాయులుగావుంచి పాఠశాలవున్నతికి సాయపడవలసిన. ఇప్పు[illegible]దేవాడ పనికిరాడంటారేమో? ఆ మంచిచెడ్డల విమర్శన మాకెందుకు? అవసరమైతే అర్హులను మీరే జూచుకోండి. మాకు కావలసింది పాఠశాలాభివృద్ధిగాని అన్యంగాదు.

సెలవు
—పౌరుడు.

## రాపూరు రైతు సభా తీర్మానాలు.

27-4-37 తేది శ్రీ శాస్త్రుల కోటిరెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగిన రాపూరు తాలూకా రైతుమహాసభ తీర్మానాల సారాంశం.—

(1) అడవులు నిర్మూలము చేసినందువల్ల రైతు పశువులకు మేత సరిపడి లేకుండుటచేత మేపు కాలువలు అడవులలో గడ్డి అంతయు రైతు స్వతంత్రంగా కోసుకొని తోలుకొనుటకు వీలుకల్పించవలసినదిగాను పశువులకు 0-4-0 ల కన్నా, గొర్రె మేకలకు 0-1-0 కన్నా మించని విధంగా పుల్లరి ఉండవలసినట్లున్నా ప్రభుత్వము వారిని, శాసనసభ్యులను కోరవలసినదిగాను న్నా,

(2) రాపూరు తాలూకా ఆర్థిక ప్రతిష్ఠను హెచ్చించుటకు గూడూరు రాపూరు రోడ్డును కడప జిల్లాకుగూడ పొడిగించమని ప్రభుత్వాన్ని కోరవలసిందిగానున్నా,

(3) కడిమరమ్మతులు రైతులకు సాధ్యపడని చోట్ల ప్రభుత్వమే చేయవలసిందిగాను,

(4) మాగాణితోపాటు మెట్టలకుగూడ రిమీషను యివ్వవలసినదిగాను,

(5) తాలూకా సెంటరులో హైస్కూలు స్థాపించమని, వెంటనే మిడిల్‌స్కూలైనా జిల్లా బోర్డువారు పెట్టమనిన్నీ—

(6) వార్మలోవాటరు రేటును తీసివేసి పాత పద్ధతిప్రకారమే నీటితీరువ వుండవలసినదనీ,

(7) పట్టాభూములను పశువుల మేతక్రింద ఉపయోగించుకొన్న చోట్ల 0-2-0 లకు మించని రేటునిస్తును విధించమనీ,

(8) తుంగభద్రా ప్రాజెక్టుస్కీములో నెల్లూరుజిల్లానుకేర్చి రాపూరుతాలూకాకుగూడ పారుదల యివ్వమనీ,

(9) వెంకటగిరి రాపూరురోడ్డును, దేవపూడి సైదాపురం రోడ్డును, తక్షణం పూర్తిచేయించవలసినదిగాను, రాపూరు పెనుబర్తి రోడ్డును యీ సంవత్సరమే కంకరవేసి జిల్లాబోర్డువారు పూర్తి చేయవలసిందనీ,

(10) పొదలకూరు రాపూరురోడ్డుకు కండ్లేటివద్ద జిల్లాబోర్డువారు బ్రిడ్జీ కట్టమనీ,

(11) బండిలదొడ్ల రేట్లు పశువులకు 0-4-0 లు, దూడలకు 0-1-0, తక్కినజాతువులకు పీటికనుగుణ్యముగా తగ్గించమనీ,

(12) ఎలెక్షను అనంతరం వెంకటగిరి రైతులు ఓట్లుయివ్వలేదని సకలబాధలు పెట్టుచున్న వెంకటగిరి ఎస్టేటువారిచర్యను గర్హిస్తున్నామనీ,

(13) గృహపరిశ్రమల్లో చేరిన ఖద్దరు ఉత్పత్తి హెచ్చించుటకు యీతాలూకాలో ప్రత్తిపంటను ప్రోత్సహించుటను కొంతకాలం ప్రత్తివేసిన భూములకు శిస్తు మాఫీచేయమనీ,

(14) దేశాభివృద్ధికి, రైతు క్షేమానికి, ప్రజా స్వాతంత్ర్యానికి అడ్డుతగులుచున్న జమీందారీపద్ధతి తొలగించమనీ,

(15) పాస్టు పచారుకీ పుల్లరి యీ 1.కి 0-1-0 ప మించకూడదనీ,

(16) క్రొత్తకాలువ గాబట్టి గ్రామకునీటి ప్రాముఖ్యం హెచ్చించుటకే చెరువు బావులు త్రవ్వించమనీ,

(17) మెజార్టీ కాంగ్రెసుసభ్యుల అభిప్రాయాన్ని ...ంచి, శాసనసభనుగూడ పిల్వకుండా నడమంత్రపుమంత్రుల నియమించిన గవ

## సోషలిజమంటే ఏమి?

కొత్తపట్నంలో 1 తేది సాయంకాలం ఆర్థిక రాజకీయపాఠశాల ప్రారంభోత్సవమున ఎ. కె. పిళ్లైగారు ఈ క్రింది విధముగా చెప్పిరి.

"సోషలిజము అనగా యేమో తెలియకుండ పలువురు దాని విరసించెదరు. సోషలిజమనగా ప్రతివానికి తిన తిండి, కట్ట బట్ట, ఉండ నిల్లు ధర్మముగా గాక జన్మహక్కుగా పొసంగబడవలెను. అందరుప్రజలకు తగినంత ఉత్పత్తి చేయవలెను. ఈపద్ధతియందు అందరు సంతృప్తిపడగలరు. దీని కొరకు ఆర్థికవిధానము గలదు.

సోషలిస్టు పరిపాలనయందు సమర్థులగువారందరు పనిచేయవలెను. అందరికీ వారివారి అవసరములబట్టి ప్రతిఫల మొసంగబడును. పనివాండ్రకు మాత్రమే రాజకీయ హక్కులుండును. ఇందు ధనికులు సోమరులను సోమరులను సౌభాగ్యమనుండదు. యజమాని నౌకరను తేడలుండవు. ఒకరు వేరొకరిని ఆర్థికముగాని, రాజకీయముగాని బానిసగ నుంచ వీలులేదు." ———

## జమీందారు చిత్తవృత్తియే ఆయన ధర్మశాస్త్రము.

### రైతువిజయము రైతుసంఘ భావము మీదనే కలదు.

గత నెల 27 తేదిజరిగిన ఎలమర్రు ఎస్టేటు రైతుల మహాసభయందు ఆహ్వాన సంఘాధ్యక్షులు యలమంచిలి తిరుమలరావుగారు తన ఉపన్యాసమందిటుల తెలిపిరి.

రైత్వారీరైతులకన్న జమీందారీ రైతులు జమీందారీరైతులు ఎన్నియో కష్టములమధ్య జీవింపవలసియున్నది. జమీందారు చిత్తవృత్తియే ఆయన ధర్మశాస్త్రము. ఎన్నియో చిత్రవిధముల రైతుంపన్నులను హెచ్చించి జమీందారు ధర్మశాస్త్రము ప్రకారము వసూలుచేయవలసిన పన్నుకంటె చాలహెచ్చుగా ప్రతిరైతు దగ్గరనుండి ప్రతిఎకరమునుండి వసూలుచేయుచున్నారు.

ఎవరిబాధలను వారు స్వంతముగా ఆలోచించుకొనుటమాని సంఘములుగా ఏర్పడి ధర్మనిధులను ఏర్పాటుచేసి వానిమూలముగా రైతులకు కలుగుచున్న అక్రమములను, పంచాయితీలలోను, తప్పనిచో కోర్టులలోను పరిష్కరించుకొనుటకు ప్రారంభించినచో జమీన్‌రైతుల బాధలుత్వరలో తీరును.

జమీన్‌రైతు సంఘములను గొప్పబలముకల సంస్థలుగా చేసినచో తమంత తామే రైతుల న్యాయములగు కోరికలను అన్నిటిని జమీందారులు అంగీకరించి పరిష్కార్చుటకు పూనుకొందురు. విజయమంతయు రైతు సంఘీభావముమీదనే కలదు. ———

క్ష్మయ్యగారి చర్యను, మంత్రులచర్యను గర్హిస్తున్నామనీ,

(18) ప్రభుత్వం హామీయివ్వనందున కాంగ్రెసుపార్టీవారు మంత్రిపదవుల నిరాకరించినందుకు వారిని వారినాయకులను రాజగోపాలాచారిని అభినందిస్తున్నామనీ,

(19) తిరుగా యెలెక్షను పెడితే యిప్పటికంటె ద్విగుణీకృతంగా ఓటర్లు కాంగ్రెసుకు అండగా ఉంటామనీ

తీర్మానములు గావించిరి.

## రాజుగారి పట్టాభిషేక మహోత్సవము.

### నెల్లూరులో యేర్పాట్లు.

శ్రీ ఆరవజార్జి సార్వభౌముని పట్టాభిషేక మహోత్సవ సందర్భమున నెల్లూరులో 12-5-37 బుధవారం జరుగనున్న క్రింద నుదహరించిన వేడుకల చూచుటకు దయచేయ ఆహ్వానసంఘసభ్యులు అర్థించుచున్నారు.

| | |
|---|---|
| ఉ॥ 7-30 గం॥ | అలంకరించబడిన దర్గామిట్టలో పోలీసు కవాతు. |
| ,, 9 ,, | హిందూ మహమ్మదీయ క్రైస్తవ ఆలయములలో వందన సమర్పణము నెల్లూరుచర్చిలో అఫిషియల్ గర్నమెంటు ద్వారా సేవను సర్వీసు జరుపబడును. అన్నిజాతులవారురావచ్చును. |
| ,, 11 ,, | శ్రీ వెంకటగిరి మహారాజా గారి కళాశాల మైదానములో పేదలకన్నదానము. |
| సా॥ 4 గం॥ | నుండి 6 వరకు అన్ని జాతుల బాలబాలికలకు అల్పాహారము |
| ,, 6—15 | శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారి పురమందిరమున మహాసభ. |
| రాత్రి 8 గం॥ | నుండి 12 వరకు 3000 విద్యుద్దీపములతో రమ్యముగ అలంకరింపబడిన దర్గామిట్ట మైదానములో ఆటపాటలు, వినోదములు, రేడియో, బాణసంచా, కుస్తీలు, కత్తిసాములు సంగీత కచ్చేరీలు. |

ఆహ్వానసంఘము.

———

వైజ్ఞానికులు యింతవరకును వస్తువులు వేడివలన వృద్ధిని చలివలన తగ్గిపోవుటను కనిపెట్టియుండిరి. దీనిని మనుష్యులయందును ప్రయోగించ ఇప్పుడు మనుష్యులుకూడ ఉష్ణశీతలములవలన మార్పులను పొందుదురని తేల్చియున్నారు.

20-పేజి 3-వ కాలం కొరకు.

కెనాల్ వగైరా నూతన ఆయకట్టు భూములకు నవంబరు 10 వరకు మాత్రమే నీరు సప్లయిచేయుటచే రైతులకు చాల నష్టదాయకమగుటచేత పాతపాగులతోపాటు నీరు సప్లయి చేయవలసినదనియు ప్రస్తుత డెల్టా పరిస్థితులలో అట్టి నీటిసప్లయి చాలదని తోచేయుడల కృష్ణా వరద రోజులలో అవసరంగా సముద్రంపాలగుచున్న నీటిని అవసరము వచ్చినపుడు తీసికొనుటకు వీలగువిధముగ నిలువచేయుటకు తగు స్కీమును వెంటనే ఆలోచించి అమలుకు తేవలయునని ప్రభుత్వమువారిని కోరిరి. (7) కృష్ణాడెల్టాలో నూతనముగ సాగుకువచ్చు భూములకు ఒక రూపాయి చొప్పున ప్రతిసంవత్సరము ఒక్కొక్క రూపాయవంతున పూర్తికోటు వచ్చువరకును అధనం చేయుచుండవలెను. (8) ఈ సర్వే విషయములో రైతులు, సంఘాలు జాగ్రత్తగ యుండవలెను. (9) ప్రభుత్వము పంటకాలవలతోపాటు మురుగునీటి కాల్వలను కూడా త్రవ్వించవలెను. (10) ప్రతి గ్రామమునకు యిరిగేషన్ పంచాయితీలను రైతుసంఘాలు ఏర్పాటు చేయవలెను.

(11) గుండేటికి 50 అడుగుల దూరములో వుండు రైతులభూములను కంపెన్సేషను యివ్వకుండా బంజరుగా వుంచుమని ప్రభుత్వంవారు కోరుట అన్యాయము (12) కాలువక్రింది ధనవంతులు జమీందారులు తీరున క్రమానుగతముగ వసూలు జరిగేవరకు భూములను పల్లపుసాగుచేయకుండాగున చేయవలసినదిగ దివితాలూకా స్థాయి సంఘమువారు కోరిరి. (13) ఈస్టుబ్యాంకు కెనాల్ ప్రక్క ఆయకట్టులో చేరనిభూములు మెరకపల్లము మైరకు పనికిరాకుండాపోవును. గనుక అట్టి భూములలో తోటసైన్లు వేసికొనుటకు వలయు నీటిసప్లయికి ప్రత్యేక తూములు ప్రభుత్వమువారు ఏర్పాటు చేయవలెనని తీర్మానించిరి.

———

ప్రపంచములో భర్తలు భార్యలను అమ్ముకొనే విషయము మాత్రము యింతవరకు తెలిసియున్నది. కాని యిప్పుడు మలయాద్వీపములోని పాటంగు గ్రామములో స్త్రీలు తమ భర్తలు అమ్ముకొనుచున్నట్లు తెలియుచున్నది. అందమైన యువకుని వెల ఇరువది పౌనులవరకు ఉన్నది. అప్పుడు భర్త భార్యకు దాసుడై యుండవలయును.




నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు

చిన్న బజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కిమలముతో నగలు తయారుచేసియివ్వబడును.



DENTAL HOSPITAL

Trunk Road, Nellore.

దంత చికిత్సాలయము

ట్రంకురోడ్డు, నెల్లూరు.

పండ్లు వదనసౌందర్యమునకు ముఖ్యమైనవి. కానసుభ్రముగా నుంచుకొనుట, పండ్లను పరీక్షించుటకును, శుభ్రపరచుటకును, క్రొత్త పండ్లుకట్టుటకును, వివిధమైన పల్లినొప్పులను కుదుర్చుటకును ప్రఖ్యాతిచెందినవారు.

సలహాయిచ్చు కాలము:— ఉదయం 7-30 నుండి సా॥ 5-30 వరకు

డాక్టర్ ఎ. తంబూ, పండ్లవైద్యులు.

# జమీందారుల ఆదాయముపై పన్ను విధింపవలెను.

—[*]—

ఒక విలేఖరి.

జమీందారులు రైతులనుండి ఎక్కువశిస్తులను వసూలుచేసుకొని భోగములలో మునిగితేలుచు దుర్వ్యయమును లొనర్చుచున్నారు. కష్టపడి చెమటూడ్చి సంపాదించిన రైతు పన్నులక్రింద తన సర్వస్వమును అర్పించుకొని తినటానికి కష్టగుర్త చాలినంతలేక అల్లాడుచు కృశించిపోవుచున్నారు. రైతులకిష్టమును తోలుపలయున్న భూమిశిస్తులు తగ్గవలయును. జమీందారీ ప్రదేశములలోని భూములకు వ్యవసాయముచేయు రైతే హక్కుదారుడని శిస్తుసమాత్రమే జమీందారు హక్కుదారుడనియు ప్రభుత్వ ప్రత్తిసపులు వెలువడవలెను. ఈ విషయమై పత్రికలో ప్రచురించబడిన ఆంధ్ర రాష్ట్రీయ విఖ్యాతపురుషుడగు డాక్టర్ [illegible] గారి లేఖ యొక్క సారాంశము క్రింద పొందుపరచుచున్నాము.

[illegible]

## జమీందారులపై పన్ను విధించవలెను.

[illegible]

## పన్ను యెట్లు విధింపవలయును.

[illegible]

## రాష్ట్ర పరిపాలనమున ఈపన్ను విధింపవచ్చును.

[illegible]

## పన్ను ఎంతవిధించవలెను.

[illegible]

## పన్నులు తగ్గించవలసినదెట్లు ?

[illegible]


National Indian Life Insurance Co. Ltd

Managing Agents:— MARTIN & CO., 12, Mission Row, CLACUTTA.

ERSULT OF 1935 VALUATION.

Reversionery Bonus of Rs. 62—8 per Rs. 1,000 for the Quinquennium 1930—34.

On all with Profit Policies in full force on 31st December, 1934

INTERIM BONUSES ALSO DECLARED.

In thirty years of efficient and honest service of the Company has attained an outstanding position amongst Insurance Companies in India.

Total Assurances in force about Rs. 2,00,00,000

Annual Premium Income over Rs. 10,00,000

YOUR future is SAFE with the

*National Indian Life Insurance Co., Ltd.,*

For particulars apply:—

T. V. RAGHAVIAH

*Secretary.*

(Madras Branch Including Niatve States

334, Thambuchetty St., MADRAS.


# బొంబాయి మంత్రులకు నల్లజండాలు.

[illegible]

# తాత్కాలిక మంత్రుల బూటకపు ఎత్తులు

## ఎంత పెద్ద కార్యవిధానం చూపినా ప్రజల్లో కించిత్తుకూడా చలనంలేదు

—:0:—

## బొంబాయి మంత్రులకు నల్లజండాల ప్రదర్శనం.

—:0:—

## ప్రజల్లో కాంగ్రెసుభక్తిని ఎవరూ తగ్గించలేరు

ఒక విలేఖరి.

ఎన్నికలలో కాంగ్రెసుపక్షంవారికి మెజారిటీ వచ్చి గవర్నరులు హామీ యివ్వ నిరాకరించి నందువలన కాంగ్రెసు మంత్రిపదవులను నిరాకరించిన ఆరురాష్ట్రాల్లో యేర్పడిన నడమంత్రపు మంత్రివర్గములు చేయుచున్న హాహాకారములు చూస్తే వీళ్లెంత వెర్రివాళ్లోగా అనిపిస్తోంది. ఇతర పార్టీలవారినిగాని, వ్యక్తులనుగాని మంత్రివర్గమును నియమించ ఆహ్వానించినచో కాంగ్రెసుపార్టీలో చీలికలుకల్గి, పదవుల వ్యామోహంతో కాంగ్రెసు పక్షము బలహీనపడునని యూహింపబడెను.

కాని యీ యూహలన్నియు వమ్మైపోయెను. బీహారులో యున్నను కాంగ్రెసు హరిజన సభ్యులను మంత్రిపదవిని అంగీకరించమని ప్రధానమంత్రి యుంగవుడగు యూనస్‌గారు ప్రార్థించినను మంత్రిపదవుల కన్నను ఆత్మగౌరవమే తమకు వాంఛనీయమని మంత్రిపదవుల నిరాకరించిరి. ఇతర రాష్ట్రములలో కూడ సభ్యులందరును కాంగ్రెసుపట్ల తమకు గల గాఢవిశ్వాసమును ప్రకటించిరి.

పైప్రయత్నము [illegible] [illegible] మాదిరిగానే [illegible] నడమంత్రపు మంత్రివర్గం [illegible] ఒక పెద్ద కార్యవిధానాన్ని గతనెల 21 తేదిన ప్రకటించారు. భూమిశిస్తుకు సంబంధించిన ఏడాదికి 75 లక్షలు రెమిషనిస్తామన్నారు; కొత్తగా కేపిటల్ మెంట్లు చేయమన్నారు; మూడు నాలుగేండ్లక్రింద జరిగివుండే కేపిటల్ మెంట్లు శిక్షను అమలు జరుపమన్నారు; ఇప్పుడు అక్కడక్కడ జరుగుచుండే కేపిటల్ మెంట్ల వ్యాజ్యాలు నిలిపివేస్తామన్నారు. మద్యపానపూర్తినిషేధం చేస్తే బీదవాండ్లు వచ్చే వాలంగుల్లో లాభం తగ్గిపోతుందికాబట్టి వీళ్లేవని పైకెలుతమటుకు దుకాణాలుమూసేసి త్రాగుడు మాన్పుతామన్నారు. విద్యావిధానంలో, వ్యవసాయపరిశోధన పరిశ్రమాభివృద్ధి గావించడంలో పరిశ్రమలకు సహాయపడడంలో [illegible] పనిచేస్తామన్నారు. ఈ కార్యవిధానానికి కావలసిన డబ్బును అప్పుచేస్తారట. ఇంత పెద్ద కార్యవిధానాన్ని వీరిపుడే ఆరునెలల ఆయుష్షులో వీరు అసలు ఆరంభించేయలేక పోయినా ఎందుకు ప్రకటించారో విషయం ముఖ్యంగా ప్రతివ్యక్తియును గమనించాలి. ఇదంతా ప్రజల్లో మర్యాదల్లదానికే. కాంగ్రెసువారు చేయ నిరాకరించిన దాన్ని [illegible] చేయ వచ్చునని, ప్రజలకెంతో లాభం చేయనున్నామని ప్రజల్లో భ్రమకల్పించి కాంగ్రెసుపట్ల వారికిగల అచంచల భక్తిని సన్నగిల్లచేయుటకే. కాంగ్రెసువారు మెజారిటీగా రాక యితర మంత్రివర్గాలు యేర్పడిన 6 రాష్ట్రాల్లోని మంత్రులు, కాంగ్రెసువారు వచ్చి నిరాకరించిన ఆరురాష్ట్రాల్లో యేర్పడిన మంత్రులుచేసే ఆర్భాటం ప్రకటించే గాంభీర్యమగు కార్యవిధానాలు, ప్రజలకు చూపే ఆశలు యేమిచ్చుకొనుటకు తీవ్రంగాప్రయత్నించడం లేదు. అయిదురాష్ట్రాలప్రజలకు మటుకు యీ ఆరురాష్ట్రాల ప్రజలకు అవసరమైనవి అవసరము లేదా ? దీనివలన యీఆరురాష్ట్రాల మంత్రులు ప్రకటించే కార్యవిధానం ప్రజల హృదయాన్ని మార్పించటానికి చేసిన ఎత్తేయని సత్యదూరం కానేరదు.

పాపం యీమంత్రులు ఎంత మేలుచేస్తామన్నా ప్రజలకు కాంగ్రెసుయందుండే భక్తి, విశ్వాసం మానటంలేదు. ప్రతిసభలో యీనడమంత్రుల [illegible] త్రులమీద నిరసనతీర్మానాలు [illegible] [illegible] ప్రతిచోట [illegible] చూపదానికి [illegible] [illegible] ప్రదర్శనాలు. [illegible] [illegible]

[illegible] మోసపుచ్చడానికై మన మద్రాసు రాజధానిలో మంత్రులు యీలాటి కార్యవిధానాన్ని ప్రకటించుట చేదు కొత్తదికాదు. ప్రజల దగ్గరకు ఓట్లకోసరం పోవలసిన అవసరం అవకాశం కలిగినప్పుడల్లా యీ కార్యవిధానాలు బయటికి వస్తుంటాయి. 1935 లో తిరుత్తనిలో అప్పుడు ప్రధానమంత్రిగ వుండిన బొబ్బిలిరాజాగారు రైతు సభను ప్రారంభిస్తూ ఒక పదిసంవత్సరాల ప్రణాళికను ప్రదర్శించారు. ప్రదర్శనమాత్రం బాగానే వుండింది. పదేళ్ల తర్వాత రైతుల కష్టాలే వుండవన్నారు. ప్రయాణసౌకర్యాలు పల్లెటూళ్లకు పట్ట ణాల మించిపోతవన్నారు. ఆ స్వర్గలోకం ఏలా వుంటుందోగానీ, అంతకంటే సౌకర్యం, హాయి, గల స్వరాజ్యాన్ని స్థాపిస్తామన్నారు. రైతులకు అసలు కష్టాలనేవే వుండకుండా చేస్తామన్నారు. ముగ్గురుమంత్రులూ రాష్ట్రాన్ని మూడు భాగాలుగా పంచుకోని ప్రచారం ఆరంభించారు. కాని పాపం వీరిప్రచారం వల్ల దమ్మిడీఎత్తయినా ప్రజల హృదయం మారిందా? ఏమీ లేదు. గత అసెంబ్లీ ఎన్నికలనుందుగూడా ఒక ప్రణాళిక రైటు సెట్టిగారు ఆడి చేయబోయ్యేదుగాని యేమీ లాభం లేకపోయింది. వాటికి తోడుగా నేడు నడమంత్రపుమంత్రులు ఒక కార్యవిధానాన్ని బయటపెట్టారు. అంతా పైపూతే. అసలు శిస్తు తగ్గింపుదబుటలు రెమిషనిస్తామంటారు. కేపిటల్ మెంటు కేట్లు రద్దుబరుబలు ఆపుదలచేస్తామంటారు. ఖర్చుతగ్గించి పనిచేసేదానికి బదులు అప్పు తెచ్చి చేస్తామంటారు. అంతా ప్రజలకు అరచేతిలో స్వర్గంచూపించే టక్కుటమారపు ఎత్తులే!

ప్రజలు ఇంతవరకు అణుమాత్రంకూడా మోసపోలేదు. యీమంత్రుల టక్కరి కార్యవిధానం చూచి గాని అట్లని కాంగ్రెసువారు పూరకుండ డానికి వీల్లేదు. వెంటనే ఈలాంటి దుష్ప్రచారానికి తావీయకుండా అణచివెయ్యాలి. పాపం ప్రజలు అమాయకులు. తియ్యటిమాటలంటే బోల్తా పడిపోతారు. కాని తాత్కాలికంగా యిటువంటివి జరిగినా హృదయమాత్రం కాంగ్రెసుదే. కావున ప్రతిజిల్లాలో కాంగ్రెసు [illegible] సంఘాలు, [illegible] [illegible] దానికి వీల్లేదు.

ఇటలీలో గడచిన సంవత్సరములో ఆహార పదార్థముల ధరలు 100 కి 25 వంతున పెరిగినందువల్ల ఉద్యోగుల జీతములు 100 కి 10 మొదలు 12 వరకు అధికము చేయబడునవియూ, ఉత్తర్వులు మేనెల 2 వ తేదినుండి అమలునకు వచ్చుననియు ముసోలిని ఒక ప్రకటన గావించిరి.

* * * *

తిరుపతి మునిసిపల్ కవున్సిలువారు చిత్తూరు జిల్లానుండి ఎన్నుకొనబడిన కాంగ్రెసు శాసనసభ్యులకు సన్మానపత్రమును 27 తేది సమర్పించిరి.


2—8—0 లకు మూడుగడియారాలు మరి 125 బహుమానాలు.




సుగంధ పరిమళ ద్రవ్యాలకు రాజని పేరున్నికగన్నది ఆటోడిల్ కుమ్, ఒకేదఫా రు. 2-8-0 లకు 10 సీసాల ఆటోడిల్ కుమ్‌ను, తెకపోతే 10 డబ్బీల శామరమందును కొన్నవారికి ఒక బంగారు గిల్టు డబ్బీ చేతిగడియారము గట్టిమంత్రములతో అమర్చబడిన ఒకలక్ష్మి 'టి' టైంపీసు (5 సంవత్సరములు గ్యారంటీ ఇవ్వబడినది. ఒకదఫా కీగ్ మిస్తే 36 గంటలుగాలం గంటలు [illegible] బంగారపుపూత పూయబడిన పాలితో సహా వాచ్ ఫ్లాంట్ [illegible] ల, ఒకఅందమైన ఇమిటేషన్ ముత్యాలహారము, ఒక బంగారుపూత పూయబడినవుంగరము (దాని మీద కొనువారిపేరు చెక్కబడివుంటుంది.) 500 అడుగులదూరం వెలుతురిచ్చు ఒక టార్చిలైటు ఇనాముగా పంపబడును. ప్యాకింగు పోస్టేజిఖర్చులు రు 0—14—0 లు ప్రత్యేకము కలయువారు యీక్రిందివిరునామాకు వ్రాయవలెను.

**DUTTA & Co.**
15/1, JAYMITTAR,
P. O. Hatkhola (Calcutta)


కుమారి గోపాలన్.



ఈబిడ్డ బొబ్బిలిరాజ్యంలోని తెర్లాం వాస్తవ్యులు శ్రీ పతి మ. భ. వెంకటరమణమ్మగారి దుహిత. ఎలెక్షన్లలో యీ బాలికకూడ తల్లితోటి ఆహర్నిశం ప్రచారంజేసి రాజాను ఓడగొట్టినపుణ్యం దక్కించుకొన్నది. ఈకుమారి ధ్రువ ఆనవాయలో పాత్రాన్నిధరించిన ప్రథమజమీన్ రైతుబిడ్డ.

నెల్లూరుజిల్లా

## జమీన్ రైతువర్కింగుకమిటి తీర్మానాలు.

పైకమిటివారు [illegible] తేది సాయంత్రం 5 గంటలకు [illegible] గారు బద్దెపూడి [illegible] [illegible] సమావేశమై [illegible] [illegible] ములు.—

(1) నెల్లూరుజిల్లా [illegible] మహాసభను [illegible] పేటలో జరుపవలెననియు, అందుకు 11 తేది రైతుల సమావేశపరచి ఆహ్వానసంఘము ఏర్పాటుచేసి సభ యేర్పాట్లన్ని చేయుటకును, అదిమొదలు అన్నితాలూకాల్లో తాలూకా సభలు జరుపుటకు అవసర ఏర్పాట్లన్ని చేయుటకును, బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, చీర్ల గురునాథం గార్ల కధికారమివ్వడమైనది.

(2) లెక్కలు తనిఖీచేయుటకు కావు నుందరరామిరెడ్డిగారిని ఆడిటరుగా నిర్ణయించడమైనది.

(3) ఆంధ్రరైతాంగ విద్యాలయమునకు ముగ్గురు విద్యార్థులను యీ సంఘపక్షమున పంపవలసినట్లును వారి ఖర్చులు సంఘమువారు భరించవలసినట్లును తీర్మానించడమైనది.

(4) ఎన్నికల అనంతరము కోటపోలూరు, మోళ్లూరు, కరబల్లకోలు, వగైరా రైతులమీద వెంకటగిరి ఎస్టేటువారు చూపు చలపాటితనము ఎస్టేటువారిచర్యను గర్హిస్తూ ఈ విషయములో ప్రభుత్వమువారు జోక్యం కల్పించుకొని విచారించవలసినదిగా ప్రభుత్వంవారిని యీ సంఘమువారు కోరుచున్నారు.

మరికొన్ని తీర్మానములుగూడ చేయబడెను.

చీర్ల గురునాథం,
కార్యదర్శి.

29 తేదిన తెనాలిలో ఒకగొల్లవాడు తన భార్యను అనుమానించి కత్తితో పొడుచుటవల్ల రక్తమంతా పోయిందాదవడి ఒకపంటనుండి కాలువలో దూకెను. ఆకాలువలో నీరులేనందున ఆతని ఎముకలు నలిగి, విరిగిపోయెను. ఇరువురిని పోలీసువారు ఆరెస్టుచేసి ఆసుపత్రిలో చేర్చిరి.

# ఆత్మగౌరవములో అధికారులకు గ్రామోద్యోగులకు భేదంలేదు.

## గ్రామాధికారులకు జీతాలు హెచ్చించవలెను, బత్తాలు యివ్వవలెను.

## గ్రామాధికార్లకువచ్చు తాకీదులలో "గారికి" అని ఉండవలెను.

## రాపూరుతాలూకా గ్రామాధికార్ల సభ.

పులుకొల్లు రాఘవయ్యగారి ఆహ్వానసంఘ అధ్యక్షోపన్యాసము.

పోయిన సంవత్సరమే మనము సంఘముగా యేర్పడి సభ జరుపవలెనని ప్రయత్నము చేసియు న్నాము. ఆ ప్రయత్నము నేటికి సఫలీకృతమైనది.

మన కష్టసుఖంబులు చెప్పవలసినగాదు. ఒకా నొకరోజు యీ నౌకరికి కలుగు ఔన్నత్యమేది ఒకే పర్యాయం యిద్దరు, ముగ్గురు అధికార్లు తమపనులు నెరవేర్చమని చేయు నిర్బంధములు, దానికై వారు ప్రయోగించు ఎత్తిపొడుపుమాటలకు పాల్పడుచు వినీ యిట్టి నౌకరి ప్రపంచములో ఎందుకు వీడ్చి ఊడి యని మాసించుకొనవలసివచ్చును. గ్రామోద్యోగస్థులలో గ్రామ కరణములకంటే గ్రామమునసబుల సంగతి కొంతమేలు. అందువల్ల నేను ముందు మునసబుల కష్టసుఖముల జెప్పి తరువాత కరణముల సంగతి చెప్పబోవుచున్నాను. గ్రామాధికార్ల యిద్దరికి గ్రామములలోగాని, అధికార్లవద్దగాని యివ్వవలసివుండే గౌరవపాటి గౌరవము యీ ప్రభుత్వము యేర్పాటుచేసిన చట్టములవల్ల కలిగినదికాదు. మన హిందూరాజులు, మహమ్మదీయనవాబులు ప్రసాదించిన అధికారమువల్ల కలిగిన గౌరవములో యీ ప్రభుత్వములో అంతయు పూడిపోగా మిగిలిన యేపాటిదియుక్కగా యని చెప్పవలెను.

మునసబులు గ్రామానికి పెద్దయనిన్ని, కరణము వారి తాబేదారని గ్రామోద్యోగస్థులు మాన్యువల్ వ్రాసియున్నారు. యిది క్రియారూపకముగా లేదు. కరణములతో ప్రతి ఆఫీసువార్న్న, ప్రతి ఆఫీసరున్న నేరుగా కరస్పాండెన్సు చేయుచున్నారు. కరణం చేవ్రాలులేక యేకాకితము కొప్పుకోబడదు. ఆలస్యమునకుగాని, ఒక కాకితములో వ్రాయబడిన సంగతులకుగాని, కరణముగారే జవాబుదారులై యున్నారు. యితర ఆఫీసులలో గుమాస్తాలు కాకితములకై పూర్తిచేవ్రాలుచేయుటగాని పైఆఫీసర్ల లోపములకు గాని, ఆలస్యమునకు గుమాస్తాలను నేరుగా సంజాయిషీ అడుగుటగాని లేదు. ఒకఆఫీసుయొక్క పైఅధికారి ఆఫీసుయొక్క మంచిచెడుగులకు జవాబుదారులై యున్నాడు. గుమాస్తాలు ఆ అధికారికి మాత్రమే నేరుగా జవాబుదారులైయున్నారు. యీపద్ధతి కరణములకు మినహాయింపు నిర్వచించుటలో గుమాస్తా అనవలసినదేగాని జవాబుదారి మాత్రం ఒక ఆఫీసరుకున్నటువంటిదే. యిదిగాక కరణంగార్లు ఒక్కచోట కూర్చొని కాకితములు వ్రాయుట లెక్కలు కూడుట యీపనులు చేసిన చాలదు. వారు పొలము తిరుగవలెను. పయిర్ల తనిఖీ చేయవలెను. వీరియభిప్రాయములను అడంగులలోను యితరలెక్కలలోను వ్రాయవలెను. యితని యభిప్రాయము లేక యేకాకితముగాని తీర్మానముకాజాలదు. యిట్లుండియు అతనిని గుమాస్తాయని యేలపిలువవలెను ! యెంతదూరమాలోచించినను "గుమాస్తా" అనునది కరణములకు అన్వయించునట్లు తోచదు. సర్కారువారు మునసబులకు కరణములకు సఖ్యత కుదరకుండా కొంత మనస్పర్థలు కలుగజేయుటకై యీప్రకారము నిర్వచించిరని తోచుచున్నది. యీసంగతి నెవ్వరైన మనము అనగా కరణం మునసబు యిద్దరు గ్రామానికి సమాధికార్లమని ఫుద్ధిరుల పొద్దికతో గ్రామపనులుగాని సర్కారుపనులుగాని చక్కగా జరుగగలవని తెల్సుకొని ఆచరించనగోరుచున్నాను.

గ్రామాధికార్లకు యివ్వు జీతములు అతిస్వల్పమైనవి. కరణములకు 13-8-0. గ్రామమునసబులకు 12-8-0. జవాబుదారీనిబట్టిన్ని, పనిబాహుళ్యమును బట్టిన్ని చూచినయెడల యీజీత మతిస్వల్పమని నొక్కిచెప్పవలెను. జీతములను హెచ్చించవలసినదిగా సర్కారువారిని గ్రామాధికార్లు కోరినప్పుడు సర్కారువారు వారిపహాజరోదలో "గ్రామాధికార్లు Part time నౌకర్లనిన్ని, పూర్తికాల నౌకర్లనిన్ని హెచ్చించుటకు వాక్కున్నదనిన్ని చెప్పి సమాధానపర్చుచున్నారు. యిది కేవలం కుమ్మకువాదము. మహాశయులారా, ప్రపంచములో నాగరికత దేశములలో ఎచ్చటకూడా యింత జవాబుదారీల నౌకరులకు యింత స్వల్పజీతములున్నవని నేను వినలేదు. అన్నికష్టములకోర్చి యిటువంటి నౌకరి చేయు మనుష్యులు వుండరని నా నమ్మకము. గ్రామాధికార్లు పిచాయి జమపాగుబడిచెయ్యగూడదు. అట్లుచేయుట తప్పుగాపరిగణింపబడును. దానికై వారిని శిక్షింతురు. గ్రామాధికార్లు గ్రామముపొలిమేరదాటి పోకూడదు. అదియునట్లైన్ను. దానికిశిక్షింతురు. జీతం స్వల్పం. పాగుబడికినిరోధం. యితరపనులు చేసుకొనుటకు Internment తమజీవనాంశమునకు యేవిధముగా సంపాదించుకొనవలెను ? నౌకరిలో బోకున్నవారు నౌకరినిపోషించవలయునా? లేదా ? దానికి సర్కారువారు యేజవాబు చెప్పరు.

కాలమేడబ్బు, దబ్బేకాలము. యీ స్వల్ప జీతమునకు నౌకరి చెప్పకొని మనమేమి సుఖపడుచున్నాము. జీతమా 12 రోజుల భత్యమునకు సరిపోవును. నౌకరియా 30 రోజులు. దినము ఒకటింటికి 18 ఘంటల కాలముచేసినను పూర్తిగాదు. దీనివల్ల మనజీవితమును వృధాగా గడుపుచున్నామని తేలుచున్నది. యిప్పుడైనను మేలుకొని పట్టుదలతో మనఅభివృద్ధికై పోరాడవలెను. మనమే 35 రూపాయలు జీతమభివృద్ధియగునట్లు ప్రయత్నించవలెను. యిట్టి ప్రయత్నమునకు సంఘీభావమవసరము. ఒక్కఅర్జీతోగాని ఒక్క తాలూకాసభతోగాని మనకార్యము నెరవేరదు. యీ విషయమై రాష్ట్రమంతట సంఘములు యేర్పాటుచేసి సభలు జరుపవలెను.

మనలో చాలా లోపములున్నవి. వాటిని మనము సవరించుకొనవలెను. మనలో చాలామందికి తాము చాలా తక్కువారమనిన్ని, అధికారిని చూడగనే గడగడలాడి దడదడ వణికి వంగి సలాములుచేసి జవాబులు చెప్పిన పైఅధికార్లవద్ద తమయందు చాలా మన్నన కలుగునని తలచుచున్నారు. యిదిచాలా పొరపాటు. గ్రామోద్యోగస్థులు ఎంతచదివినవారైనను, ఎంత విశాలమైన భావములు కలిగినవారైనను ఎటువంటి స్థితిపరులైనను అతనిని సరిసమానముగ నాదర లెంచి అధికార్లకుకూడా యీలా కష్టముగానుండును మనము గమనించుచున్నాము. అధికార్లు గ్రామాధికార్లను ఎంతమాలకనగా చూస్తే తమకు అంత గౌరవమని తలచుటకూడ గొప్ప పొరపాటే. నౌకరికి వప్పుకొన్నంత మాత్రముచేతనే గౌరవమునకు లోటు రానేరదు.

అధికార్లు వారి ఇండ్లలో వున్నప్పుడు గ్రామాధికార్లు వారితో పనివుండిపోయినను, లేక వారిని చూడబోయిన నిలిచి చేతులుకట్టుకొని మాట్లాడవలసినదేగాని అధికారి యెన్నడుగాని కూర్చోనమని చెప్పనే చెప్పరు. అట్లుచెప్పుట తమకు మర్యాదాధిక్కారమని తలచును. ఆత్మగౌరవమునకు ఆస్తిపాస్తులలోను, అధికారములతోను, సంబంధములేదు. హెచ్చుతగ్గులులేవు. అందరి ఆత్మగౌరవం ఒకటే. సత్యమెట్లు భగవత్స్వరూపమని పరిగణింపబడుచున్నదో, ఆత్మగౌరవముకూడా ప్రతివాదిచేతను ప్రాణసమానమని తలంచబడుచున్నది. అట్టిదానికి లోటుకలిగినప్పుడు ఓర్చుకొనుట దుస్సహము. అందువల్లనే అటువంటి అధికార్లయెదుటికి పోయినప్పుడు మనస్సు చాలా ఖేదపడి త్వరలో వారిని చూడకుండా బయటపడగోరుచుండును. యికనైనను అధికార్లు నౌకరిచేయుటలోనే మనుష్యులలో వ్యత్యాసమున్నదిగాని ఆత్మగౌరవమందరికి ఒకటే నని తలచి గ్రామాధికార్లను చేరదీసి కలసిమెలసి యుండునట్లు తోడ్పడవలెనని కోరుచున్నాను.

గ్రామాధికార్లను పలుమారు గ్రామమునుండి యితరచోట్లకు రప్పించగూడదు అని బి. యస్. ఓ. లో వున్నది. ఆచరణలో లేదు. పలుమారు రప్పించగూడదన్న దానికి బదులు పలుమారు రప్పించుట ప్రాముఖ్యమైనది. వీస్వల్పపనికైనా సమ్మను చేయడమే. వీలననగా ఎన్నిపర్యాయములు గ్రామాధికార్లు తాలూకాకచ్చేరీకుగాని యితరచోట్లకుగాని పోయినప్పటికిన్ని బత్తాలు లేవు. కలవుకు తోడు అధికమాస మన్నట్లు యీ స్వల్పజీతములకు తోడు యీ ఖర్చులుమెండు. యివన్నియు లెక్కించి చూచిన యెడల గ్రామాధికార్లకు సరాసరి నెలకు 8 రూపాయలుకూడా గిట్టజాలవు. జమాబందీలో కరణములు కనీసము నెలరోజులున్ను మునసబులు వారంరోజులైనా తాలూకాకచేరీలో వుండవలెను. ఏనికై సర్కారువారు యేబత్తాగాని యివ్వరు. వారిచేతిదబ్బు ఖర్చుపెట్టి సర్కారుపనులు నెరవేర్చి పోవలసినదే. జమాబందులుగాని యితరపనులు యేవిగాని గ్రామాధికార్ల స్వంతపనులుగాని యితరములుగాను. వీటి ఫలితము సర్కారు పొందవలెను. కష్టనష్టములు గ్రామాధికార్లు అనుభవించవలెను. యిది యెంత విచిత్రమైన సంగతికదా ! యికమీదనైనను సర్కారువారు సర్కారుపనిమీద వచ్చు ప్రతి గ్రామాధికారికి దినం 1 కి 0-8-0 బత్తా నియ్య వలెనని మనము కోరవలెను. బత్తాలు యేర్పడిన యెడల మనను పలుమారు తాలూకాకు పిలిస్తే ప్రయాణాలు తగ్గిపోవును.

యిదిగాక యింకొక చిన్నవిషయ మున్నది. Interim suspension అనగా పైవారి వుత్తర్వు వచ్చేవరకు సస్పెండు చేసినామని అధికారం లేని అధికార్లు గ్రామాధికార్లను యే స్వల్పవిషయములకో, యే స్వల్పలోపములకో నిలుపుదలచేయుచున్నారు. ఇది చట్టము విరుద్ధముగా నున్నప్పటికిని ఇది ఎట్లు నీవు చేసినావని అడిగేవారు లేరు. యిట్లు సస్పెండుచేయబడిన గ్రామాధికారికై యే లోపము లేలబడనప్పుడు, లేక సస్పెండు చేయుటకు చాలినంత తప్పులేకపోయినప్పుడు సస్పెండు చేయుల అధికారి యిప్పటికి సస్పెండులో వుంచబడిన కాలపరిమితే చాలునని గాని, దానికి సెలవుగా భావించి నౌకరిలో చేర్చుకోమనిగాని వుత్తర్వు చేయునుగాని నా వుత్తర్వులేక నీవెందుకు యీ అధికారం చలాయించావని అడుగుటలేదు. పద్ధతులు ఎద్దుయీనిన దన్న గాటకట్టి వేయమన్నట్లున్నది. సర్కారు చట్టవిరుద్ధమైన వుత్తర్వు జారీ కాకుండునట్లు చూడ గోరుచున్నాము.

గ్రామాధికార్లకు తాకీదులుగాని నోటీసులుగాని పంపునప్పుడు "గారికి" అని వ్రాయవలసినదిగా సర్కారువుత్తర్వులు వుండినప్పటికిన్ని ఆ ప్రకారం సంభోధించుట లేదు. పైనెప్పు తాలూకాఫీసులలో జమాలులు లే

(దీనితరువ 15 పేజిలో చూడుడు)

## న్యూ మాడల్ వాల్ క్లాకు

**Price 3-0-0**



ఈ గడియారములు స్వమలంగా తయారుచేసి రప్పింపబడినవి. వీటియొక్క ఫ్రేము ఒక్క విధమైన లోహముతోచేసి పెయింటు చేసి యున్నవి. సరియైన గంటజూపును. 8 సంవత్సరములు గ్యారంటీ. ఈ గడియారములను రూములలో, హాలులలో, సర్కులలో గోడకు తగిలించినచో అందముగా యుండును. యీచిత్రములో కనిపించిన ప్రకారంలేకున్న మీరొయొక్క సొమ్ము వాపసుచేయబడును.

తపాలు ఖర్చు ప్రత్యేకం

వి. యస్. నాచికంపెనీ,

నెం. 8 ఇమరీప్పనవీధి, మద్రాసు.

## నేటి భారత రాజ్యాంగము

ప్రాచ్య, పూర్వ, విధానాన్ని తెలుపు 1935 సం॥ రాజ్యాంగచట్టపు వివరణ,

విలోకాలు 250 పుటలు వెల 0-15-0.

రాజ్యాంగ వివేకం - చరిత్ర కీలక కేంద్రాలు వెంబడి నేటివరకు ప్రపంచ రాజ్యాంగ పరిణామం వెల 1-0-0

జమాన్ క్రైమసమస్య వెల 0-4-0

కలయువారు గ్రంథకర్తలగు

కే. మాదేశ్వరశర్మగారు,

కొల్లూరు, పల్నాడు గోదావరి జిల్లా మదరాసు.

# ముస్సోలినీ

వేమూరు లక్ష్మయ్యగారు.

జగత్కంటకుడని ప్రఖ్యాతిగాంచిన బనాటు ముస్సోలినీని తెలియనివారుండరు. నియంతలందరి లాగ ఈయనకూడా తన ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వుంటారనుకొంటానికి వీల్లేదు. ప్రాణభయ మంటే ఈయనకు నిర్లక్ష్యం. తన అంగరక్షకులకు తెలియకుండానే, యెప్పుడంటే అప్పుడు రోము నగర వీధుల్లో రాత్రి యేమోటారు సైకిలుమీదనో వెళ్లుతూవుంటారు. యెండాకాలంలో ఓస్టియా అనే ప్రదేశానికి ప్రతిదినం ప్రాతఃస్నానానికి ఒంటరిగా వెళ్లుతారు. రైతులు నృత్యంచేస్తుంటే ఉన్నట్టుండి అందులో పాల్గొంటారు. వీరికి స్వదేశీవ్రతం అంటే మంచిపరిచా. ఒకరోజు సాధారణ దుస్తుల్లో బజారువీధిలో కనుపించారు. ప్రజలందరు చకితులయిపోయారు. శాంతికులకు ఆశాభంగం కలిగింది.

ముస్సోలినీ ఉద్రేకాన్ని రగుల్కొలిపే మంచి వక్త. మొదట ఇటలీదేశపు సామ్యవాద పార్టీ నాయకుడుగా వుండి ప్రపంచయుద్ధానంతరం ఫాసిస్టుగా మారిపోయ్యారు. ఒకటి రెండు మార్లు కారాగార శిక్షకూడా అనుభవించారు. దేశకంటకుడని పేరుపొందారు.

మితభాషి, పవిత్రమైన నైతికజీవనం కలవారు. మత్తుపానీయా లలా వుండేగా, కాఫీకూడా అరుదుగా పుచ్చుకొంటారు. ధూమపానాన్ని నిరోధిస్తారు. నియంతగాకముందు రోమునగరంలో వుండే ప్రతి కాఫీహోటలు ప్రతిదినం వెళ్లేవారు. అక్కడచేరేవారి సంభాషణలను బహుజాగ్రత్తగా వినేవాడేగాని తాను పెదవికూడ మెరపడు. మందహాసంతో క్షమాపించడం ఆయనకు సహజం.

యుద్ధానంతరం సామ్యవాదానికి తిలోదకాలిచ్చి జాతీయవాదైనారు ఇటలీదేశపు పూర్వచరిత్ర సంస్మరించుకొని భూమైన సామ్రాజ్యవాదైనారు. మైటు ఈజు రైటను సిద్ధాంతాన్ని శేమన్నారు. రోముసామ్రాజ్యాన్ని స్థాపించాలని సంకల్పించారు.

వరోపా సంగ్రామంలో బాంబు ప్రేలుటవల్ల ముస్సోలినీ శరీరంలో 40 బాంబుముక్కలు జొరబడ్డాయి. లెక్కలేనన్నిమార్లు శస్త్రచికిత్స పొందారు. మత్తుమందు లేకుండానే ఆసమయంలో వైద్యశాలచుట్టూ బాంబులు ప్రేలితే పక్కున నవ్వాడట. ముస్సోలినీ అంటే మృత్యువు గజగజలాడుతుంది. మానవుడికి దిగండం మాకేల్లాయు స్వనిమ్మక. అందుచేతనే చావంటే శాంతికులంటే నిర్లక్ష్యం. శాంతికులంటే పిరికిపందలని ఆయన అభిప్రాయం. వారిని అమితంగా ద్వేషిస్తారు.

ముస్సోలినీని హతమార్చడానికి ప్రయత్నాలు అనంతంగా జరుగుతూవుంటాయి. రివాల్వర్లు ప్రేల్చారు. బాంబులు విసరారు. కాని సక్కనాత గర్జే. 1926 లో వయిలెటు జిబ్సను అను యువతి ఈయన్న చంపడానికి ప్రయత్నించింది. ముక్కుమీద బలమయిన దెబ్బతగిలింది. ఆ మరునటిరోజే ఆయన ట్రిపోలీకి పోవలసివుండెను. అందరు ప్రయాణం ఆగిందన్నారు. కాని కట్టు కట్టుకొని నైముకు బయలుదేరారు. ఆశ్చర్యపడ్డారు అందరు. ఆకట్టుతోనే ట్రిపోలీ నగరవీధుల్లో కులాసాగా విహరించారు.

రాజ్యాధికారం యిప్పటికీ పనులంమి చనే నిలువదలచని బల్లగుద్దుతారు. అందుచేతనే, తాను నియంతకాగానే, ఇటలీ పోలీసువర్గాన్ని పృథివిలోని చక్కని కట్టుబాట్లలో వుంచారు. మహోత్తరయుక్తిగా చేశారు. స్త్రీపురుషులందరు శరీరపాటవంగలిగి, అవశ్యకీయల్లాగ తయారు కావాలంటారు. యువతీ, యువకులందరు సైనికశిక్షణ పొందాలంటారేగాని, హిట్లరులాగు, స్త్రీలు వంటింటికానిసలని చెప్పరు.

ఇటలీదేశపు సి. ఐ. డీలు విదేశాల్లో సూడా నిరవిగావున్నారు. ముస్సోలినీ ప్రాణాన్ని కాపాడుతూవుండడమే యీశాఖయొక్క ప్రధానకర్తవ్యం. ఫాసిస్టుపక్షానికి ఇంచుక విరుద్ధభావం గలవారికికూడ, ఇటలీలో, ప్రాణంయొక్కగాని, ఆస్తియొక్కగాని భద్రత దుర్లభం. భిన్నాభిప్రాయానికి తావేలేదు. అది వికమత్యాన్ని చెరిచి, దేశానికే, ముప్పు తెస్తుందంటారు ముస్సోలినీ, అందుచేతనే దేశంలోని పత్రికలన్నీ స్వేమలు ప్రాంచివారి అనుమతిపొందిన మీదనే ప్రకటనకావాలె. అన్నీ ప్రభుత్వపుపత్రికలే. ఇంత ఒత్తిడిలోగూడ ఇటలీలో కమ్యూనిస్టుపార్టీ ముమ్మరంగా పనిచేస్తున్నదని చెప్పరమ్ము. వీరిసమావేశాలు, అతి రహస్యంగా జరుగుతాయి. కార్యక్రమం కూడ సాగుతూనేవుంది.

అందరి నియంతలవలెగాక, ముస్సోలినీని చూడడం చాలసులభం. పెండలకడనే లేచి శాలకృత్యాలు తీర్చుకొని ఆఫీసుకు హాజరవుతాడు. గొడ్డులాగు చాకిరిచేస్తాడు. ప్రతి చిన్నవిషయం బహుజాగ్రత్తగా పరిశీలించుతాడు. విసుగుపుట్టనప్పుడు, దగ్గరవుండే బంట్రోతువానితో ఎకసకాలాడుతాడు. వాడు భయపడుతుంటే భుజంమీద చేయివైచి ధైర్యాన్ని కలిగిస్తాడు. రోజూ కొన్ని వందలమంది స్వదేశస్థులకు దర్శనమిచ్చి వారి క్షేమలాభాలు అంతరంగిక మిత్రునివలె రక్తబంధువునివలె గుచ్చిగుచ్చి విచారిస్తాడు. కాని వున్నట్టుండి సీరియస్ అయిపోతాడు. ప్రక్కనుండే వారికి గుండెలు ఝల్లుమంటాయి. ఆదేమికర్మో గాని అరకప్పు కాఫీనీళ్లతో దినమంతా పనిచేస్తాడు. ఆఫీసులో ఒక్కొక్కప్పుడు, ఫాసిజంమీద ముక్తసరిగా సూటుగా వుపన్యసిస్తాడు. ఇంత ఆలాజాలంగా నవ్వుతూ ప్రేలుతూవున్నా, నాకీలంకను ఆఫీసువదిలేంతవరకు పెద్దపులి బోనులో వున్నట్లే భయపడుతుంటారు ఆ మోఘ పైన ముస్సోలినీ పత్రికారచయిత నాటకకర్తయందు, అభిరుచియొక్కవ. గ్రంథప్రపంచంలో ఈయనకు పోటిలేరంటారు. వాయువిమానం, మోటారు, మోటారుసైకిళ్లు, నడపడంలో ప్రసిద్ధిచెందినవాడు. ఈయన పాండిత్యం శక్తిసామర్థ్యాలు సర్వతోముఖమయినవి.

---

# నిర్మాణ కార్యక్రమము

కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానము.



గతవారమున కాంగ్రెసు వర్కింగుకమిటీవారు 16 గంటలు చర్చించి ముందు అవలంబించవలసిన విధానమునుగూర్చి క్రింది తీర్మానమునుగావించిరి. ఈ తీర్మానమునకు గాంధీజీయే సర్వసారథ్యము వహించెను.

రాష్ట్రీములలో శాసనసభలలో కాంగ్రెసుకు మెజారిటీ కలిగిన ఆరు రాష్ట్రీములలోను కాంగ్రెసుపార్టీల నాయకులు మంత్రివర్గముల నేర్పరుపవలెనని గవర్నరులు వారిని కోరిరి."

"మీ కార్యక్రమమును నిరోధింపమనీసలహాప్రకారమే పనిచేసెదము" అని గవర్నరులు వాగ్దానముచేసినచో తాము మంత్రివర్గముల నేర్పరిచెదమని కాంగ్రెసునాయకులు తెలిపిరి. గవర్నరులు వాగ్దానములను చేయుటకు సమ్మతింపనందున కాంగ్రెసు నాయకులు మంత్రివర్గముల నేర్పఱచుటకు నిరాకరించిరి. తరువాత నీ ఆరు రాష్ట్రీములలోను తాత్కాలిక మంత్రివర్గము లేర్పరుపబడెను. ఈ స్థితిలో తామేమిచేయవలెనని యీ ఆరు రాష్ట్రీములనుండియును కాంగ్రెసుపార్టీల నాయకులు కార్యసంఘమునకు వ్రాసిరి.

(అ) గవర్నరులు తాత్కాలికమంత్రివర్గముల నేర్పఱచుట అక్రమము. ఇది ప్రజాపరిపాలన సూత్రములకు విరుద్ధము. గవర్నరు లిట్టి మంత్రివర్గముల నేర్పరచుటవలన కాంగ్రెసు అభ్యర్థులకు వోటుచేసిన కోట్లకొలది ప్రజల అభిప్రాయమును పూర్తిగా త్రృణీకరించుటగూడ తటస్థించినది.

(ఆ) ఇట్టిస్థితిలో తాత్కాలికమంత్రివర్గముల నేర్పరచినవారి చర్య దేశాభిమానమునకు విపరీతమైనదే. వీరు దేశమునకు చాల హానికలిగించిరి. కావున దేశమునందంతటను బహిరంగసభలను జరిపి తాత్కాలిక మంత్రివర్గము పనిచేయుటకు సమ్మతించినవారి చర్యను నిరసించుచు తీర్మానములను చేయవలెను. ఈమంత్రులువెంటనే శాసనసభలను జరిపి తమ ప్రస్తవను సమర్థించుకొనవలెనని ప్రతిజ్ఞాపూర్వకముగు తీర్మానమునుగూడ చేయవలెను. తాత్కాలిక మంత్రులవర్యపట్ల అసమ్మతిని తెలుపుటకు నల్లజండాల ప్రదర్శనములు మున్నగువాటిని జరుపరాదు.

(ఇ) దేశములో జరుగవలెన కార్యక్రమము నకుగల ప్రాముఖ్యము శాసనసభలలోని కార్యక్రమమునకులేదని కాంగ్రెసువారందరును బాగుగా తెలుసుకొనవలెను. ఇదివరకు చాలసార్లునిర్ణయింపబడినట్టి కార్యక్రమమును దేశమునందంతటను కాంగ్రెసుకుచెందిన స్త్రీ పురుషులందరును దీక్షతో నిరంతరమును నెరవేర్చినచోగాని పూర్ణస్వరాజ్యమును లభించదు.

(ఈ) శాసనసభలకు ఎన్నుకొనబడిన కాంగ్రెసు సభ్యులందరును తమ తమ రాష్ట్రీములలో తమ విజయమునకు ముఖ్యకారకులైన వోటరులందరిని తరుచుగా కలుసు కొనుచుండవలెను. కాంగ్రెసు సందేశమును వారికి స్పష్టముగ తెలుపవలెను. నిర్మాణకార్యక్రమమును కొనసాగించుట ముఖ్యకర్తవ్యమని వారికి నొక్కిచెప్పవలెను. ఖద్దరు బట్టలమాత్రమె కట్టవలెను. ఇండియాలోని మిల్లుబట్టలను గూడ కట్టకూడదు. గ్రామములలో ప్రతి యింటిలోను స్త్రీలును, పురుషులును స్వయముగా నూలువడుకుట, బట్టలను నేయుట మున్నగు పనులను చేయవలెను. గ్రామస్థులందరును ఎల్లప్పుడును ఖద్దరునే కట్టవలెనని బోధింపవలెను. మద్యపానమును పూర్తిగా నిర్మూలించుట ముఖ్యకర్తవ్యమని ప్రజలందరును గ్రహించి అందులకు పూనుకొనునట్లు చేయవలెను. దేశమునందలి వివిధమతములకు చెందిన ప్రజలలో సాధ్యమగు నైకమత్యమును కలిగించుటకును, అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించుటకును సర్వశక్తులను వినియోగింపవలెను.

---



దివంగత బి. మునిస్వామినాయుడుగారి అధ్యక్షత క్రింద
తేది 2_4-33 జమ్మంపులో జరిగిన నెల్లూరుజిల్లా జమీన్ రైతు మహాసభ.

---

నెల్లూరుజిల్లా

## జమీన్ రైతు సంఘ కమిటి మీటింగు

తే 11 ది సూలూరుపేటలో.

పై కమిటిమీటింగు యీనెల 11 తేది సాయంత్రం 5 గం॥కు సూలూరుపేటలో జరుగును. సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థన.

చర్చనీయాంశములు.

(1) కాంగ్రెసు ఫిరిక్కల ఏర్పాటుచేయుట.
(2) గత మీటింగులోని నిర్ణయవిషయము.
(3) ఇంకా అవసరవిషయాలు.

చిల్లా గురునాథం.
కార్యదర్శి.



లోధ్ర

ప్రసిద్ధ
గర్భాశయ రోగనివారిణి

అన్ని షాపులయందు
దొరకును
కేసరికుటీరం-మద్రాసు

# క్రొత్తసంవత్సర ఫలాఫలాలు.

## ధనధాన్యాలపంటకంటే యుద్ధపంటే హెచ్చు.

ఎల్లసిరి ఓబులురెడ్డిగారు

### బుధ ఫలితం

బుధుడు పూర్వాభాద్ర అస్తమానం అయినందున శ్రీవ్యవ బ౧౪ ధాన్యము చౌకయగును. వైశాఖ మాసములో స్వాతినక్షత్రములో ఉదయించినందున ఆషాఢ బ౧౬ వరకు వర్షములేదు. అశ్వినీ రేవతులు, ఉదయ అస్తమానంగా యుండుటచేత పాండురాజులు నొచ్చిపోదురు (మధుర ప్రాంతీయులు) అపారముగు వర్షము కురియును. ఆర్ద్ర ఉదయము అస్తమించినందున గోధుమలు, జొన్నలు, కొర్రలు చక్కగా ఫలించును; చక్కగా నదులు ప్రవహించును. పుష్య అస్తమించినందున ప్రజలకును, పశువులకు, రాజులకు, కష్టము కలుగును. మార్గశిర ఫాల్గుణ మాసములో స్వల్పపాటి వర్షము కురియును. స్వాతి వుదయించినందున రాజులకు కలహం కలుగును. ఉత్తరాషాఢ శ్రవణ మాసమున ధరలు తగ్గును. పుష్య, అశ్వని, శ్రవణం వీటియందు వుదయా అస్తమానం కలిగినందున దేశమునకు కీడు గలుగును.

### కుజఫలితం

ఫాల్గుణ మాసములో అశ్వని నక్షత్రములో కుజుడుండుటచేత దేశమున కొరతలు సంభవించును. పూర్వాషాఢ ౧వ పాదమున ఆశ్వీజ శు 3 లో పూర్వాషాఢ ౧ కుజుడుండుట పాల్గున బ౧౫ వఱకు వర్షము లేదని చెప్పబడును. ఈ దోషము కుజుడు దక్షిణవీధిని పోవుటచేత యుద్ధము ప్రబలముగా జరుగును. యీ సంవత్సరమున గురుని శనిని కుజుడు జయించుటచేత వర్షములు మెండుగా కురియును. పైర్లు చక్కగా ఫలించును. కనుబడి బాగాయుండును. జనులు యుద్ధముచే నశించిపోదురు.

### గురుఫలితం

గురువు పుష్యలో ఉదయమైనందున మాఘాబ్దమని చెప్పబడును. కుజుడు కలయుటచే అగ్నిభయము విశేషముగా యుండును.

యీసంవత్సరమున కార్తీక శు ౬ చంద్రుడు మకరము చేరుచున్నాడు. ఆరోజున గురువు కుజుడు మకరములో యున్నారు. వీరు ముగ్గురు ఒక ఇంటిలో కొన్నిరోజులు వుండుటచేత రాజ్యమునకు చెరుపుకలుగును. అనగా అప్పట్లో గాలివలనగాని ప్రబల యుద్ధమువలనగాని జనులకు భీతి గలుగును. యీ దోషము 8 సంవత్సరములకు యున్నది. కరువుగాని, యుద్ధముగాని జరుగవలయును.

### చంద్రఫలితం

[illegible] రాజుగా యుండుటచేత గోవులకు [illegible] సంతోషము అధికమైయుండును. వర్షములు చక్కగా కురియును. మానవసమూహం కొంచెంగా చెడిపోవును. జొన్నలు, రాజనములు, గోధుములు, చక్కగా ఫలించును. గురు శుక్రుల నడుమ కుజుడుండుటచేత రాజులకు జగము కలుగును. 11—12—37 మొదలు భయంకరముగు యుద్ధము జరుగును. తెల్ల ధాన్యములు విశేషముగా ఫలించును. చంద్రుడు పై స్వాధిపతిగా యుండుటచేత యుద్ధము జరుగును.

### సమిష్టిఫలితం

ప్రభవ బ౧౫ గురువారం 3౨-౧౫ మీనంలో కుజుడుచేరి మాఘ 3౦ వఱకు యుండుటచేత, శని యుండుటచేత రాజులకు మిక్కిలి కలహములు కలుగును.

శ్రీవ్యవ బ౬ వరకు మేష శుక్రుడు చైత్ర బ౧౧ వరకు బుధుడు మేషమున వైశాఖ బ 3 మేషములో సూర్యుడు యిట్లు 3 గ్రహములు కొంత కాలం యుండుటచేత రాజులకు కలహము కలుగును. చైత్ర బ 3౦ రవి, బుధుడు, శుక్రులు, చంద్రులు చేరుట బ్రాహ్మలకు చెరుపుకలుగును. మాఘ శు ౪ మొదలు బ ౭ వరకు మకరంలో గురు బుధులుండుటచేత వర్షము విశేషముగా కురియును.

కార్తీక శు ౬ చంద్రుడు మకర ప్రవేశమగును. ఆరోజు కుజుడు, గురువు మకరంలో యుండుటచేత వీర్ల 8 గ్గురు కలసి మకరంలో యుండుటచే రాజ్యమునకు చెరుపుకలుగవలయును. యుద్ధము ప్రబలముగా జరుగును.

మాఘ బ 3౧ మేష కుజుడు మాఘ శు ౧3 వరకు కుంభే రవి, శని, వీర్లమధ్య మీనములో యుండుటచేత లోకములోని జనులు విశేషముగా నశించిపోదురు. మార్గశిర శు ౬ మొదలు పౌర్ణమి వరకు విశేషముగా వానలు కురియును. కార్తీక మాసంబున బుధుడుదయము పొందుటచే లోకమున రోగములు యుద్ధము ఉత్తరదేశమున కరువును మనోవ్యథలు గలుగును. శ్రావణ ఆషాఢ వైశాఖ మాసములలో బుధుడుదయించినందున లోకములో శుభములు కలుగును. పైర్లు చక్కగా బండి కట్టుబడి బాగాగిట్టును.

గ్రహమూలికా రోగములో ముందు పాపగ్రహములు నడుచుటచేత అధికముగా చెరుపులు కలుగును.

రోహిణి నక్షత్రంబున శుక్రుడు అస్తమించినందున పశువులకు కీడు కలుగును. పంటలు అధికముగా పండును. వర్షములు బాగా కురియును. ఆర్ద్ర నక్షత్రమున వక్రత్వముపొందినందున గోధుమలు జొన్నలు కొర్రలు విశేషముగా ఫలించును, నదులు చక్కగా ప్రవహించును. హస్త నక్షత్రమున శుక్రుడు వుదయము పొందినందున ప్రజలకును. పశువులకును, కష్టముకలుగును. రాజులకున్ను కష్టము కలుగును. స్వల్పపాటి వర్షము కురియును. చిత్త, మఘ నక్షత్రములలో శుక్రుడు వుదయం, అస్తమానం కలిగినందున అధికముగా కీడుకలుగును. యీ కీడు యీ సం॥రం ఆఖరు కటుస్థించినందున పై సంవత్సరమునకు గూడ కలుగును.

ఆశ్వీజ శు 3 మొదలు దక్షిణ వీధియందు కుజుడు నడచుటచేత వర్షములు కురియవు. మానవులకందరికిని భయములు పొందునట్లు రాజులకు యుద్ధము కలుగును. యుద్ధము కలుగుటచేత వర్షదోషము నశించును. శని పుత్తఉత్తరాభాద్ర యందు సంబంధించుటచేత వానలు పంటలు అధికముగా కలుగును. దక్షిణ దేశమునందలి మధుర ప్రాంతమునకు చెరుపు.

క॥ మీనంబున శనియుండిన
వానలు పైరులును కెరును వసుమతిమీదన్
నానా దేశములందును
భూనాథులు సంగరమును, బొలియుదు రెప్పుడున్॥

గురువు మకరరాశియం దుండుటవలన పంటలు అధికముగా కలుగును. ధరలు దినదినము అభివృద్ధిగాయుండును.

3 నక్షత్రములయందు సంచరించుటచేత అధికముగా భయముకలిగి యుండును. కొంతదేశము కరువుకలుగును.

శని మీనములో యుండుటచేతను గురుశనులు పరివర్తనయోగము కలిగియుండుటచేతను శుభములు గలుగును.

ఈశ్వర సం॥గము నందున మానవులు విశేషముగా ధనికులగుదురు. సస్యములు విశేషముగా ఫలించును.

26—4—37 రాత్రి పశ్చిమ వాయువు భాగమున యింద్రధనస్సు వేశినది. పశ్చిమ ! వాయువు భాగమున ప్రజలు చెడిపోదురు. ఇదియుంగాక,

క॥ దొరకొని రాతిరి వరుసను
గురియగ పురహూతి ధనువుకువలయ బంధుం
దరుణమగు మెరుపుదోచిన
ధరణీశులు నొత్తురనియే.

అధికముగా రాత్రి వర్షముకురిసి ఆ వర్షములో ఇంద్రధనుస్సును చంద్రుడున ఎఱ్ఱని మెరుపును కనబడిన యడల రాజులు నొచ్చిపోదురు. యెన్నివిధములు చూచినా యుద్ధము జరుగు సూచనలు కన్పట్టుచున్నవి.

యింతకుమునుపు 5, 6 సంవత్సరములుగా దేశమెత్తుమీద పంచాంగములో ఆదాయము తక్కువ వ్యయముజాస్తి చూపుచుండిరి. యీ సంవత్సరమున ఆదాయమెక్కువ వ్యయము తక్కువ చూపించియున్నారు. యీ సంవత్సరమున వరి పైర్లు చక్కగా ఫలించును.

---


# మదనకామేశ్వర లేహ్యాం




బలహీనుల పాలిటి సంజీవి. మేహము, నిశ్శక్తి నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగువాటిని హరించి మంచిబలమును, కాంతిని వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బీలుచాలును. 20 తులములు డబ్బీ రు. 1—4—0.

## రోజాపుష్ప లేహ్యము

అజీర్ణము, గర్భవాయువు మలబద్ధమును ఖుడించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తులముల డబ్బీ రు.0—10—0 ఇంకా అనేక ఔషధములు గలవు. కోరిన క్యాట్లాగు యుచితముగాపంపెదము. పోస్టుఖర్చులు ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి—నెల్లూరు జిల్లా.


5 వ పేజీ తరువాయి.

గ్రామాధికారులైనా పిలుచునప్పుడు గ్రామంపేరు పిలుచుచున్నారు. అధికార్లయొక్కటే యిది జరిగినప్పుడు వారుగూడ సహించియున్నారు. యిది చాలా శోచనీయమైన సంగతి. యేమనగా గ్రామంపేరుతో పిల్చినప్పుడు ఆ పిలుపుకు ఆ గ్రామాధికార్లు పలుకుట మీరైనను అతనిని సరిగా పిలువమని మందలించజాలక పోవుట శోచనీయము. యికనైనను యీవిషయమై గమనించి యుందురుగాక.

రివిన్యూ ఇన్‌స్పెక్టర్లుగాని యింకా పై అధికార్లుగాని కరణములపై వారి కోపముయొక్కకసి తీర్చుకొనవలెనంటె సర్కారువారికి ఒక సులభమైనటువంటిన్ని, కరణములను హాని మొనర్చునటువంటిన్ని ఆయుధ మిచ్చియున్నారు. అది యేదనగా సర్వే ట్రయినింగు పొమ్మనుట. ఈప్రకారం వుత్తర్వుచేయుట అధికార్లకు సులభముగాని అనుభవించు కరణములకు తెలుసు దాని సుఖము. అండమానుల శిక్షతోపాటిదే. గవర్నమెంటువారు దీర్ఘాలోచనతో యీ విషయమై తగుమైన మార్పుట శ్రేయస్కరం.

తుదివిషయ మేమనగా మనతోపాటు ఇబ్బందులు పడు మన నౌకర్లు వెట్టివాళ్లు. వారికి కూడా యిప్పుడు యిచ్చు జీతం చాలా స్వల్పం. దానిని 10 రూపాయలకు హెచ్చించవలసియున్నది. వారుచేయుపనికి కాలవ్యవధిలేదు. అహోరాత్రము పని అని చెప్పవలెను. గాన వారివిషయంగూడా యోచించవలసినది.

### తీర్మానాలు.

1. గ్రామాధికార్లకు ప్రతివక్కరికిని నెలవకటింటికి 25-0-0 లు గౌరవభృతి యేర్పాటుచేయవలసినదిగా సర్కారువారిని యీసభవారు కోరుచున్నారు.

2. గ్రామనౌకర్లకుకూడా నెల వకటింటికి రు 10 లు జీతము యేర్పాటుచేయవలెనని సర్కారువారిని యీ సభవారు గోరుచున్నారు.

3. గ్రామాధికార్ల గౌరవనీయమైన వృత్తియని చెప్పబడునంత మర్యాదను చూపించవలసినదిగా పై అధికార్లను యీ సభవారు కోరుచున్నారు.

4. గ్రామ మునసబులనుగాని, కరణములనుగాని గ్రామమువిడిచి యితరచోట్లకుగాని, తాలూకాఫీసుకుగాని రప్పించినప్పుడు రోజువకటింటికి ఒక్క రూపాయబత్తా యివ్వవలసినదిగా సర్కారువారిని యీ సభవారు కోరుచున్నారు.

5. గ్రామాధికార్లు వారికి పై అధికార్లవలన గౌరవమును బడయుగోరినట్లే వారిక్రింది వెట్టిచాకిరి (Vi'lage Police Peons) పనులవారిని గౌరవముగ చూచుచు "గాడు" "గిడు" అని సంబోధించకుండు నట్లును సదరు వెట్టి చాకిరి పనివారు యీ సభవారిని ప్రార్థించుచున్నారు.

6. లోకల్‌బోర్డులు అనగా గ్రామపంచాయతీబోర్డులకు జిల్లాబోర్డులకు కరణములు మెంబర్లుగా నిలుచుటకు చట్టరీత్యా యేలాటి అభ్యంతరము లుండకూడదని సర్కారువారిని యీసభవారు గోరుచున్నారు.

7. గ్రామాధికార్లు శివాయి జమాసాగుచెయ్యకూడదని వుంకే నిషేధపు టుత్తర్వును రద్దుచేసి సామాన్య రైతులవలె శివాయిజమ చేసుకొనవచ్చునని వుత్తర్వులు చేయవలసినదిగా గవర్నమెంటువారిని ఈ సభవారు కోరుచున్నారు.

---

రాజాగారి పట్టాభిషేకము సందర్భమున యీ నెల 11, 13 తేదీలు సెలవుదినములుగ ప్రకటించబడెను.

# ఆశీస్సు

నారపరెడ్డి రామిరెడ్డిగారు.

తన చెమటనీటి ముత్తెముల
ధారగ ధాత్రికిచ్చి పేదసై
జని యుగచాళ్లపాలగు వి
షాద పయోదమునీతి తానునై
తన తను మాంస రక్తముల
ధారణి కిచ్చి సలాయుగాంచి భూ
జనులకు పంచి లేఖపమి
సాధుకృషీవల బీద దేహముల్
జనని వసుంధరారమణి
చారుకృపామృత శీతలంబులే.

---

## లంక రైతుల సమావేశము.

ఒక విలేఖరి.

28 ఏప్రెల్ 37 మధ్యాహ్నం 3 గంటలకు కోటిపల్లిసీమ చింతలలంకలో శ్రీయుత చిట్టూరి వెంకటనరసింహంగారి అధ్యక్షతను లంకరైతుల సభ జరిగెను. చుట్టుప్రక్కల గ్రామముల లంకరైతులందరు విచ్చేసిరి. జిల్లా రైతుసంఘముతో కార్యకర్తలు చిట్టూరి వెంకటదుర్గాప్రకాశరావుగారు, ప్రధాన కార్యదర్శి కొరపాటి పట్టాభిరామయ్యగారు సభకు హాజరైరి.

ఇదివరలో ఎస్టేటు ఉద్యోగస్తుల, మధ్య దళారీల మాయలలో పడి వేలకువేలు పాటలుపాడి వ్యవసాయంచేసి వికేమనష్టముపొందిన లంకరైతులు యిప్పుడు సంఘశక్తిని గుర్తించి రైతుసంఘసభ్యులుగా చేరి 9 గురు కార్యనిర్వాహక సభ్యులుగల లంకరైతుసంఘమును యేర్పరచుకొని ఆసంఘము చెప్పినటుల ఎల్లరు నడచుకొనుటకు తీర్మానించిరి. ఈదిగువ సభ్యులను కార్యనిర్వాహకవర్గముగా ఎన్నుకోవడమైనది.

చిట్టూరి వెంకటదుర్గాప్రకాశరావుగారు అధ్యక్షులు; ముద్రగడ నాగభూషణంగారు కార్యదర్శి; చిట్టూరి పాపారావుగారు కోదూరి వెంకటనారాయణమూర్తి, నంబూరి సుబ్బరాజు, కోడవటి చిన్నవేని జగోపాలరామకృష్ణయ్య, ములకల వీరరాఘవయ్య, వెంటూరి పెదఅమ్మినీడు గారలు సభ్యులు మిగిలిన సభ్యుని పూర్తి చేయుటకు కమిటీకి అధికారమివ్వడమైనది. ఈకమిటీపై అధికారము జిల్లాలంకరైతుల ఉపసంఘమునకు కాని పై అధికారము జిల్లారైతు సంఘమునకు గలదు. జిల్లా రైతుసంఘము తీర్పే కడపటి తీర్పుగా ఎంచబడును.

10—4—37 తేదీన విజయనగరం ఎస్టేటులంకపాటల సందర్భమున, పరస్పరము పోటీలను పెట్టకొనవద్దని లంకరైతులకు ప్రబోధించు కరపత్రములను పంచిపెట్టుచుండగా ... ప్రబోధవాక్యములు వ్రాసిన బోర్డులను లాగుకొనిన ఎస్టేటు ఉద్యోగులు సభవారు తీవ్రముగా ఖండించిరి.

---

తెనాలిలోని కొన్ని దుకాణములలోను, ... లోనున్న భగత్సింగు, రాజగురు ఫోటోలను పోలీసువారు సోదాచేసి తీసుకొనివెళ్లిరి.

---

## భయంకరమైన కోటపోలూరు పరిస్థితులు

144 సెక్షను.

ఏకొచ్చినా నెల్లూరు జిల్లాకే! నెల్లూరు నటవ్రమలో సివిలుకోర్టు డిక్రీని అమలు జరుపొద్దన్నది ప్రభుత్వం.

కోటపోలూరులోగూడ హక్కులేని ఏనుటపడుంవారు గుంటలు వగైరాలలో చేపలుపట్టకూడదని సివిలుకోర్టు యింజక్షన్.

సివిలుకోర్టు ఉత్తర్వును అమలుజరక్కుండా హక్కున్నవారు, హక్కులేనివారు కూడా చేపలుపట్టకూడదని మీటింగులు పికెటింగులుని షేధించే 144 సె. న్ను తగిలించారు.

న్యాయమైతే పోలీసు కుప్పసామయ్యగారు కోర్టు యింజక్షన్ను ధిక్కరించే హక్కులేని రాజాగారిపార్టీని గదా చేపలు తినకుండాచెయ్యాలె? ఇవుడు తినగూడదనడం న్యాయంగానే ఉన్నదంటారా?

నిలువుపైరు జప్తి

ఎస్టేటువారు కోటపోలూరును ఒక భయంకరరాక్షసిగా చెయ్యాలనో? ప్రపంచానికిది యొక ఐడియల్ నరకకూపాన్ని తయారుచేయాలనో ప్రయత్నిస్తున్నట్టుంది.

శాసనసభ్యుని విజయానికి తోడ్పడ్డ పినతండ్రి పేరారెడ్డిగారి అల్లుడు తనమాల వెంకటకృష్ణారెడ్డిగారు 24 తేదీ తన వరికోతకు మనుష్యుల తెచ్చుకొంటె డ్యూటీకొచ్చిన పోలీసు కానిస్టేబిలు దొరగారు మరురోజు రాబొయ్యే రాజాగారి జప్తీకి సాయపడేనిమిత్తం కూలివాండ్ల భయపెట్టి బెదరగొట్టాడు.

మరురోజు ఉదయం తహసిలుదారు పాకపల్లి, అమీనా, యిరవైమంది జవాన్లతో యీ పైరుదగ్గరకొచ్చి కోసిన యు 12 లు గాక నిల్వపైరును జప్తి చేశామన్నారు. దేనిని జప్తిచేశారో నకలివ్వమని పార్టీకోరారు. నకలు యివ్వము కోర్టుకు పోయి తెచ్చుకోమని చెప్పి అమీనాగారు తక్కినసైన్యం వెళ్లిపోయింది. తిరుగా కొంతసేపటి రాజాగారి తుఖడివచ్చి కోసిన యు 12 0 లు గూడ యీఫసలీకి జప్తీచేశామన్నారు రివిన్యూ ఇన్స్పెక్టరువారు. ఎంతకట్టాలనో బాకీ మొత్తం, జమాబందు నకలు యివ్వండి కడతామంటే యివ్వనన్నాడు ఆ రి.యిన్. గారు. డబ్బుకడతానన్నా రెండుపోజులు తంటాలుపెట్టి యితరులు అప్పమీద కట్టవలసిన మొత్తంతోచేర్చి రు 191 లు అసలున్నూ, 0—14—0 లు వడ్డీన్నీ కట్టుకొని జప్తీ విడుదలచేశారు. ఈ కర్మకాండంతా ఓట్లకొరకొచ్చిన తిప్పలు.

ఈలా దినదినం మహమ్మారిమాదిరి గ్రామంమీద పడి మసలుతుంటే ప్రభుత్వం ఊరకుండడం బాగుందా? పైపెచ్చు డ్యూటీమీద ఉన్న కనిస్టేబిలు ఈవిధంగా ప్రవర్తిస్తే పైవారు చూస్తుండడం ఉచితంగా ఉంటుందా? వెంటనే ప్రభుత్వం తగుచర్య జరపమని ప్రార్థన.

—పౌరుడు.

---

## పోలీసువారు - కోటపోలూరు.

నె 1112 రు పోలీసుగారూ!

నమస్కారం. పసుపుపెట్టెల ప్రచారం చేసిన పేరారెడ్డిగారి అల్లుడు వెంకటకృష్ణారెడ్డిగారు 24 తేదీ తన పైరుకోతకు కూలీలతెచ్చుకొంటే ;;యీపైరు రాజాగారు జప్తీచేశారు, మీరు కోతకు పోతే అరెస్టు చేస్తాం, రిజర్వుపోలీసుగూడ వస్తున్న''దని అబద్ధపుమాటలు చెప్పి భయపెట్టి కూలీల ఉదరదరిమి మరురోజు నిజంగా జప్తీవచ్చేదాక యీ బెదురుతో ఆపారటే!

అబ్బా! ఎఱ్ఱపెట్టెలో ఎంత దీపుమధు వున్నదిరా నాయనా!!!

ఈకథ కుప్పసామిగారు కాకపోయినా వారి పైఉద్యోగులైనా విచారిస్తారా?

—ఒక పౌరుడు.

---

భయము లేదు! భయము లేదు!

## అలారం పిస్తలు



జర్మనీ దేశములో బలిష్టమైన సామానులచేత తయారుచేయబడినది. ఇందువల్ల దొంగలను జంతువులను భయపరచి తప్పించుకొనవచ్చును. రాత్రివేళ తిరుగువారికున్ను, ప్రయాణీకులకున్ను, సహాయకారి అయినది. చూచుటకు నిజమైన రివాల్వరువలె వుండును. కాల్చినప్పుడు శబ్దము భయంకరముగా నిజమైన రివాల్వరు శబ్దమువలెవుండును. ఒకే తూరి 10 కేపులు ఒకటివెనుక ఒకటి కాల్చును లైసెన్సు అక్కరలేదు. తూర 10 ... పిస్తలు 1 టికి 50 ... బర్మాకిప్ప సైజు 6½ "X 3½" ధర పిస్తలు 1 టికి 50 కేపులతో రు 2—14—0. ప్రత్యేకము 50 కేపులకు రు 1—0—0. ఉపయోగించు విధము పాంప్లెటుతో అంపబడును.

కె. యస్. ఆర్. అండ్ బ్రదర్సు, వేపేరి, మద్రాసు.

---

పెళ్లూరు గోవిందరెడ్డిగారు.



వీరు వెంకటగిరి రైతునాయకులలో నొకరు. ఎస్టేటువారి కృపాదృష్టిలో అర్థం ఎల్లప్పుడూ వీరిమీదే ఉంటుంటుంది. 1931 మొదలు యిప్పటిదాకా దినదండాల్తోనే కాలం గడుపుతున్నారు.

---

## మార్లె రెడ్డిగారి దేశసేవ

కాషాయివస్త్రాలు కపటసన్యాసుల కుపకరించినట్లు ఖద్దరుదుస్తులు మారెడ్డిగారి బోర్డుగెలుపుకు కారణమైనాయి.

ఆనాటిదినాలు శాస్త్రారెడ్డిని దువ్వటం, కాంగ్రెసును పొగడటం కరణాలకు మొక్కటం, ఏరువాటుండగానే ఆరెప్పకొయ్యను తెగలకొట్టడం. ఇదీ! జరిగిన మర్యాద.

అసెంబ్లీఎన్నికలనాటికి అయ్యగారి రంగుబైటపడింది. రెడ్డిగారి కపటపసుపురంగుమీద, ఎస్టేటునున్న పునీస్లు పడేటప్పటికి అంతా ఎబుపే-రెడ్డిగారెంత రక్తవర్ణాన్ని పూజించినా? లోకమే మోసపుపురంగునే సేవించి ప్రపంచానికి బుద్ధిచెప్పింది.

ఓటునీలారా! పులులకంటే మేకవన్నెపులులే ప్రమాదకారులు. వచ్చే ఎన్నికలనాటికి మీరే అస్మదాదులను నీతిగఅపాలసిన పెద్దలు. మీరు నిద్రపోతిరా! లోకమే నిద్రపోతుంది. జాగ్రత్త! టార్చిలైటు చేతుల్లో పెట్టుకోండి దొంగల కోసరం-

రై—సీతారాం.

—దర్శి.

---

## చీకోలు-పోలేగుంట పంచాయతీ.

అనగా అనగా ఒకపంచాయతీబోర్డు ప్రపంచాడు 10 మాసాలవాడు అసిస్టాంటు పంచాయతీ ఆఫీసరుగారు దయతో-

పాల్తు పీనుకు రు 5 లు ఖర్చుపెట్టటంకంటే యీబోర్డు యేమీ పనిచేయలేదు. అయితే యింతవరకు పిల్లజబ్బుతో వున్న మాట నిజం; ఇకనైనా ఒక మీటింగు జరిపితే దేవదానవులు హర్షిస్తారు.

రు 75 లు పెన్నులువచ్చే చీకోలుకు 4 గురు మెంబర్లున్నూ, రు 50 లు పెన్నువచ్చే పోలేగుంటకు ఏడుగురు మెంబర్లు ఉండడం కొంచెం హాస్యకంగా ఉంది. ... మనం ... బాగానేవుంటుంది. ఏమంటారు!

—ఒక రైతు.

---

మార్కెట్టిల్లినట్టుగ ఇంద్రాగార్డి ఆకే ... రైతు పలకరాదుస్తీతి అయినది.

# మిషనరీలకు మహాత్ముని హితవు.

## హరిజనులచే నిర్బంధముగ పనిచేయించకూడదు.

హరిజనులను బాగుగా చూచెదమని ఆశ పెట్టియు, ముఖ్యముగా సవర్ణహిందువులు హరిజనులచే చేయించు చున్న బలవంతపు చాకిరీ నుండి తప్పించెదమని చెప్పియు క్రైస్తవమతములో కలుపుటకు ప్రయత్నించుచుండిరనియు, ఈమిషనరీల మాటలవిని కొన్ని గ్రామముల యందలి హరిజనులు కొందరు క్రైస్తవ మతము స్వీకరింతుమని బెదరించిరనియు పత్రికలలో ప్రకటింపబడియుండెను. హిందూ మిషను ప్రతినిధులును, హరిజన సేవక సంఘమువారును ఈహరిజనుల వద్దకుబోయి మాట్లాడి, పూర్వముకంటెవారిని బాగుగా చూచెదమని సవర్ణహిందువులచే వాగ్దానము చేయించినట్లు కనుబడుచున్నది. ఈప్రయత్నమువలన వీరు క్రైస్తవ మతము స్వీకరించుట తాత్కాలికముగా నాగిపోయినది. హరిజనులు క్రైస్తవమతమును స్వీకరించినచో సదరు మిషనరీలకు వచ్చులాభమేమోనాకు తెలియదు. మత విశ్వాసమువలన ఈ హరిజనులు క్రైస్తవ మతమునందు చేరిరని మొతవరకు చెప్పబడియుండునో కూడ తెలియదు. కాని ఈవిషయము మాత్రము నాకు తెలియును. మతాంతరులనుగా చేయు ప్రయత్నము సంఘముయొక్క నీతిని చెరుచును అనుమానము, వైషమ్యము కలుగజేయును. సంఘముయొక్క సర్వతోముఖాభివృద్ధి నరికట్టును. బాగుగా చూచెదమని చెప్పితమ మతములో ప్రజలను చేర్చుకొనుటకంటె హరిజనుల యిబ్బందులను తొలగించుటకు హరిజన సేవకులు చేయుచున్న ప్రయత్నమునందు మిషనరీలు తోడ్పడుచో వారిసాయము సంతోషపూర్వకముగా నాహ్వానింపబడును. సంఘనిర్మాణము త్వరగా జరుగును.

> బాగుగా చూచెదమనిచెప్పి మిషనరీలు ఇతరమతస్థులను తమమతములో చేర్చుకొనుట కంటెను హరిజనుల యిబ్బందులను తొలగించుటకు హరిజన సేవకులు చేయుచున్న ప్రయత్నమునందు మిషనరీలు తోడ్పడుచో వారి సాయము సంతోషపూర్వకముగా నాహ్వానింపబడును.
>
> * * *
>
> హరిజనులు తమ సోదరులనియు మానవుల కివ్వదగిన గౌరవమిచ్చుట యవసరమనియు, వారు చేయుచాకిరీకి తగిన ప్రతిఫల మంద చేయుట అవసరమనియు సవర్ణులు గ్రహించవలెను.

మిషనరీల పద్ధతులను విమర్శించుటకునే నీవాక్యములను వ్రాయుటలేదు. సవర్ణులను ప్రబోధించుటకు వ్రాయుచున్నాను. చిన్న భూస్వాములు హరిజనులచేతను, యితర నిమ్నజాతులచేతను చేయించు బలవంతపు చాకిరి భారతదేశమందంతటను ప్రబలియున్నది. ఈచిన్న భూస్వాములు చాలవరకు హిందువులు, హరిజనులును, యితర నిమ్నజాతుల వారును బలవంతపు చాకిరీని న్యాయసమ్మతముగా ప్రతిఘటింప వచ్చును, వారు తమ హక్కులను క్రమక్రమముగా గ్రహించుచున్నారు. తమహక్కులను అమలు పరచుకొనుటకు వారికి సంఖ్యాబలమున్నది. కాని తప్పక పోయినప్పుడు సవర్ణులు హరిజనులకు లొంగుటలో అందమేమున్నది. హరిజనులు తమ సోదరులనియు, మానవుల కివ్వదగిన గౌరవమిచ్చుట యవసరమనియు, వారుచేయుచాకిరీకి తగిన ప్రతిఫలమంద చేయుటకు తగుననియు సవర్ణులు గ్రహించుట మేలు.

హరిజనుల మిత్రత్వమును సంపాదించుటయు, వారిస్థితిగతులను వివరముగా తెలిసికొనుటయు, హరిజనుల యెడల సవర్ణుల విధ్యుక్తమును మృదువైనవాక్కులతో సవర్ణులకు తెలుపుటయు హరిజన సేవకుల విధ్యుక్తము. సవర్ణులచే సంఘబహిష్కృతులుగాను, న్యాయశాస్త్రరీత్యాహక్కులు లేనివారుగాను చేయబడిన హరిజనుల యెడల సవర్ణుల ధర్మమును హరిజన సేవకులు మృదువాక్కులతో తెలుపదగుదురు.

చచ్చిన పశువుల చర్మములో హరిజనులనుండి సవర్ణులు సగముచర్మము పుచ్చుకొనుచున్నారని నాయొకటనున్న పత్రికవలన తెలియుచున్నది. ఇదిమామూలుపద్ధతిగాలేదు. గొడ్డుచచ్చినప్పుడు ఆసామీలు దానిని హరిజనులకిత్తురు. హరిజనులు దానిని యిష్టమువచ్చినట్లు చేయవచ్చును. కొన్నిచోట్ల హరిజనులు చచ్చిన గొడ్లను మాత్రమేగాక, వానిని తీసుకొనిపోవుటకు కొంత కూలికూడ యివ్వబడుచున్నది. ఈవిషయమును బాగుగా విచారించి పరిష్కరింపవలెను. హరిజనులను సవర్ణులు బాగుగా చూచినచో సవర్ణహిందువులకు చచ్చిన గొడ్లనిన అసహ్యములేనిచో మైలపడుదురను మూఢనమ్మకములేనియు వారికి లేనిచో చచ్చినగొడ్ల చర్మమును తీయు పద్ధతినివారు నేర్చుకొని లాభపడవచ్చును. చచ్చిన గొడ్లను తీసివారవేయు పనిలో తమకు సహాయముచేయగల హరిజనులకును వారు లాభము కలిగింపవచ్చును.

---

# మహాంత్రాలాకాలో ఇద్దరు

(సంచారి.)

### ప్రథమభక్తుడు వరదారెడ్డిగారు.

వీరొక గొప్పత్యాగవంతులు, రాజభక్తియందు పేరుబడ్డ సువాణబంధువులు. వీరంటేనే వాగ్గుమహప్రసిద్ధియ సాహెబులకు వాడలు. ఎస్టేటు వారు ప్రజలకేదైనా లాభం చేయాలంటే రెడ్డిగారి సాయం తీయాల్సి. వీరిత్యాగాని కొక మచ్చు:— తన పేర్యగాడికిచ్చేంత జీతం లేకపోయినా తన అన్నకుమార్తె వెధవ రివిన్యూ ఇన్స్పెక్టరు ఉద్యోగంలో పెట్టి రు 15 ల జీతం తీసుకొని అత్యంతత్యాగం చూపిన లోకోపకారి. ఈకన్నె, గొడ్లకాలోచేరి, అడవిసరిసంఖ్యా పారితోషికంగా కాపోలు! ఆకాస్త రివిన్యూఇన్స్పెక్టరు ఉద్యోగాన్నికూడ ఊడబెరికి గ్రహాంతీకేశారు. "మూణ్ణాళ్ళభోగానికి మూటిపాపాలు గౌరవించుకొన్న"ందుకు ప్రజలంతా హారతిబట్టి చేతేలుగొట్టారు.

తిరుగా ఎన్నికల్లో రెడ్డిగారి శకం ప్రవేశపడ్డది. తానుచెప్పినట్టు నడువని గుడ్డిగుర్రాన్ని, తన అల్లుడిక్కన్నే చెల్లని అఖండపలుకుబడి, జీతం బత్తెంలేని ఉద్యోగం, ఇవి రెడ్డిగారికి అయాచితంగా లభ్యపడ్డ అదృష్టాలు. దీన్తో వీరిముఖారవిందం వికసించి తూపిరిచెరువంత అయింది. అబ్బా! అదిమొదలు వీరి పర్యటనం, వీరికష్టం, వీరిమనోబాధ, అన్నీ పెరిగిపోయింది. ఎన్నికల్లో వీరుబెచ్చిన ఓట్లు చింపీగంపలతో చింపేసివేసు. మహారాజ్ కుమార్ గారు గెల్చారంటే వీరికృషితోనని చెప్పాలి. ఎన్నికల్లో చెయిచేసుకొన్నందుకు తగినఫలితమే లభించింది. అదిమొదలు వీరి ప్రజ్ఞలకు మెచ్చి అరవసాంబార గారు వీరికొక కలెక్షను ఉద్యోగం ప్రసాదించారు జీతంలేని గౌరవసూచకంగా. అన్నం నీళ్లు లేకుండా ప్రతి ఊరూ తిరిగేవాడు. కనుపడ్డవాడితోనంతా కిస్తువసూలు మాటే, తన అఖండసేవను గూర్చే ప్రస్తావన. ఏకరణందగ్గరకు వసూలుడ్యూటీమీద పోయినా రెడ్డిగారు గమిడిదాటేదాకా, దస్త్రంకట్టి తలకిందబెట్టుకొని పడుకునేవారు వసూలు మర్తరవ్ చేసి. రెడ్డిగారుదాటితే అప్పుడు తిరుగా వసూలు. అంటే— రెడ్డిగారి పలుకుబడి కరణాలవద్ద అంత చెల్లేదన్న మాట.

ఇంత అపారసేవకు కారణమేమా? అని జ్యోతిశాస్త్రజ్ఞులు విచారణసేయగా తేలిన సారాంశమేమిటంటే? అందర్నీ ఏడిపించి పండకపోయినా కిస్తులుకట్టించడం. తాను కట్టవలసిన రెండువేల కిస్తుకుగా రు 700 లు మాత్రమే కట్టి మిగతా నాగాపెట్టడం; ఇతరరైతుల సంగతి తేలాఉంచి తనవంతుకేదైనా యు 50 లకు రిమీషను కావాలని కోరటం. ఇదీ! రైతుపెద్దల రాజసేవ. దీన్తో ఏంతేలుతున్నదంటే? నష్టపడ్డవాడు కుంగిపోవడం, లాభపడ్డవాడు తేలిపోవడం— ఇదీ! నేటి రైతుపెద్దల— రాజశేఖరుల-త్యాగం, ధర్మం. కొందరు స్వార్థపరుల కోసరం, ప్రజాసామాన్యం ఆహుతి అవడం నేటి రాజనీతి— ప్రజాసామాన్యం చేత ఓట్లిప్పించడం, తెల్లాథం మళ్ళ దలారీలు సంపులోచనం—అల్లాం తాలూకాగారూ! ఈశర వీళ్లకాలల ధర్మశాస్త్రాల్ని కాలం ఒప్పుకుంటుందా? పిచ్చి!! ఇక అది ఇంకడిగేరాదు.

### ద్వితీయులు రామకృష్ణారెడ్డిగారు.

రెడ్డిగారు యీ ప్రాంతాలకాల్యలకు పరిటుంటేని చక్రవర్తి పూర్వం. ఎస్టేటుకు ఏలా ఐతేనేం! ఆరువేలు ఋణం తేలింది బకాయీలకాస్త్ర. ఎస్టేటు యిలాకా పెద్ద కుటుంబాలజీవంతా ఈ పరిలోనే దుత్తుబడిపోయ్యాయి. దక్షా దగ్గరానికి లేదు; ఆయాం పన్నగెలిపోయింది. మిరపచెట్ల ఫలితానికి శాపం తగలడం, కూలిరి చెరువుక్రింద పండకపోవడం, సంవత్సరానికి పదిహేనువంద లెలాచెలుకుంది రెడ్డిగారి బోసాణాన్నుండి! ఈ గుడిబండతో జమీన్ రైతు సంఘస్థాపకులలో ఒకరైన వీరు రాజభక్తి స్థానంలో చేర్రాలంచేసి కిసాలిలుకాయని లంచపు పల్లెరం దాఖలుచేశారు. కుమారరాజా సాహెబులవారు ప్రజలకోసరం రెండోసారి శాసనసభ సేవటానికి ఇంగ్లాండుకెళ్లే సందర్భంలో వీరిచేత హారతిపళ్లెరం బట్టింది వీరి పడి జూచారు అదిమొదలు అప్పుడప్పుడు వరిపిడి కాలిమీద దుడ్డుకర్ర చూచి వన్నె హెచ్చుదంపల్ల సువాణపురీస్టుల్లో మొదటిక్లాసులో వ్రాయు మన్నారు. దీన్తో వీరి విజయ పట్టాభిషేకం పూర్తి అయిందన్నమాట. మహారాజ కుమార్ గారి పాదధూళితో కాలిరెడ్డిపాలెం రెడ్డిగారి గృహం పునీతమైనవాడు (రు 50 ల ఖర్చుతో) దొరగారి ఉత్తరువైంది. ఆరువేల డిక్రీలకు రు 450 లు తీసుకొని రద్దుపరచమని-దీనిప్రభావమే వారాకారు పోలింగుస్టేషనులో మగాటికి సగం దొరవారి కుంటిగుఱ్ఱంమీద ఓట్లుపడడం. దీని ప్రభావమే యీసంవత్సరం రు 1500 ల కిస్తుకు రు 500 కట్టి తక్కిందినైవేద్యంక్రింద జమ వ్రాయడం. రాజభక్తి ప్రభావమంటే ఇదీ!

రైతులారా అందరు రాజభక్తి ప్రభావాన్ని సేవించారంటే ఇట్టి వరాలన్నీ సంప్రాప్తమవతాయన్నమాట.

ఇంతా-రాజాలు, సువాణపు రాజభక్తులు, ఉద్యోగులు, ప్రమదగణాలు, వీరంతా భూంచేసి అవిధేయులపాత్తు. విధేయులంటే కిస్తుకట్టనివారన్నమాట. ఇదీ! అంతరార్థం!

---

# "తెలుగు లా" బుక్కులు.

| | |
|---|---|
| ఎస్టేటుల్యాండుఆక్టు (యినాములఆక్టుచేర్చి | 1-4-0 |
| ఋణ పరిష్కారచట్టము 1—1—37 నుండి అములు | 0—5—0 |
| హిందూపుండ్ల చట్టము | 0—6—0 |
| గ్రామకోర్టులచట్టము (సివిల్ క్రిమినల్) | 0—8—0 |
| రిజిస్ట్రేషన్ ఆక్టు | 0—12—0 |
| లిమిటేషన్ ఆక్టు (వ్యవహారముల కాలదోషము) | 0—6—0 |
| హిందూలా సారాంశము (1929 సవరణలు చేర్చి) | 0—8—0 |
| ఆస్తి ట్రాన్స్ఫర్ చట్టము | 0—8—0 |
| ఫ్యాక్టరీ ఆక్టు | 1—0—0 |
| సివిల్ ప్రొసీజరుకోడ్డు (1936 సం॥ సవరణలతో 600 పేజీలు) | 3—8—0 |

తెలుగు లా రిపోర్టులు (ప్రతినెల తే 1, 15 తేదులందు బుక్కులుగా వెలువడును. అన్ని హైకోర్టుల ప్రివికౌన్సిలు తీర్పులు క్రొత్తఆక్టులు జీ. ఓ. లు ప్రకటించబడుచుండును. సంవత్సర చందా 8—0—0

మేనేజరు

తెలుగు లా జర్నలుఆఫీసు, నెల్లూరు.

# పోమసిల ప్రాజెక్టు.

నెల్లూరు, చిత్తూరు జిల్లాల రైతు మహాశయులకు మనవి.

గవర్నమెంటువారు ఈ 19 వ శతాబ్దాదిని నెల్లూరు, కడప జిల్లాల సరిహద్దున నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా పోమసిల, కొల్లాపురగ్రామములకధ్య పశ్చిమపర్వతమునకు సుమారు 200 అడుగుల ఎత్తుగనున్నట్టియు 'మల్లెంకొండ' (వెలికొండలోని) ఒక భాగమునకు మధ్యభాగమునుంచి పెన్నానదికి అడ్డముగ కట్టకట్టి నీరు నిలవచేసి, ఏ జలప్రవేశమునకు స్థిరము మునగని ప్రదేశములను నెల్లూరు జిల్లాలోని కోవూరు, ఉదయగిరి, ఆత్మకూరు పడమరభాగము, రాపూరు తాలూకాలను, సదా ఈ జిల్లాఅంతేయుండు, చిత్తూరు జిల్లాలోను కొన్నిలక్షల యకరముల భూమిని పారుదల చేయవచ్చునని సంకల్పించి "ఇరిగేషన్ సెక్షన్" చేసి ఒక చిత్తు ఎస్టిమేటు తయారుచేసియుండిరి.

దానికై వివిధములగు ప్లానులు, భూశోధనలు గుత్తకట్టిడములు విమర్శలు జరిగెను. సుమారు రెండులక్షల ద్రవ్యము ప్రభుత్వము వ్యయపరచి కొలతలు, కాలువలు, ప్రత్యేకం మొదలగు వాని యందు సంతృప్తి తెంచిరి. కాని నదీగర్భమున అట్టడి నిలుచుటకు తగినంత గట్టిపునాది యేర్పడునాయని సంకోచించిరి. దాని కీ దేశపు ఇంజనీయరులు గట్టి పునాది యేర్పడుననిరి. ఇట్టి గొప్ప జలాధారముల నిర్మించునెడల ప్రభుత్వమువారు వారిదేశపు ఇంజనీయరుల సలహాల బడయుట ముఖ్యమగుటచే కడప ఆంగ్లదేశమునుండి "జియాలజీ" శాఖలోని ఒక ఇంజనీరును రప్పించిరి. వారిహాస్పెక్టు నదీగర్భమును పరీక్షించి అట్టడికి స్థిరమైన పునాది నిలువదని చెప్పిరి. అంత ఈ జలాశయ నిర్మాణము ప్రభుత్వమువారి దృష్టిపథమునుండి దూరమయ్యెను.

ప్రస్తుతము గవర్నమెంటువారి ఆలోచనయందున్న "తుంగభద్ర" ప్రాజెక్టు నొకవేళ నిర్మించినను, దానిచే సైతం చేర్కొనబడిన తాలూకాలకు గాని, చిత్తూరు జిల్లాకుగాని అవంతయు నుపయోగముండదు. అందుచే బహుజనోపయోగమగు ఈ పోమసిల ప్రాజెక్టును నిర్మించుటయందు అట్టడి ఎట్లు స్థిరత్వమును కొందగలదో, దానిని పునరాలోచించుట అందరి కర్తవ్యమే, అయినను ముఖ్యముగ నెల్లూరు, చిత్తూరు జిల్లాల రైతులకెంతయు తప్పనిసరిగ నేర్పడినది.

ఇంజనీయరింగు విద్యావిశారదులును, పరోపకారియు మహామేధావియు నగు మైసూరు ప్రభుత్వ పూర్వపు దివానైన సర్. యమ్. విశ్వేశ్వరయ్యగారిని స్వదేశస్థులేగాక, ఖండాంతరవాసులు సైతము గౌరవించి గొప్పజలాశయ నిర్మాణమున వారి సలహా బడయుచున్నారు. అట్టి దేశోపకార పరాయణుని, మేధావిని, మనము ప్రార్థించి, ఆహ్వానించి ఈ జలాశయ విషయమై సలహాపొందుట మంచిదని తలచెదను. వారు 'జియాలజీ' శాఖవారికి సహితము బోధపడని విషయములు అనుభవమువల్లను, ప్రజ్ఞావిశేషమువల్లను బయలుపరచి చెప్పగలరనియు ప్రస్తావన జలాశయమెట్లు స్థిరత్వయోగము బడయగలదో నిర్ణయించెగలరనియు తలచుచున్నాను. ఈప్రాజెక్టు విషయమై వారు వెలియవచ్చినంతవరకు వ్రాసితిని. ఎక్కువ వివరముల విజ్ఞులు పత్రికాముఖమున తెలుపవేడుచున్నాను.

ఇట్టి మహోత్కృష్టకార్యములందెవ్వరు పాటుపడుదురో వారు ప్రజాదృష్టిపథమున ధన్యులగుదురనుట కెట్టి సందియమును లేదుకదా!

# కంతేటి బీదరైతుల దురవస్థలు.

సుమారు ఆరునెలలు మాసములనుంచి మా గ్రామమందు జనులు అల్లరులు విపరీతములై జనులకు తెలుపుటకు నసాధ్యముగా యున్నవి. ప్రజలు పంటలుపండక పశువులకు పచ్చికబయళ్లులేక పలు యిడుములనొందుచున్నారు. అందులో ఈసారి కూడ భీకరంబగు దయను యీసంవత్సరమే కొట్టవచ్చిన తుఫానుతోటలు అంతరించి రైతులకు నష్టములను కలిగించినవి. రైతులు ఆలుబిడ్డలను పోషింపలేక తిండికి మలమల మాడుచున్నారు. పశువులు గడ్డిలేక క్షీణించుచున్నవి. యిటువంటి యిడుములలో రైతులు చిక్కి దరిచేరలేక బాధలుపడుచుండగా జడ్డీలలోనే మిరుతి పోయినట్లు తప్పులు చేసిన పనులు నిషేధముగా యున్నవి. మా గ్రామములో యిద్దరు పెద్దలు యీ తప్పులను దరిచేర్చి వారికి పెట్టుబడికట్టి యీ నీచకార్యములను చేయించుచున్నారు. యిండ్లలో యున్న స్త్రీలను బయటకు లాగుకొనివచ్చి ఘోరమైనపనులు సల్పుచున్నారు బయట పండుకొనుటకు వీలులేకుండ రాళ్లను విసరుచున్నారు. యిండ్లలోయున్న ధాన్యముల సహితము మంటగలుపుచున్నారు. గ్రామమందు రైతులు తిండిలేక మలమలమాడుచుండగా పెద్దలు యీ పనులు చేయించుట శ్రేయస్కరముగాదని మా మనవి. అటుల చేయించినను వారిని మేమే మియ్యము చేయజాలము.

పెద్దలారా! యికనైనా మాయందు కోపగించక యిట్టి దురాచారములు గావింపవద్దని మీకు మేము అనేక నమస్కారములు చేయుచున్నాము. మీరే మాకందరకు సుఖమొసగ్యగల "దాత"లని మేము ప్రార్థించుచున్నాము.

సూరపనేని వెంకటకృష్ణయ్యచౌదరి.
యువజనసంఘ కార్యదర్శి, కంతేరు.

కాంగ్రెసువారు అధికారము నిరాకరించి ప్రజలకొసంగిన వాగ్దానముల భంగపఱచి ద్రోహమొనర్చెననుమాట సార్థకముగుటకు నేటి మంత్రిమండలి కాంగ్రెసేతరమైనను, నిట్టికార్యముల ప్రవేశించి అయాచితోపకారముల నొసర్చి ప్రజాభీష్టమునకు సాయపడుదురని నమ్మెదను.

నెల్లూరు, చిత్తూరు జిల్లాలందలి రైతులలో, విద్యావంతులు, ధనవంతులు, రాజకీయవిజ్ఞానులు, ఉపకారులు యెందరెందరో గలరు. వారికీవిషయము తెలియనిదిగాదు. కాని వారికి కర్తవ్యము జ్ఞాపకముచేసి విరమించుచున్నాడను.

—అగస్త్యరాజు, సుబ్బరాయుడు.

# కోవూరు తాలూకాలో అపరాధములు

కోవూరుతాలూకాలో యీసంవత్సరం సకాలమునకు వర్షములు లేక వరిసైరు బహువిరసముగా పండినది. అనేకమంది రైతులకు పెట్టుబడికూడా రాలేదు. చిన్నరైతులందరు శిస్తులు కట్టుటకే బాధపడుచున్నారు. తహసీల్దారువారు పట్టుపట్టి చిన్నలోపమునకు సయితము వారికి పూర్తి అధికారము యెంతయున్నదో అంతయు ప్రయోగించి అపరాధములు విధించినట్లు తెలియుచున్నది.

వరిసైరు సరిగా పండమిచే చిన్నరైతులు రాగిసైరు పెట్టి ఏ ఒకతడికో నీరు తీసుకొనిరను నెపమున యెకరమునకు నాలుగురూపాయల ఫలితము కూడా కాని యీ పేదవారిపై ఆరురూపాయలు అపరాధము విధించిరి.

మలిశెట్టి పూట నీటి పారుదలక్రింద కొన్ని వందల యెకరములు సాగుచున్నది. వీరికి యేకాలమునకు చెరువునీరు యిచ్చుటగాని యెండిన ముజరా యిచ్చుటగాని ఆచారము లేదు. ఈపూట నీటితో రెండవకారు సాగుచేసినను ఫలితము యె 1 కి యిరువైరూపాయలకు మించకున్నను, పదునెనిమిది రూపాయలు అపరాధము విధించిరి.

1937 సంవత్సరం మార్చి నెలాఖరులో నాటిన అరటిచెట్లకు అపరాధము. కొన్ని సంవత్సరములుగా అపరాధములులేక కాల్వనీరు కట్టుకొనుచుండిన నారింజచెట్లకు విపరీతఅపరాధములు. 6 మాసముల సైరగు మొలగొలుకులు 3 మాసమున యెండిపోగా దానిస్థానే కేసరి సైరుపెట్టినందులకు అపరాధము. కుడకు రైతు తనపొలములో నాటిన గుమ్మడి చెట్టు తీగలు పశువులు కొఱకకుండుటకై కంపమండ వేసియుంచగా ఆతీగలు సర్కారు పోరంబోకులోనికి ప్రాకినవని అపరాధము విధించిరట.


వీటి నంతయు జమాబంది ఆఫీసరుగారితో యెంత మొఱలిడినను అపరాధములు తగ్గింపక, జిల్లాకలెక్టరుగారి ఉత్తరువులనియు వారికి అపీలు చేసుకొనుమనియు చెప్పుచుండిరి.

వేనరువేలుగా గల యీ అపరాధముల పేదరైతులు కలెక్టరుగారివద్ద ప్రత్యేకముగా అపీలు చేయలేక తహతహ పడుచున్నారు. జిల్లాకలెక్టరు వారు విశాలహృదయులై తగుచర్య తీసుకొందురుగాక.

బొమ్మా శేషురెడ్డి
కార్యదర్శి,
జిల్లా రైతుసంఘం.


## రు 1-4-0 లకు మూడు గడియారాలు,

యింకా 1675 బహుమతులున్నూ.



కమ్మని వాసనలు గుమాయించే ఓటోడిల్ సెంట్ సీసాలు 18 ఒకసారి రు. 1-4-0 లకు కొనువారికి ఉచితంగా వొకరైల్వే డబ్మ్కేటు గడియారమున్నూ వొక బంగారు గిల్టుచేసిన డమ్మీచేతి గడియారము పట్టాతోనున్నూ, వొక గిల్లెట్ సెక్ టీకేజు, తీవరం చేసుకొనే సబ్బు, షేవింగ్ బ్రష్ పౌడర్ డబ్బీ, వొక అద్దం, షేవా కత్తి, 850 అడుగుల దూరం ఫోకస్ చేసే వొక టార్చిలైట్, 14 కారటు రోల్డుగోల్డ్ పాళీగల వొక ఫౌంటెన్ కలము, వొక పెట్టుగుండీలు, రోల్డ్ గోల్డ్ ఉంగరము, మరి 1252 ఫ్యాన్సీసామానులుగాని, లేక వొక బర్మను "బి" లైసెన్స్ గాని (మామంచి సామానులతో, 5 సంవత్సరాల గ్యారంటీతో) ఇవ్వబడును. ప్యాకింగ్ పోస్టేజీ ఖర్చులు 0-14-0 లు ప్రత్యేకము.

**DUTTA & Co,** (Z. A.) 15/1, JAYMITTAR,
P. O. Hatkhola (Calcutta)



## రోగరత్నాకరము.

(అపూర్వ వైద్యగ్రంథము)

శ్రీమాన్ ఆయుర్వేదభూషణ పండిత యేటూరు శ్రీనివాసాచార్యుల గారిచే వ్రాయబడిన ఆంధ్ర తాత్పర్యవివరణ సహితము ముద్రణము నగుచున్నది. త్వరలో వెలువడును.

వివరములకు
ఇండియన్ మెడికల్ స్టోర్సు అండ్ డిస్పెన్సరీ,
నెల్లూరు.



## కోకోక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 230 పేజీలుగల పుస్తకము ధర రూ 1-0-0 పోస్టు ఖర్చులు. 0-5-0 ఇందులో స్త్రీ పురుష శృంగార రహస్యములు, తయ్యార్నిహా మర్మములు గలవు.

## ముద్దులు మర్మములు

పడకటింటి ముచ్చటలు, రతి సంబంధమగు అనేక మర్మవిషయము లిందు గలవు. 8 పటములతో 140 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రూ 0-8-0 పోస్టు ఖర్చులు 0-5-0. కొక్కోకము ముద్దులు మర్మములు ఒకేదఫా తెప్పించుకొనిన పోస్టు ఖర్చులతో 1-12-0

## కుటుంబిని స్వబోధిని

కోట్లు, బ్రౌజులు, షర్టులు, జాకెట్టు కత్తిరించికుట్టు క్రొత్తపద్ధతులు డ్రాయింగులతోగలవు, స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథముచూచి సులభముగా నభ్యసింపవగినది, ధర రూ 0-10-0.

పోస్టు ఖర్చులు అణాలు 4.

మహారాజ పుస్తకశాల.

అరుణాచలమొదలివీధి 18 లీటు, మద్రాసు.



## ఉచిత బంగారు కవచము

మహాశక్తి పూజకొరకై రు.3-0-0 తక్కువలేకుండ పంపవలెను.

లక్షలాదిగా తెప్పించినను నెరవేరని కోరికలు నెరవేరగలవు. దీనిఫలితమును పొందుటకు ఏమాత్రం కష్టపడనవసరము లేదు. ఇది "వశీకరణమంత్రము" అప్రయత్నముగా ఫలితమిచ్చును. ఏ స్త్రీని కోరుచుంటివో ఆస్త్రీ ఎంత కఠినమనస్సు కలిగియున్నప్పటికిన్నీ నీవు కవచము ధరించిన నీయందుకోరికగల్గి నీతో ఎల్లప్పుడూ వుండుటకిష్టగించును. నిరుద్యోగులకు తేలిక సాధిపృద్ధిని కలుగజేయును. మరియు, వ్యాపారము, వ్యాజ్యములు, లాటరీపందెములయందునీకు జయమునసునిశ్చయము. మరియు నీకుగానున్న కష్టములను తొలగించి దుష్టగ్రహబాధ నివారణ గావించును.

పండిట్. ఆర్యవైద్యాశ్రమం,
నాగావళినదీతీరం, చికాకోల్.
Free Book-let on application

# చైనాదేశపు సామాజికోన్నతి

## కార్మికులకొరకు ప్రభుత్వ మొనర్చిన ప్రశంస నీయమగు యేర్పాటు.

పి. సుబ్రహ్మణ్య చార్యులు.
(సాహిత్య విశారద-హిందీ.)

చైనాదేశము చాల వెనుకబడియున్నదనియు గృహకలహములలో మున్నమైయున్నదనియు తలచుచున్నారు. కాని చైనా గృహకల్లోలము లెంత కలుగుచున్నను చైనా రాష్ట్రీయ ప్రభుత్వము రాష్ట్రీయ సంఘటనమందు క్రమేణ తన శక్తి నభివృద్ధిపరచుకొనుచు నేయున్నది.

చైనాలో రాజకీయోన్నతియేగాక సామాజిక సమస్యలను పరిష్కరించుటయందు సఫలతగూడ గలుగుచున్నది. కార్మికుల కనీసపుకూలిని చట్ట రూపమున నిర్ధారణము చేయవలసినదను సిద్ధాంతం హిందూదేశీయ కార్మికుల ముఖ్యకోరికయైయున్నది. ఇట్లు యేర్పాటుచేయుట అసంభవమని భారత ప్రభుత్వమువారును, మిల్లుయజమానులును తెలుపుచున్నారు. కాని ఈ సిద్ధాంతమును చైనా ప్రభుత్వము మాత్రము కార్యరూపమున జరుపుచున్నది. చైనాలో మిల్లులలోను, ఇండ్లలోను ఇతర ఉద్యోగము వ్యవసాయములలోను పనిచేయు కార్మికులకు కనీసము యివ్వదగిన కూలిని చట్ట రూపమున నిర్ధారణ చేసియున్నది. ఈచట్టము యొక్క ఉపయోగము సంక్షేపముగా యీ క్రింది విధముగా నగుచున్నది.

ప్రతిజిల్లా లేక మునిసిపాలిటిలో తొమ్మిది లేక పదిహేనుగురు సభ్యులుగల ఒక కమిటీయుండును. ప్రతి కమిటీలోను జిల్లా లేక మునిసిపల్ అధికారుల ప్రతినిధులు ఒకరిద్దరును కార్మికులు, మిల్లుయజమానుల ప్రతినిధులు నలుగురు లేక అయిదుగురును ఉందురు. ఉద్యోగ, పరిశ్రమల పరిచయము గలిగియు వానితో ప్రత్యక్ష సంబంధము లేని ఒకరిని కార్మికులును మిల్లు యజమానులును కలసి మరియొక ప్రతినిధిగ యెన్నుకొందురు. పరిశ్రమల విభాగమంత్రిగాని ప్రాంతీయ అధికారిగాని అవసరమునుబట్టి ఒక ప్రతినిధిని నియమించును. అట్లు మంత్రిగాని, అధికారిగాని నియమించనప్పుడు జిల్లా లేక మునిసిపల్ ప్రతినిధియే ఆ కమిటీకి అధ్యక్షుడగును. కమిటీ పరిమితి రెండు సంవత్సరములు.

### కార్మికుల భోజన గృహవసతుల ధ్యానము.

కార్మికులకు కనీసము యివ్వవలసిన కూలిని ప్రభుత్వమువారు చట్టముద్వారా నిర్ణయించుటలో వారి జీవనపరిస్థితులయందు ధ్యానముంచుచున్నారు. కార్మికుడు తనకును తన ఆశ్రితులకును భరణపోషణములకు చాలినంతటిగా వారు [illegible]ంచు కూలి యుండుట అవసరము. చిన్న [illegible]కిచ్చు కూలి పెద్దవారిలో సగము ఉండును. ప్రతిదినము వచ్చు ఆదాయమును బట్టి యీకూలి యేర్పాటు చేయబడు చున్నది. కాని దానిని అధికముగ పనిచేయుదినములలో యిచ్చు కూలిని బట్టి గాదు. ఏదో కొందరు చేరి యీకూలిని తగ్గించు విషయమై తమలో తాము యేర్పాటు చేసుకొనిన నియమిత అధికారియొక్క సమ్మతి లేనిదే ఆయేర్పాటు చెల్లుబడి కానేరదు. అట్టిసమయమున చట్టము ప్రకారము యేర్పడిన కూలికే యజమానులు బాధ్యులగుదురు. ఇండ్లలో పనిచేయు కార్మికుల విషయమై వారు పనిచేయు స్థలమున కూలి నిర్ణయ పట్టిక ప్రేలాడగట్టవలసిన నియమమున్నది. ఆ యింటి యజమానులు తమయింటిలో పనిచేయు కార్మికుల పేరులును, వారికిచ్చు పనియు, వారెంత పనిచేయుదురను తెలుపు రిజిష్టరును వుంచవలెను.

### జుల్మానా

చట్టము నుల్లంఘించిన యజమానులకు జుల్మానా విధింపబడుచున్నది. ఉదాహరణము:—ఒక యజమాని చట్టనిర్మిత కూలి నివ్వడు లేక తనపనిలో కూలిని నిర్ణయింపడు, అట్టివానికి నూరు డాలర్ల జుల్మానా విధించబడును. పనిచేయు చోట కనీసపు కూలిని నిర్ణయించుజాబితా ప్రేలాడగట్టకగాని రిజిష్టరును వ్రాసియుంచకగాని యుండు యజమానికి యేబది డాలర్ల జరిమానా విధింపబడును.

హిందూదేశముకంటె ఆర్థిక సాంఘికవిషయములయందెంతో హీనస్థితిలోనున్న చైనాదేశమే కార్మికులకు కనీసమివ్వవలసిన కూలిని చట్టరూపమున నిర్ణయించినదన్న హిందూదేశ మేల తనకొరకు చేయలేదు అని యేవ్యక్తియైనను ప్రశ్నించవచ్చును. మనదేశములో అత్యవసరముగా కూలిని నిర్ణయించవలసిన పరిశ్రమలు కొన్నియున్నవని అందరును యెరుగుదురు. కాని పరిశ్రమచే యెమటూడ్చు అధికసంఖ్యాకులగు కార్మికుల హితము కొరకు ఈ గొప్పవిషయమై యింతవరకును చూపబడుచున్న నిందనీయమగు అనాదరము యెంతో చింతనీయవిషయమై యున్నది.

### పురాతన యాచన

కొన్నిపనులలో కార్మికులకు కనీస మిచ్చుకూలిని నిర్ణయము చేయవలసినదను హిందూదేశీయుల కోర్కె చాలప్రాచీనమైనది. 1928 సం॥రం జినీవాలో జరిగిన పదకొండవ అంతరరాష్ట్రీయ కార్మికమహాసభలో కార్మికవేతన నిర్ణయమును గురించి ఒక తీర్మానము ఆమోదింపబడినది. ఆతీర్మానములో కొన్నిపరిశ్రమలలో పనిచేయు ముఖ్యముగా గృహపరిశ్రమలలో పనిచేయు కార్మికులకిచ్చు కూలి సాముదాయక కూలి ననుసరించిగాక యిచ్చుటకూలి అన్నిచోట్లకన్న తక్కువ యివ్వబడుచున్నదో దానిప్రకారము నిర్ణయించవలెనని యున్నది. జెనీవా ఈ తీర్మానముననుసరించి హిందూదేశము నిరాశనొందినది. ఎవరివలన మనకొరకు పరవేతవలెనో అట్టి యిచ్చుట యజమానుల కూలిని నిర్ణయించు చట్టము చేయుటకు విరోధులు. భారతీయ కార్మిక కమీషను నిర్ణయము వెలువడువరకు జెనీవాతీర్మానమును చట్టరూపమున జేయు ప్రయత్నమును కేంద్రవ్యవస్థాపకసభలగు అసెంబ్లీయు స్టేటుకౌన్సిలు సభయును నిలిపియుంచినవి. ఇట్టి పరిస్థితులలో కూలినిర్ణయ విషయమై భారతీయ కార్మికసంఘముల కోర్కె నిరసించుకొనకపోవుట ఆశ్చర్యకరమైన విషయము గాదు.

### హిందూదేశ మీశాసనము నెట్లు తీర్మానించినది?

ఈ సమస్యపైని హిందూదేశమును అభిప్రాయము ననుసరించి హిందూదేశమున కనీసపుకూలిని నిర్ణయించు చట్టము యేర్పాటున కెంత అంతరించి నది. సరియైన లెక్కలు లేకుండుట, కూలీలకు విద్యలేకుండుట, భాష అను నిట్టి కఠిన సమస్యల వలన ఇట్టి యేచట్టమైనను దేశమునకంతకు సరిపోవునట్లు త్వరలో తయారుచేయుటకు వీలులేదు అని కమీషను తెలిపినది. ఇట్టికూలి నిర్ణయచట్టమును చేయుటకు ముందు నేటివిషయమై ముఖ్యముగా ఆలోచించవలయునో అట్టి పరిశ్రమలను ముందుగా యెన్నుకొనవలయును. తర్వాత వీనిని సామస్త్రకముగా విచారించి వీని విషయమై అట్టి కూలి నిర్ణయచట్టము చేయుట అవసరముగా తాము దానిని నిర్ణయించుకొనవలయును. అని కమీషను సిఫారసుచేసినది. ఇట్టి అవకాశముల సిఫారసుపైన గూడ వివిధమైన కార్యక్రమము జరుపు చేయుటకు చింతనీయమైన విషయముగాదు. ఏలన కూలి నిర్ణయచట్టమును ఆసాము చేయుటకు పరిశ్రమ విషయమై యేర్పాటు చేయవలయునని కమీషను సిఫారసుచేసినను అధికారులు యింతవరకును ఆ విషయమై యేవిధమైన కార్యక్రమమును జరుపలేదు.

(అభ్యుదయమునుండి.)

### 2 వ పేజీ తరువాయి.

తాడా స్థానము. నిజంగా చెప్పలేను. ఆస్థితి యెవరూ వర్ణించినాకూడా యేలాటిదో చెప్పలేను. అది ఒక మధురస్వప్నము. అనాడు మరు నాడైతే చెప్పగలనేమోగాని ఇవ్వాళ్లీవేళ పోయినాక విపులంగా చెప్పుట సాధ్యంగాదు.

అది ఒక కమ్మని కలలాగ అమర్చినాను. అంతే....“నీవాద్యసంగానికి బాగా తెలియును, ఆలోచించి నన్నుగూర్చి ఒక అభిప్రాయానికి వచ్చాను” అన్నటువంటి ఈ మెలియ్యని మాటలే యిప్పుడుగూడా నాచెవుల్లో మారుమ్రోగుతున్నాయి. ఏకాంతంగావున్న ఆమాటలే వింటాను. కలల్లో గూడ ఆవేదింగాను. భావంలో అంతకంటె పవిత్రమైనదియు ఆనందమైనదియు సౌందర్యమైనదిగూడా నాకు కనిపించవు. నాతేది దానికి ఆనుబంధాలు. నాకు రాజీపడు కమ్మని గానవాహినులు. నాయీనాటి జీవితములో ఆమాటల ఆనందము తప్ప యితరమేదియును. యెరుగవలెనన్న కోరికయులేదు. నాలోవున్నా సంతోషమున్నదని యితరులకు కనిపించినా ప్రపంచవ్యవహారములలో యేదో తెలిసికొనినదాన్ని. నావ్యదయానికి ఆనందమిచ్చేని. అంతకంటె యీనాటి నలుగులేవు. యితరులుగాని నమ్మకంగూడా లేదు. నీవాద్యము నాకు తెలియునా! అన్న ఆ కమ్మటిపలుకులే అదియేవ్యాళాలికే ఆయొత్రని నిరవధులుండగా మళ్లీ ఒకసారి విని ఆనందించాలని పిస్తుంది. యెక్కడో ఆకాశజ్యోతి మినుకు మినుకుమంటోంది. కలహంసలో అలాంటి అవకాశమా! వుండినా ఆనాటిమాధుర్యము ఆనందమువుండునా! ఉండదు. అన్ని ఆశలు వదలినాయి. ఉత్తరమైన జీవితాన్నిట్లో నెట్టుకొచ్చినా బహుప్రయాసగా అర్థంలేకుండా. వాడిపోయినపుష్పం వికసించునా!



డాంగ్రేగారి
బాలామృతము సేవించిన బిడ్డలు
యిట్లు ఆరోగ్యవంతులగుదురు.

# డాంగ్రేగారి బాలామృతము
# ఏమిచేయును?

## డాంగ్రేగారి బాలామృతము.

(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం పుష్టి కలిగించడంలో దీనికి మించినది లేదు.

## డాంగ్రేగారి బాలామృతము

(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

## డాంగ్రేగారి బాలామృతము.

(3) బిడ్డల పండ్లను సులభముగనుంచును.

ప్రొప్రయిటర్లు:
కె. టి. డాంగరే అండ్ కంపెనీ,
బొంబాయి 4.

# జమీన్ రైతు


## భారతీయ ఆరోగ్యవిధులు.

## వ్యాయామము


పి. సుబ్రహ్మణ్యాచార్యులు
(సాహిత్యవిశారద-హిందీ.)


వ్యాయామమువలన శరీరమునందలి ప్రతిఅవయవమునకును పనిని కలిగించును. వ్యాయామము పలురకములు. ప్రతివారును వారివారి బలానుసారము వారివారికి ప్రీతియుండు వ్యాయామములను చేయవలయును. వ్యాయామముచే ఊపిరి తిత్తులకు యెక్కువ పనికలిగి యెక్కువ గాలిని లోపలికి పీల్చవలసినట్లు యేర్పడును. గాలిలోనుండు ప్రాణవాయువు యెక్కువగా శరీరమున ప్రవేశించుటచే శరీరమునందలి రక్తమునందలి మలినపదార్థములన్నియును నశించి శరీరారోగ్యమును దీర్ఘజీవితమును కలుగును. ప్రతి అవయవమును పుష్టినిగలిగి సౌందర్యవంతముగ నుండును.

వ్యాయామమునందలి వాయువు వ్యాయామమువలన శీఘ్రముగ నోటినుండి వెడలును నోరు ఎండిపట్లుండిన యెడల అర్థబలమందును. వ్యాయామమువలన ఫాలభాగము, ముక్కు, చంకలు, శరీరసంధులు వీనియందు చెమటగలిగిన అర్థబలమని మరికొందరి అభిప్రాయము.

వ్యాయామము (దేహపరిశ్రమచే) శరీరము తేలికగును. అవయవములు విభజించినట్లును ఘనముగను ఉండును. పనులయందు సామర్థ్యమును కలుగును. ధైర్యమెక్కువగును. వాతాదివికారములు నశించును. ఆకలి బాగుగ నుండును. విరుద్ధభోగమునుగాని భుజించినను శీఘ్రముగా జీర్ణమగును. శరీరమున ముడతలుపడుట, శరీరావయవములు సడలుట మొదలగు ముసలితనపు లక్షణములన్నియు త్వరగారాలేరవు. వయస్సుయెక్కువగు చున్నను యౌవనవంతుని శరీరమువలెనే వుండును. స్థౌల్యము శరీరము చేదమ్ముచే బాధుకొని అవయవభేదము కనబడక లావుగా నుండుటను పోగొట్టుటయందు వ్యాయామమునకన్న మించిన వేరొండు సాధనములేదు.

వ్యాయామము బలవంతులంటును, స్నిగ్ధపదార్థములను భుజించువారికిని ఎల్లప్పుడు మిక్కిలి గుణమునొసగుచుండును. ఇది వసంత, హేమంత, శిశిరఋతువులయందు చాల హితకరము. ఇతరఋతువులయందు సైతము అర్థబలముగా ఎక్కువ అలసటకలుగకుండునట్లు కేయవచ్చును.

అప్పుడే భుజించినవాడు, సంభోగముచేసినవాడు, కాస, శ్వాస, కృశత్వము, ధాతుక్షయము రక్తపిత్తము, దెబ్బతగిలియుండుట, క్షయవ్యాధియుని గలవారును వ్యాయామమును ఎప్పుడును చేయరాదు.

వ్యాయామమును బలకాలాదుల గమనించి మితిముగ చేయవలయునేగాని అతిగా చేయరాదు. అతి వ్యాయామమువలన దప్పి, జ్వరము, వాంతి భ్రమ, బడలిక, దప్పి, క్షయ, ప్రతమక శ్వాసము, రక్తపిత్తము ఈ వ్యాధులు కలుగును.

నిరంతరము దేహపరిశ్రమచే నలిగిన శరీరము గలవారిని పాపములచే త్రొక్కుచుకొనువానిని సామును గనుక్కొని సహింపజాలనటుల రోగములు అంటజాలవు.

## ఈస్టు బ్యాంకు కెనాల్ ఆయకట్టు రైతు మహాసభ.

### తూర్పు బ్యాంకు కాలువ సమస్య

(:o:)

రైతుకు రక్షణలేనంతవరకు ప్రభుత్వమునకు శాంతియుండకూడదు.

శ్రీయుత మాగంటి బాపినీడుగారి అధ్యక్షోపన్యాసము.

నవంబరు 26 తేది దివితాలూకా తూర్పుబ్యాంకు కాలువ రైతుమహాసభకు అధ్యక్షత వహించిన శ్రీయుత మాగంటి బాపినీడు యం. యల్. ఏ. గారు తూర్పు బ్యాంకుకాలువ సమస్యను గురించియు రైతుఋణసమస్య పన్నులభారమును గురించి క్రిందివిధంగా తెల్పిరి.

మీరు కోరుకోర్కెలు కడు న్యాయమైనవియైనను ఏల అంగీకరింపబడలేదో తెలియకున్నది. ఆయకట్టు నజరానా తీసివేయవలెననుటయు, నీటితీరువా క్రమేణ వసూలు చేయవలసినదనియు, సార్వత్రికాపు భూములకు లాంగు(రెండవ)కాపు భూముల తీరువలో సగము మాత్రమే వసూలుచేయవలసినదనియు, కోరుటలో మీరు కనీసపు అవసరములను మాత్రమే కోరినను మీకోరిక అంగీకరింపబడలేదనిన యీప్రభుత్వమునకు రైతులయెడ వారి కోర్కెలయెడ ఎంతఅశ్రద్ధ, నిర్లక్ష్యముగానున్నదో తెలియుచున్నది.

వెనుక కృష్ణా, గోదావరి ఆనకట్టలు కట్టినపుడు ప్రభుత్వమువారు పెట్టుబడిపై బ్యాంకివడ్డీ గిట్టిన చాలునని, కాని ప్రస్తుతము నాటికి 18 రూ॥ వడ్డీ గిట్టుచున్నది. మీరు గవర్నరుగారికి సమర్పించిన ప్రకారం ప్రభుత్వమువారి రు 400 కోట్లపెట్టుబడిపైని ఆనకొనినదానికంటె అత్యధికముగు రాబడి వచ్చుచుండగా మీ కోరికలు చెల్లింపబడకపోవుటలో అర్థము మీరు గ్రహింపవలెను.

వానిసంగతియేల, మీ యీస్టుబ్యాంకు కెనాలువిషయమై ఆలోచింపుడు. ఈప్రాజెక్టుకని అంచనా వేయబడిన మొత్తము రు 29,14,820 దీనిలో జిల్లాబోర్డువారు కొంతమొత్తము విరాళమిచ్చెదరు. ఈప్రాజెక్టువలన 88000 ఎకరముల సాగుఅగును. వీరిలో వెనుకసాగులోనున్న 46000 ఎకరములుపోను నూతనముగా సాగుకాబడు 42000 ఎకరములపైనను ఎకరము 1 కి రు 6-4-0 లు చొప్పున ఆదాయమువచ్చును. దానిలో ఎకరము 1 కి రు 1-చొ రు 42000 కాలువ సంరక్షణఖర్చుపోను యింకను 2 లక్షల నికరాదాయమువచ్చును. ఈ ఆదాయమునకు దీనిపంపింగుప్రాజెక్టు ఎత్తివేయుటవలన తగ్గిపోవు నష్టము 75000 కలిపిన పెట్టుబడికై 100 కి రు 9/- ఆదాయమువచ్చును. ఇంకను నజరానా ఏలవసూలు చేయవలయును, గాన మీరు కోరిన న్యాయమగు మీకోర్కెలను అంగీకరించువరకూ యీకాలువక్రింద పంట పండించవలదని దివితాలూకా రైతు సంఘమువారు గావించిన తీర్మానము సమంజసమైనది. చాలామంది రైతులు ప్రభుత్వోద్యోగుల నమ్మకయములను లెక్కచేయక ఈతీర్మానము ననుసరించినందులకు వారి నభినందింపవలసి యున్నది. ఇప్పట్లున యీతీర్మానమునకు విరుద్ధముగా గన్నవరంతాలూకా నెం 1 న కాలువక్రింద రైతులు కట్టుడిని భంగముచేయుట విచారకరము. రైతులలో సంఘీభావము, సంఘబలము లేనిచో ప్రభుత్వము మిమ్ముల లెక్కచేయదు. నవంబరు 10 వ తేదీవరకే అట్టి సప్లయి చేయుటవలన మీజనము, మీనుము వైర్లకు ఏటేట సంగ్రహించుచున్న నష్టముల గురించి మీరెన్ని సార్లకు లెక్కయుకు, ప్రభుత్వమువారికి, విన్నవింపలేదు. ఫలితముగలిగినదా? మీకోరికలు నిరాకరించుటకు అవకాశ మెందవకుండునట్టి మీరుబలము సంపాదించుకొనవలయు. మీకోర్కెలు నెరవేరువరకు వరిపండించవలని నిర్ణయించి మీ రైతుసంఘముల ద్వారా నిర్ణయముల నమలుజరిపినచో నజరానా తీసివేయుటయే గాక తరువాత వాయిదాల ప్రకారము వసూలుచేయుటకు గూడ ప్రభుత్వమువారు అంగీకరించెదరు. రైతుకురక్షణ లేనంతవరకు ప్రభుత్వమునకు శాంతి యుండనీయకూడదు. ఓర్పుతో వేచియుండిన ప్రభుత్వ మేలలొంగదో చూచెదరుగాక!

#### రైతుఋణసమస్య—పన్నులభారము.

ప్రభుత్వపన్నులభార మెట్లున్నదో ప్రభుత్వమువారు ప్రకటించిన 1845 వ పలలీ ల్యాండు రివెన్యూ రిపోర్టు వలన తెలియగలదు. పన్నులు చెల్లింపజాలనందులకు ప్రభుత్వంవారు మొత్తం 26721 యకరములను వేలముచేయగా 12918 యకరములను శిస్తుమొత్తమునకైన కొను పాటదారులు లేనందున ప్రభుత్వమే కొనవలసివచ్చెను. రు 196749 ల శిస్తుకొరకు ప్రభుత్వమువారు రు 770960 లు విలువగల ఆస్తివేలముచేయగా రు 19178 లు మాత్రమే రాబట్టుకొనగల్గిరి. దీనివలన పన్నులభార మెట్లు రైతులకు భరింపరానిదిగ వున్నదో తెలియగలదు.

#### తీర్మానములు.

(1) రైతునాయకులు కామారి వెంకటాచలపతి, తేపల్లె వెంకటకృష్ణయ్యగారి అకాలమరణమునకు సానుభూతి ప్రకటించిరి. (2) కాంగ్రెసువారు గవర్నరులవద్ద కోరిన హామీ అవసరమనిరి. (3) తాత్కాలికమంత్రుల నియమించిన గవర్నరు చర్యను నిరసించిరి. (4) నడిమంత్రిపు మంత్రివర్గమును ఏర్పరచిన కూర్మా వెంకటరెడ్డిగారి చర్యను నిరసించిరి. (5) నజరానాను వెంటనే రద్దుచేయవలెనని కోరిరి. (6) కృష్ణ యీస్టు బ్యాంకి


మిగతా 14 వ పేజిలో చూడుడు.


## వెంకటగిరి ఎస్టేటులో వింతగొల్పు డిక్రీలు

పోలూరు తాలూకా పోలూరు గ్రామంలో కలుగుర్తి లక్ష్మీనారాయుడు అను మంగలివాడు ఎలక్షనులో రాజాగారు చెప్పినట్లు ఓటుచేయలేదని దేవస్థానమునాకరి డిస్మిస్ చేసినారు. ఇప్పుడు అతను కులవృత్తిచే జీవించుచున్నాడు. అతనితాత తండ్రుల హయాములోగాని, 1933 వరకు అతనికి భూములులేవు. ఇతను 1933 సంవత్సరంలో యీ 1-50 భూమిని కొనుగోలు చేసెను. అతను సంస్థానమునకు శిస్తుబాకీయుండినట్లు బాకీ 1925 సం॥ నెం 149 దవా రెవిన్యూకోర్టులో డిక్రీఅయినట్లు, ఆడిక్రీని నీమీద ఎందుకు అమలు జరుపకూడదో అని హేతువు నోటీసు జారీఅయినది. రెండుతరములుగా భూమిలేనివారు సంస్థానానికి బాకీయెటుల యేర్పడెనో, డిక్రీయేమాదిరిగా అయినదో విచిత్రముగనున్నది. కోర్టు అంటేనే యేమో తెలియని ఇటువంటి అమాయకులు యీబాధలు ఎటుల తప్పించుకొనవలెనో తోచకున్నది. ఇందు విషయమై అధికారులు ప్రత్యేకశ్రద్ధవహించి బీదలకు, దిక్కులేనివారికి న్యాయం కలిగింపప్రార్థన.

— ఒక రైతు.

## వెంకటగిరి మహారాజాగారిపై దావా.

వెంకటగిరి మహారాజాగారు కాకినాడ రాణీ రామాయమ్మ గారివద్ద రు 70000 లు పుచ్చుకొని వ్రాసియిచ్చియుండిన అప్పుపత్రము గురించి హైకోర్టులో ఆమె కనుకూలముగ యక్స్‌పార్టీ డిక్రీ యివ్వబడెను. ఖర్చులు కట్టిచ్చుటకు మహారాజాగారు అంగీకరించి యక్స్‌పార్టీ డిక్రీని రద్దుపరిపించిరి. యీకేసు హైకోర్టులో 3 తేది విచారణకు వచ్చె. ఇరుపక్షములవారును రాజీపడిరి.


సంగీత పాఠకులు

డ్రామా యాక్టర్లు సేవింపదగిన

### గంధర్వ కిన్నర స్వరామృతం.

గానకళ నభివృద్ధి చెయ్యుటయందీ మందు అమృతతుల్యం, అద్భుత కల్పతరువు. మృదుమధుర స్వరగాత్రసంధాయిని యీ గుళికలు కలవారి పాలిటి కల్పనమై అత్యాశ్చర్యమగు కోకిలస్వరమును నొసగుటయందు దీనికిదియేసాటి. వేయేల ఇదివాడిచూచి ధన్యులుగండు. గుణము లేదని ఋజువుపరచిన డబ్బు వాపసు చేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 2—0—0.

(పోస్టేజి (ప్రత్యేకం)

శ్రీవాణీ అండ్ కో, అల్లీపురం, వాల్టేరు ఆర్. యస్.



Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk Nellore.